అపరాధ పరిశోధన

సం.6 సెప్టెంబర్ '85

Blank Page

సంపుటి: 41
సంచిక: 2

PARA ASHOK KUMAR

ఫోన్ నెం:
64843

అపరాధ పరిశోధన

సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 78 రూపాయలు.
హోమ్ డెలివరీ (సభ్యత్వ రుసుము) 10 రూపాయలు.

సెప్టెంబరు, 1985

మేనేజింగ్ ఎడిటర్:
శ్యామ దామోదర్ రెడ్డి

అసిస్టెంట్ ఎడిటర్:
డి. రవికుమార్

సీనియర్ ఎడిటర్స్:
వి. ఎస్. చెన్నూరి
ఏ. వీ. మోహన్రావ్
ఆర్. ప్రభాకర్
బొమ్మిడి అచ్చారావు

తొలిమాట

నమస్కారము. ఒక్క ఏడాదిలో న్యూస్ ప్రింట్ ధర 30%కు పైగా పెరిగింది. ఆ కారణంగా పత్రిక ధరను స్వల్పంగా పెంచక తప్పటంలేదు. వచ్చే సంచిక నుండి 'అపరాధ పరిశోధన' మాస పత్రిక మరియు సప్లిమెంట్‌ల ధరలు రు. 6-50 లకు పెంచ బడింది. పాఠకులు ఎప్పటివలె మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

అనేకమంది పాఠకుల కోరికమీదట 'హోమ్ డెలివరీ' స్కీమ్‌లోకూడా కొన్ని మార్పులు తెచ్చాము. సభ్యులకు ఇప్పుడిస్తున్న కన్సెషన్ తొలగించి, దానికి బదులుగా అందరికీ పత్రికలను ప్రతినెలా 'రిజిష్టరు పోస్టు' లో పంపుటకు నిర్ణయించాము. అంతేకాక - ప్రస్తుతము ఏడాది పై కానికి ఒకేసారి వి.పి. పంపబడుతున్నది. దీనివలన చాలామంది సభ్యులు ఇబ్బంది పడుతున్నట్లుగా తెలియజేశారు. కావున, ఇకమీదట 6 నెలలకొకసారి అర్థ సంవత్సర చందాకు మాత్రమే వి.పి. పంపబడుతుంది. పూర్తి వివరాలు 191 వ పేజీలో చూడవచ్చును.

'హోమ్ డెలివరీ'లో వచ్చిన మార్పులు కొత్తగా చేరే సభ్యులకు వెంటనే అమలులోకి వస్తాయి. పాత సభ్యుల చందా కాల పరిమితి డిసెంబరు వరకు వుంది. కావున వారికి మాత్రం జనవరి'86 నెల సంచిక నుండి అమలులోకి వస్తుంది. ఇప్పటి మార్పులవల్ల మాకు ఒక్కొక్క సభ్యు మీద ఏడాదికి రు. 44/-లు ఖర్చు అవుతుంది. అయితే దీనివల్ల సభ్యులకు పత్రికలు గ్యారంటీగా అందుతాయి. పోస్టులో పోయే సమస్య వుండదు.

నెలవా మరి—

మీ

శ్యామ దామోదర్ రెడ్డి.

శ్రీ టెంపోరావ్ అస్తమయం

ప్రఖ్యాత డిటెక్టివ్ రచయిత, ఆంధ్ర డిటెక్టివ్ సాహిత్య పితామహులు, 'అపన' సీనియర్ ఎడిటర్ శ్రీ టెంపోరావ్‌గారు ఇక మనకు లేరు. ఆయన కొద్ది రోజులుగా 'క్రోనిక్ బ్రాంకైటీస్' వ్యాధితో బాధపడుతూ 14-1-85 తేదీన బంధుమిత్రులను, డిటెక్టివ్ సాహితీ ప్రియులందరినీ దుఃఖసాగరంలో ముంచి స్వర్గస్థులైనారనని తెలుపటానికి చింతిస్తున్నాము.

శ్రీ టెంపోరావ్‌గారి వయస్సు 62 సంవత్సరములు బ్రహ్మచారి. ఆయన తెలుగు, ఆంగ్ల భాషలలో వెయ్యికిపైగా కథలు, నవలలు వ్రాశారు. 'టెంపో', 'ఫిల్మ్', 'ప్రింట్ ఇండియా', 'డిటెక్టివ్' మొదలగు పత్రికలను స్థాపించి నడిపారు. కుబేరా గ్రూప్ ఆఫ్ కంపెనీలకు చాలా కాలం డైరెక్టరుగా పనిచేశారు.

తెలుగులో డిటెక్టివ్ సాహిత్యానికి శ్రీ టెంపోరావ్‌గారు చేసిన సేవ ఎనలేనిది. ఆయనలేని లోటు తీరేది కాదు. ఆయన ఆత్మశాంతికి 'అపన' నివాళులర్పిస్తున్నది.

— ఎడిటర్

ఈ నెలలో...

కథలు (మాస పత్రిక)

5. మర్యాద రామన్న—దీపిక
17. పూజా వేదిక—వసుంధర
38. 8 టైమ్‌బాంబులు—'విపంచి'
55. బ్లూ ఫిల్మ్—సుంకరి రాంప్రసాద్
70. కన్ను - మనసు—జొన్నలగడ్డ రామలక్ష్మి
90. బందీ—బొమ్మిడి అచ్చారావు
107. లంబాడీ కన్య—సరసి
121. ముగ్గురూ ముగ్గురే—ఎమ్.వి.వి. సత్యనారాయణ
136. ఓ హత్య కథ—ప్రతాప రవిశంకర్
148. ఖైదీ కళ్ళు—'శివరామ్'
157. గ్లూకోజ్ దొంగలు—చందశేఖర అజాద్
169. కాంచన శిఖరం (సీరియల్) ఏ. వీ. మోహన్రావ్

నవలలు (సప్లిమెంట్)

3. ఈ తప్పు క్షమించలేను—వసుంధర
48. శిధిల గుహలు—ఎమ్.డి. చైతన్య
128. యోగాశ్రమం—సుంకరి రాంప్రసాద్
158. విషకన్య (సీరియల్)—బొమ్మిడి అచ్చారావు

ఇంకా—ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ, అపరాధ పరిశోధన పోటీ, కార్టూన్లు, మరెన్నో ఆకర్షణలు !!!

మర్యాద రామన్న

దీపిక

దినతంతి దినపత్రిక ఆ రోజు మొదటి పేజీలో ప్రచురించిన వార్తకు యెంతో ప్రాముఖ్యత కల్గింది. ఆ వార్త సారాంశం__

6

'యువకుని హత్య!'

13-3-85

నిన్నరాత్రి ప్రకాశరావు పేటకు దగ్గరగా వున్న ఖాళీ ప్రదేశంలో ఒక యువకుని ఎవరో హత్యచేశారు. హతుని ఆచూకీ పోలీసులకు తెలియలేదు. హంతకుడు ఎవరైనది పోలీసులు పరిశోధిస్తున్నారు.

ఈ హత్య నేనే చేశానంటూ ఎవరో ఒక అజ్ఞాతవ్యక్తి మా పత్రికా కార్యాలయానికి ఒక ఉత్తరం వ్రాసాడు ఆ ఉత్తరం యథాతథంగా ఈ క్రింద ప్రచురిస్తున్నాం.

"ఎడిటర్‌గారికి,

నమస్కారం నిన్నరాత్రి ప్రకాశరావు పేటలో జరిగిన హత్యకు కారకుడ్ని నేనే. హత్య చేయబడిన వ్యక్తి ఈ ఊరిలో నున్న హోటల్ ఆహ్వాన్‌లో సర్వరు.

నిన్న ఉదయం నేను ఆ హోటల్‌కి వెళ్ళినపుడు నా ఎదురుగా వచ్చి కూర్చున్న ఒక పేద ముసలివాడ్ని అతని వాలకంబట్టి పేదవాడని నిర్ణయించి ఈ సర్వరు అతడిని అమర్యాదగానూ అవమానకరంగానూ మాట్లాడి కించపరిచాడు. అందుకే ఆ సర్వరుకు ఆ శిక్ష విధించాను.

చట్టాన్ని నా చేతుల్లోకి తీసుకోవటం తప్పే. కానీ నా మనస్తత్వం నన్నలా చేయించింది. ఇది ఒక హెచ్చరికగా అందరూ తీసుకోవాలి. ఇక మీదట ఎవరయినా తలబిరుసుగానూ, దురుసుగానూ అమర్యాదగా ఇంకెవరినయినా అవమానపరిస్తే నేను సహించను.

ఇక్కడ నా ఉనికిని నేను తెలుపుటలేదు.

కారణం ఊహించేవుంటారు. దయచేసి ఈ నా ఉత్తరాన్ని ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

—మర్యాద రామన్న."

పేపర్లో ఈ వార్త చదివిన దరిమిలా నగరంలో ఎంతో అలజడి రేగింది. వారం రోజులు గడిచాయి. హంతకుడు పట్టుబడలేదు.

20-3-85

మరో హత్య జరిగింది. ఈ మారు జరిగిన హత్యలో చనిపోయినది ఒక పోలీసు కానిస్టేబుల్. హత్యకు కారణం "దినతంతి" వార్తా పత్రికలో ఇలా ఇవ్వబడింది.

మార్చి 21:

నిన్నరాత్రి హత్య చేయబడిన ఒకటవ టౌన్ పోలీసు కానిస్టేబుల్ అప్పారావు, రెండు రోజుల క్రితం తన బీటులో నున్న ఫుట్‌పాట్‌పై చిల్లర వ్యాపారం చేసే వొక సాధారణ వ్యక్తిపై దౌర్జన్యంగా ప్రవర్తించి అతనిపై చేయి చేసుకున్నందుకు శిక్షగా ఈ హత్య చేసానని, మర్యాద రామన్న మాకు వ్రాసిన ఉత్తరం వలన తెలుస్తున్నది. పూర్తి వివరాలు యింకా తెలియలేదు.

నగరంలో ఎవరి నోట విన్నా ఇదే వార్త ఈ హత్య కలిగించిన సంచలనం ఈ మధ్యకాలంలో ఇంకెప్పుడూ కలుగలేదు. పోలీసు సూపర్నెంట్ కోపంతో పేపరు నేలపై విసిరికొట్టి వెంటనే సమావేశం కమ్మని క్రింది ఆఫీసర్లకి చెప్పాడు.

సమావేశం ప్రారంభిస్తూ

"ఎంత అప్రతిష్ట. ఏమయ్యా మీరంతా ఏం చేస్తున్నారు. ఒక పోలీసుద్యోగి హత్య చేయబడ్డాడు అంటే మనకీ, మన డిపార్టుమెంటుకి యెంత తలవంపు. పైనుంచి మనకు

తిట్లు రాకముందే అతన్ని పట్టుకోవాలి. అసలు మొదటి హత్య జరిగినపుడే మీరు క్విక్ ఏక్షన్ తీసుకొనుండాలి. అసలింతకీ ఆ మొదటి హత్య ఎవరి ఏరియాలోకి వస్తుంది?" అని ప్రశ్నార్థకంగా చూసాడు ఎస్.పి.

"టు టౌన్ ఏరియా సార్" అంటూ లేచి నిలబడ్డాడు టు టౌన్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్.

"మీ ఏరియానా. ఏం చేసారు. ఇప్పటికేమైనా ఆచూకీ దొరికిందా హంతకు డెవరో?" అడిగాడు ఎస్.పి.

"లేదు సార్. ఈ హత్యల్లో హంతకు డెవరో హతు డికి తెలేదు. హతుడెవరో హంతకుడికి తెలీదు. కేవలం ఒక చిన్న విషయంపై ఈ హత్య జరిగింది. బలమయిన కారణం లేకుండానే ఈ హత్య జరుపబడింది."

"సరె. సరే అసలింతకు మీ ఇన్వెస్టిగేషన్ ఎంతవరకు వచ్చింది?" ఎస్ పి. అసహనంగా అన్నాడు.

"హతుడు పని చేసిన హోటల్‌కి వెళ్ళి ఎంక్వయిరీ చేసాం సార్. హత్య జరిగిన సాయంత్రం హతుడికి, ఒక యువకునితో ఏదో చిన్న వాదన జరిగిందట సార్. ఏవో చిన్న చిన్న ఘర్షణలు జరగడం మామూలే సార్. యివి మేం అంతగా పట్టించుకోం అన్నారక్కడి సర్వర్లు. ప్రొప్రయిటర్ కూడా అంతకంటె ఎక్కువ సమాచారం లేదన్నాడు. ఎవరూ కూడా హంతకుడ్ని పోల్చలేం అన్నారు సార్.

హంతకుడనని చెప్పుతూ దినతంతికి చేరిన ఉత్తరం పరిశీలించాము. ఆర్డినరీ పోస్టల్ కవర్‌పై ఇంగ్లీషులో ఎడ్రసు టైపు చేయబడివుంది. లోపల ఉత్తరం మటుకు న్యూస్‌పేపరులోని అక్షరాలు కత్తిరించి వరుసగా అంటించ బడి వున్నాయి. చేతివ్రాత కాదుసార్. కవరుమీద టైపు

చేయబడిన ఇంగ్లీషు అక్షరాలు గ్రాడెజ్ కంపెనీ టైప్ మిషను మీద టైప్ చేయబడ్డాయి. మేము ఊరిలో ఆ కంపెనీకి చెందిన టైప్ మిషన్‌లు అన్నీ పరీక్షిస్తున్నాం సార్" అన్నాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్.

"ఊ!" అవి ఏదో ఆలోచిస్తూ అన్నాడు ఎస్.పి., "మీ పరిశోధనలు త్వరగా ముగించి వీలయినంత త్వరగా హంతకుడ్ని పట్టుకోండి. ఇంకో హత్య జరిగితే మీతో పాటు నా ఉద్యోగం కూడా ఊడుతుంది" అని సమావేశం ముగించాడు.

వార్తాపత్రికల్లో హత్యలపై ఊహాగానాలు చదివి చిన్నగా నవ్వుకున్నాడు సాగర్. తను చేపిన ఈ రెండు హత్యలు మంచి ఫలితాన్నే యిచ్చాయి. అటు పెద్ద పెద్ద ఆఫీసర్లు, ధనవంతులు, వ్యాపారస్తులు ఆఖరుకు పోలీసులు ఒకరేమిటి అందరూ యెంతో మర్యాదగానూ, పేదవులపై చిరునవ్వుతోనూ ప్రవర్తిస్తున్నారు. ఎంతలో ఎంత మార్పు, అనుకొన్నాడు.

2

సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది.

సాగర్, సర్కస్ జరుగుతున్న మైదానం ప్రక్కగా నడుస్తూ వెళుతున్నాడు. సర్కస్ కంపెనీ ఉద్యోగి గేటు వద్ద నిలబడి టిక్కెట్లు వసూలు చేస్తున్నాడు గేటువద్ద జనమేం లేరు. ఎవరో వొక ఫేమిలీ వున్నారు. గేట్ కీపరుతో ఏదో మాట్లాడుతున్నారు.

చుట్టుప్రక్కల ఎక్కడా పోలీసులు లేరు. మొదటి వారం రోజులు రష్‌గా వుంటుందని పోలీసు కాపలా పెట్టారు ఇప్పుడంతగా కలక్షన్ లేములావుంది కాపలా తీసేసారు. సర్కస్ ముందుగా వెళ్ళబోతున్నవాడల్లా ఏవో

ఘర్షణ ఆలకించి ఆగిపోయాడు.

"ఎంత కాంప్లిమెంటరీ పాస్‌లయితే మటుకు మర్యాదగా ప్రవర్తించడం తెలీదా. మా ప్రొప్రయిటర్‌గారు నేను వెళ్ళను నువ్వు నీ భార్యా పిల్లలని తీసుకొని వెళ్ళు అంటే వచ్చాం. మేం అంతగా టిక్కెట్లు కొని చూడలేం అనుకొన్నావా" ఒక మధ్యతరగతికి చెందిన వ్యక్తి కాబోలు కోపంగా అంటున్నాడు గేట్‌కీపరుతో. అతని ప్రక్కనే భార్యాపిల్లలు చిన్నబోయిన ముఖంతో నిలబడి వున్నారు.

సాగర్‌కి శరీరమంతా కోపంతో బిగుసుకుపోయింది. ముందుకు కదలబోతూ ఆగి ఆలోచించాడు. ఇది సమయం కాదనుకొని గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

26-3-85

సమయం 7 గం॥లు. బాలాజీ నగర్‌లో వొక ఇంట్లో, పేపరు చదువుతూ కూర్చున్న ఓ వ్యక్తి,

"ఏమేవ్‌! ఇలారా. ఇదిగో ఈ పేపరు చదివావా," అని ఆగి భార్య రావడం చూసి మరల అన్నాడు.

"ఇదిగో చదువు. నిన్న మనం సర్కస్ కెళ్ళినపుడు మనతో అమర్యాదగా ప్రవర్తించాడు, యెవరు, ఆ గేట్ కీపరు అతన్ని హత్య చేసాడట మర్యాదరామన్న. ఆ గేట్‌కీపరు శవం ఫోటో తీసి వేశారు. ఇదిగో చూడు," అని పేపరందించాడు.

"అవునండీ విన్నాను. వీధి కొళాయి దగ్గర అంతా యిదేగోల. పేపర్లో వచ్చేసిందన్న మాట. ఆః ఇది వాడి ఫోటోనే. మంచి శాస్తి జరిగింది వెధవకు" అంది కసిగా ఆవిడ.

"ఏమంటే అను కానీ మరీ అంత పెద్ద శిక్ష అన్యాయం.

శుభ్రంగా బాది వదిలేస్తే సరిపోయేది" అన్నాడతను.

"అన్నట్టు. ఏమండీ నిన్న మీరు ఆ గేట్ కీపరుతో ఘర్షణపడుతున్నప్పుడు అక్కడ దగ్గరలో వొక యువకుడు నిలబడి వున్నాడు గమనించారా మీరు చూసుండరు, అటు తిరిగి వున్నారు. ఆ యువకుని ముఖం కోపంతో ఎరుపెక్కి వుంది. అప్పుడు యెందుకో అనుకొన్నాను. ఈ విషయం పోలీసులకు తెలిపితే?" ప్రశ్నార్థకంగా భర్తను చూస్తూ అడిగింది.

"ఎం కొచ్చిన తంటా. కోర్టులమ్మట, పోలీసుల చుట్టూ తిరగలేక చావాలి. మనకెందుకా బాధ" అన్నాడతను.

3

ఈ మూడో హత్య జరిగిన తరువాత పోలీసులపై వత్తిడి ఎక్కువైంది. వార్తాపత్రికలన్నీ పోలీసుడిపార్టుమెంటుని విమర్శిస్తూ సంపాదకీయాలు వ్రాసాయి. ప్రతిపక్షాలు ఎంతో గొడవచేసాయి. ప్రజలకు మాంచి కథా కాలక్షేపం. ఎక్కడ చూసినా హత్యలపై తర్జన భర్జనలే.

ప్రజల నాడి తెల్సిన ఒక సినీ నిర్మాత ఈ హత్యల ఆధారంగా ఒక కథ తయారుచేయించి అప్పుడే వొక సినిమా ప్రారంభించాడు. సినిమాకు స్థలం హత్యలు జరిగిన ఊరే బాగుంటుందని షూటింగ్ అక్కడే ప్రారంభించారు. వారం రోజులుగా షూటింగు జరుగుతోంది.

1-4-85

సినిమా షూటింగు అనగానే ప్రజలు విరగబడటం మామూలే. అందులోనూ ప్రఖ్యాత హీరో, ప్రఖ్యాత దర్శకుడు, ప్రత్యేక హీరోయినూ వున్నారాయె. అంతేకాక తమూరిలో జరిగిన హత్యల ఆధారంగా తీస్తున్న సినిమా

ఆయె. జనంలో సాగర్ కూడా వున్నాడు.

షూటింగు జరుగుతోంది. కట్. టేకాఫ్ మధ్య మధ్య హీరో హీరోయిన్ల రెస్టు. చీమ నడకలా సాగుతోంది షూటింగు.

అనుకొన్న ఎఫెక్టు రాక చిరాకుగా వున్నాడు ప్రఖ్యాత దర్శకుడు అమర్. బాగా త్రాగివున్నట్లుంది. కళ్ళు ఎఱ్ఱగా వున్నాయి. మాటలు ముద్దగా వస్తున్నాయి. చిరాకంతా యూనిట్ మీద చూపుతున్నాడు. బండ బూతులు తిడుతున్నాడు వాళ్ళని.

పన్నెండు గంటల సమయం. ఎండ తీవ్రంగా వుంది.

ఒక ఎక్స్ట్రా నటుడు కాబోలు మేకప్‌లో వున్నాడు. దర్శకుడి కోపం చూసి కంగారుగా వెళుతున్నాడు. ఆ కంగారులో దర్శకుడి కుర్చీకి తగిలాడు. అంతే!

"ఏరా కళ్ళు మూసుకుపోయాయా. ఇంత రంగు పులుముకోగానే పెద్ద హీరోని అయిపోయాననుకున్నావా," అని చాచి లెంపకాయ కొట్టాడు. అక్కడే కూర్చున్న హీరో ముఖం చిన్నబోయింది ఆ మాటలు విని. ఇంతలో మర్యాద రామన్న జ్ఞాపకం వచ్చాడులా వుంది. జనం వైపు తిరిగి హి. హి అని పళ్ళికిలించాడా దర్శకుడు. సాగర్ అంతా చూస్తూనే వున్నాడు.

2-4-85

సినీ పరిశ్రమ అంతా గందరగోళంగా వుంది. ఆంధ్ర రాష్ట్రం అంతా అవే కబుర్లు. పత్రికలన్నీ పతాకశీర్షికలో అదే వార్త "ప్రఖ్యాత దర్శకుడు అమర్ హత్య" అని. ఆ క్రిందుగా అతని విజయ పరంపర, అతని జీవితచరిత్ర, చివరిగా హత్య జరిగిన తీరు, ఆ వివరాలు ప్రచురించాయి. ఎవరి చేతిలో చూసినా ఏదో వొక వార్తాపత్రికే.

సాగర్ కిళ్ళీకొట్లో పేపరు కొని దగ్గరలోనున్న చిన్న హోటల్‌కి వెళ్ళేడు.

హోటల్‌లో జనం యెవరూ లేరు. ఖాళీగా వుంది. సర్వర్ వచ్చి ఏం కావాలి అన్నాడు. కాఫీకార్డరిచ్చాడు. సర్వర్ కాఫీ తెచ్చి విసురుగా బల్లమీద వుంచబోయేడు. ఏం అనుకున్నాడో ఏమో మెల్లగా పెట్టి వెళిపోతూ తనలో తనే గొణుకున్నాడు, "ఏమో ఎవరు చెప్పగలరు మర్యాద రామన్న యెవరో" అని.

ఆ మాటలు విన్పించి నవ్వుకొన్నాడు సాగర్.

4

5-4-85

సమయం రాత్రి 1-30 నిIIలు.

పోలీసు వేన్ మెయిన్ రోడ్డులోంచి ప్రక్కగానున్న సందులోకి తిరిగింది. పోలీస్‌వేన్‌ను సందులోపు తిరుగు తున్నప్పుడే చూసి ఆ సందులోని వొకఇంటి గోడ ప్రక్కగా చీకట్లో నక్కి దాక్కున్నాడు సాగర్. వేన్ ఆ సందులోంచి తిన్నగా వెళ్ళి అవతల రోడ్డులోకి వెళ్ళింది.

సాగర్ వొకసారి తొంగిచూసి యెవరూ చుట్టుప్రక్కల గానీ లేరని నిర్ధారణ చేసుకొని, గోడ ప్రక్కనుంచి వెలు పలకు వచ్చాడు. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ ఇళ్ళగోడల ప్రక్కగా చీకట్లో నడుచుకుంటూ వొక ఇంటి ప్రహరీ గోడవద్ద ఆగాడు.

చప్పుడు చేయకుండా ప్రహరీ గోడ ఎక్కి, తన కూడా తెచ్చిన కాగితం పొట్లం విప్పి, అందులోని మాంసం ముక్కలను లోనికి విసిరేడు గూర్ఖా యింటి వెనుకకు వెళ్ళడం చూసి. లోన తిరుగుతున్న రెండు అల్సేషియన్

జాతి కుక్కలు ఆ మాంసం ముక్కలపై ఎగబడి పీక్కు తిన్నాయి. అందులో కలిపిన మత్తు మందు ప్రభావం వలన అవి రెండూ మత్తుగా నేల వాలాయి.

కుక్కలు రెంటినీ ప్రక్కగా నున్న మొక్కల వద్దకు ఈడ్చుకొచ్చి వాటిని మూలగా చీకట్లో పొదల వెనక దాచాడు. వేచివున్నాడు.

గూర్ఖా చేతిలో టార్చిలైటు పట్టుకొని అటూ, యిటూ వేస్తూ వస్తున్నాడు. సాగర్ రెడీగా వున్నాడు.

గూర్ఖా సాగర్ దాక్కున్న చెట్టుముందుగా వెళ్తూ వెనక ఏదో అలికిడి విని తిరగబోయేడు. అంతే. సాగర్ చేతిలోవి రాయితో గూర్ఖా తలపై గట్టిగా కొట్టాడు. ఆ దెబ్బకు గూర్ఖా స్పృహతప్పి పడిపోయాడు.

సాగర్ ఏం ఆలస్యం చేయకుండా అతని బట్టలు విప్పి తను వేసుకున్నాడు. తన బట్టలు చెట్టు వెనకగా బయటకు కన్పించకుండా ఒక కొమ్మకు తగిలించి, ఇంటి వెనుక ప్రక్కకు వెళ్ళాడు. యింటి వెనుకకుచేరి, గోడకున్న డ్రైనేజి గొట్టం పట్టుకొని డాబామీదకు చేరాడు.

ఎదురుగానున్న తలుపు త్రోసి చూసాడు. ఊహూ, తెరచుకోలేదు.

తలుపు ప్రక్కగానున్న కిటికీవద్దకు వెళ్ళి జేబులోంచి గ్లాస్ కట్టర్ తీసి కిటికీకున్న అద్దాన్ని కట్ చేసి, చేతిని లోపలకు దూర్చి, గొళ్లెం తీసాడు.

కంట్రాక్టరు దుర్యోధనరావు మత్తుగా పడుకొని వున్నాడు. గదిలో యింకెవరు లేరు.

మెల్లగా పిలిచాడు.

ఫలితం లేదు.

ఈమారు ఇంకా గట్టిగా పిలిచాడు.

"ఎవరూ," అంటూ లేచాడు దుర్యోధనరావు.

ఎదురుగా కిటికీవద్ద గూర్ఖా దుస్తుల్లోవున్న సాగర్‌ని గూర్ఖాగా భావించి, "ఏరా! గాడిద కొడకా," అంటూ నిద్ర పాడయిందన్న కోపంతో విసురుగావచ్చి తలుపు తీసాడు. అంతే సాగర్ చేతిలోని కత్తి అతని పీకపై ముద్దెట్టుకుంది. దుర్యోధనరావు కిక్కురుమనకుండా నేల వాలాడు.

సాగర్ ఆలస్యం చేయకుండా వచ్చిన త్రోవనే క్రిందకు దిగి గూర్ఖావద్దకు చేరాడు. గూర్ఖాలో చలనం లేదు. గూర్ఖా వద్ద గూర్ఖా డ్రస్ పడేసి, తన బట్టలు వేసుకొని గోడగెంతి బయలుదేరాడు.

5

ఎవరో యువకుడు వ్యాయామం చేసిన శరీరంలా వుంది. వాటం చూస్తుంటే బాగా త్రాగివున్నట్లుంది. చేతిలో సీసా వుంది. బీరులా వుంది. సాగర్ దిశగా నడుచుకు వస్తున్నాడు.

సాగర్ వడివడిగా నడుచుకుంటూ ఆ యువకుని ప్రక్కగా వెడుతున్నాడు. సాగర్ దగ్గరకు రాగానే,

"ఏయ్!" అని పిలిచి, "అగ్గిపెట్టుందా" అనడిగాడు. విన్పించుకోకుండా వెళ్ళబోయేడు సాగర్.

అంతే. సీసా విరిగిన చప్పుడు విన్పించి వెనక్కి తిరిగాడు.

"ఏరా అగ్గిపెట్టె అడిగాను, వినపడలేదా? నీ కెంత పొగరు. మర్యాద తెలీదూ," అంటూ మీదికి వచ్చాడా

యువకుడు.

ఈ హఠాత్పరిణామానికి సాగర్ విస్తుపోతూ ఏదో అనబోయేడు. ఈ లోపల విరిగిన సీసా సాగర్ గుండెల్లోకి బలంగా దిగింది.

సాగర్ పెదవులపై చిరునవ్వుతో అలా క్రిందకు జారిపోయేడు.

6-4-85.

ఆనాటి వార్తాపత్రికలలో ఈ రెండు హత్యల గురించే. ఎప్పటిలానే సంచలనం "దిన తంతి"లో ఇలా వుంది.

"మర్యాద రామన్న మరో హత్య!"

నిన్నరాత్రి ప్రముఖ కాంట్రాక్టరు దుర్యోధనరావుని హత్యచేసిన మర్యాద రామన్నని ఎవరో హత్య చేసారు. అయితే "మర్యాద రామన్న" అని పోలీసులు భావిస్తున్న హతుని జేబులో వున్న కవరుబట్టి పోలీసులు ఈ నిర్ధారణకు వచ్చారు.

ఆ కవరుపై అడ్రసు మా పత్రికా కార్యాలయం అడ్రసు. లోపల వుత్తరంపై, దుర్యోధనరావు హత్యకు కారణాలు వివరిస్తూ మర్యాద రామన్న ఉత్తరం వుంది. దానినిబట్టి చనిపోయిన రెండో హతుణ్ని పోలీసులు మర్యాద రామన్నగా భావిస్తున్నారు.

అయితే అతనే మర్యాద రామన్నా లేక తనపై పోలీసుల నిఘా లేకుండా చేయటానికి మర్యాద రామన్నే ఆ వుత్తరాన్ని హతుని జేబులో వుంచాడా అన్నది వేలి ముద్రలను పరిశీలించి సాయంత్రానికి తెలియజేయగలమని పోలీసులు తెలియచేస్తున్నారు. □

ప్రజావేదిక

వసుంధర



కారు హోటల్ సరోవర్ ముందాగింది. అందులో నుంచి ఆజానుబాహుడైన యువకుడు దిగాడు. అతడు హుందాగా, దర్జాగా కనబడుతున్నాడు.

ఆ యువకుడు తిన్నగా హోటల్లో రిసెప్షన్ కౌంటర్

వద్దకువెళ్ళి - "డిటెక్టివ్ కిల్లర్ ఈ హోటల్లో బసచేశారని విన్నాను...." అన్నాడు.

"రూం నంబర్ 37" అంది రిసెప్షనిస్టు. ఆమె ఫోన్ చేసి అనుమతి తీసుకున్నాక ఆ యువకుడా రూంకి వెళ్ళాడు. తలుపులు దగ్గరగా వేసి వున్నాయి. అతడు తలుపులమీద టకటకమని చప్పుడు చేశాడు.

"ఎస్—కమిన్!" అన్న స్వరం లోపల్నుంచి వినబడింది.

అతడు తలుపులు తోసుకుని వెళ్ళాడు.

ఎదురుగా కిల్లర్!

"ప్లీజ్ సిట్ డౌన్!" అన్నాడు కిల్లర్.

యువకుడు కూర్చుని—"నాపేరు శ్రీధర్. మా నాన్న మాధవరావు హత్యచేయబడ్డారు. పోలీసులు అనుమానం మీద నా తమ్ముడు సుధీర్‌ని అరెస్టుచేసి తీసుకుని వెళ్ళారు. వాడాహత్య చేయలేదు...." అన్నాడు.

కిల్లర్ ఓసారి తన మీసాలు దువ్వుకుని - "మాధవరావు గారి హత్య గురించి ఇనస్పెక్టర్ రామ్‌లాల్ నాకు ఫోన్ చేసి చెప్పాడు. కేసులో నా కింట్రస్టు లేదన్నాను"—అన్నాడు.

"మీరింట్రస్టు తీసుకుని నా తమ్ముడు సుధీర్‌ని రక్షించాలి—" అన్నాడు శ్రీధర్. అతడి కనులలో కనబడే ఆవేదనలో నిజాయితీ ఉన్నదనిపించింది కిల్లర్‌కి.

"మొత్తం వివరాలు చెప్పండి...." అన్నాడు కిల్లర్.

ఊళ్ళో మాధవరావుకో బంగళావుంది. సమీపగ్రామంలో ఆయనకు భూములు, తోటలు వున్నాయి. బ్యాంకులో నాలుగులక్షలు క్యాషుంది—ఫిక్సెడ్ డిపాజిట్లరూపంలో. ఆయన సుమారు మూడులక్షల రూపాయలను స్టాక్ ఎక్స్ఛేంజిలో తిప్పుతున్నాడు. డివిడెండ్సుమీద ఆయనకు రమా

రమి ఏటా లక్షరూపాయలు వస్తుందంటారు.

ఊళ్ళో ఆయనకు మంచి పలుకుబడి వుంది. చిన్న వ్యాపారస్థుల కాయన అప్పులిస్తూంటాడు. చాలామంది వ్యాపారస్థులాయన్ను భాగస్వామిగా చేసుకోవాలని చూస్తూంటారు. ఆయన అందరితోనూ మంచిగావుంటూ అందరికీ దూరంగా వుంటాడు. ఎవరితోటీ గొడవలులేవు. పిల్లలిద్దరూ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆడపిల్లలు లేరు. అంతా ఆయన్ను అదృష్టవంతుడని అంటారు.

మాధవరావు భార్య ఎనిమిదేళ్ళక్రితం పోయింది. కొందరాయన్ను ప్రోత్సహించినా పునర్వివాహం చేసుకోలేదాయన.

ఇంట్లో మాధవరావు, శ్రీధర్, సుధీర్‌లుకాక వంట మనిషి సీతాలక్ష్మి కూడా వుంటుంది. ఆమె వయసు సుమారు నలభై అయిదు. ఆమెకో కూతురుతప్ప వేరెవ్వరూ లేరు. ఆ కూతురుకు పెళ్ళైపోయింది. ఆమె అప్పుడప్పుడు తల్లిని చూడ్డానికి వచ్చి వెడుతూంటుంది.

మాధవరావు వ్యవహారాలన్నీ సుధాకర్ అనే యువకుడు చూస్తూంటాడు. అతడూళ్ళోనే వేరే యిల్లు అద్దెకు తీసుకుని వుంటున్నాడు

కిల్లర్ విశేషాలన్నీ పూర్తిగా విన్నాక-"హత్య గురించి కూడా చెప్పండి!" అన్నాడు

హత్యజరిగిన రోజున యింట్లో పెద్ద గొడవజరిగింది.

మాధవరావు పిల్లలిద్దర్నీ పిలిచి తను విల్లు వ్రాయబోతున్నట్లు చెప్పాడు. ఆ విల్లు ప్రకారం శ్రీధర్‌కి ఎక్కువ వాటా వెడుతుంది. సుధీర్‌కు తక్కువవాటా వెడుతుంది.

సుధీర్ ప్రవర్తన బాగోలేదు. అతడు బార్లలో తిరిగి

అదేపనిగా తాగి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నాడు. శ్రీధర్ తనకు వచ్చే జీతంలో డబ్బు మిగులుస్తున్నాడు. సుధీర్ నెల నెలా తండ్రినడిగి డబ్బు తీసుకుంటున్నాడు.

అందుకని మాధవరావు మొత్తం ఆస్తిని రెండువాటాలు చేశాడు. ఒక వాటా పూర్తిగా శ్రీధర్‌కిచ్చేశాడు. రెండో వాటాను మళ్ళీ మూడువాటాలు చేశాడు అందులో ఒక వాటా సుధీర్‌ది. రెండువాటాలకు శ్రీధర్ సుధీర్ తరపున ట్రస్టీగా వుంటాడు. ఎప్పుడు సుధీర్ ప్రవర్తన బాగుపడితే అప్పుడు శ్రీధర్ అతడికి రెండువాటాలు యిచ్చేస్తాడు. ఈ విషయంలో అన్ని నిర్ణయాలూ శ్రీధర్‌వే! సుధీర్‌కివ్వడం ఇష్టంలేకపోతే ఆ వాటాలు కూడా శ్రీధర్ తనే ఉంచేసుకోవచ్చు.

అంటే ఆస్తిమొత్తం ఆరు వాటాలుచేసి అందులో అయిదువాటాలు శ్రీధర్‌కీ, ఒక వాటా సుధీర్‌కీ యిచ్చాడు మాధవరావు. దీనికి సుధీర్ అభ్యంతరం చెప్పాడు. "అన్నయ్యకంటే నాకు ఖర్చులెక్కువ....నాకే ఎక్కువ వాటా రావాలి...." అన్నాడతడు.

శ్రీధర్ కూడా ఈ విల్లుకి అభ్యంతరం చెప్పాడు-"వాడిని నేను అదుపు చేయలేను. వాడి జీవితం వాడిది. వాడి వాటా వాడికే యిచ్చేయండి పూర్తిగా...."

"ఇంటికి పెద్దకొడుకుగా నువ్వీబాధ్యత తీసుకోక తప్పదు...." అన్నాడు మాధవరావు. ఆయన ఆజ్ఞాపించలేదు. వేడుకున్నాడు. శ్రీధర్ భయమంతా వేరు. సుధీర్ కంటె అతడే తెలివైనవాడని అంతా చెప్పుకుంటారు. మోసంచేసి ఆస్తి కాజేశాడన్న పేరు వస్తుందని అతడి భయం. కానీ తండ్రిమాటను కాదనడమూ కష్టమే!

"ఆ వాటామాత్రం నా కెందుకు? ఆ వంటమనిషికీ,

సుధాకర్‌కి యివ్వాల్సింది ..." అన్నాడు సుధీర్ కోపంగా.

"వాళ్ళకూ యిస్తున్నాను. సుధాకర్‌కి యాభై వేలూ, సీతాలక్ష్మికి పాతికవేలూను. నన్ను నమ్ముకున్న వాళ్ళకి నేను న్యాయం చేస్తాను. నీకూ అన్యాయం జరుగదు—నువ్వు బుద్ధిగా వుంటే!" అన్నాడు మాధవరావు.

ఆ సమయంలో అక్కడ సుధాకర్ కూడా వున్నాడు. అతడు మాధవరావు మాటలకు తెల్లబోయి- "అయ్యా! నెలజీతం రూపేణా మీరిస్తున్నదానికి నేను న్యాయం చేకూర్చుతున్నానా అని నా అనుమానం. అంతకుమించి మీరు నాకేమిచ్చినా అది దయాధర్మభిక్షంగా భావిస్తాను. అది నాకు అవమానం...." అన్నాడు.

సుధీర్ వెటకారంగా "నాకు తప్ప ఇక్కడున్న వారందరికీ డబ్బంటే చేదులాగుంది. దురదృష్టం....నాకు తప్ప అందరికీ వద్దన్నా డబ్బు వుడుతోంది" అన్నాడు.

"ప్రవర్తననుబట్టే వుంటుంది లక్ష్మీకటాక్షం. రేపే ఈ విల్లు రాస్తాను...." అన్నాడు మాధవరావు.

"ఎలా రాస్తారో చూస్తాను..." అన్నాడు సుధీర్.

"ఏం చేస్తావేమిటి!" అన్నాడు మాధవరావు.

"నేను తాగుబోతును. అల్లరిచిల్లరగా తిరిగే మనిషిని. డబ్బుకోసం నే నేమైనా చేస్తాను...." అన్నాడు సుధీర్.

సరిగ్గా అప్పుడే కాఫీ తీసుకుని సీతాలక్ష్మి అక్కడకు వచ్చింది. సుధీర్ ఆ మాటలనడం ఆమె కూడా వింది.

ఆ రాత్రి మాధవరావు చచ్చిపోయాడు—హత్య చేయబడి!

హత్యాయుధం కత్తి! ఆ కత్తి సుధీర్‌ది. దానిమీద అతడి పేరు కూడా వుంది.

"చంపడానికింట్లో సుధీర్‌కి తప్ప ఎవరికీ సరైనకారణం

లేదు. కానీ హంతకుడు నా తండ్రిని క్రూరంగా నోరు మూసి గుండెల్లో పొడిచి పొడిచి చంపాడు. కన్నతండ్రిని ఏ కొడుకూ అంత దారుణంగా చంపలేదు...." అన్నాడు శ్రీధర్.

"మీలో మీ తమ్ముడిమీద రవంతకూడా అనుమానం లేదా?" అన్నాడు కిల్లర్.

"లేదు...." నమ్మకంగా అన్నాడు శ్రీధర్.

"మీ తమ్ము డేమంటాడు?"

"తనకేమీ తెలియదనీ—రాత్రంతా వళ్ళు తెలియకుండా నిద్రపోయాననీ అంటాడు. నాన్నను చంపడానికి నాకు చేతులెలావస్తాయీ అని ఏడుస్తాడు. తండ్రిపోయిన దుఃఖం కంటె ఈ అవమానం వాడిని వేధిస్తోంది...." అన్నాడు శ్రీధర్.

"కత్తిమీద వేలిముద్ర లెవరివి?"

"తుడిచేశారు...."

"ఎవరు?"

"తెలిస్తే యింకేం—హంతకుడే తుడిచేసి వుంటాడు."

కిల్లర్ నవ్వి—"కేవలం హత్యాయుధం ఆధారంగా సుధీర్‌ని పోలీసు అరెస్టుచేశారా?" అన్నాడు.

"లేదు....చాలా బలమైన ఆధారమింకొకటి దొరికింది."

"ఏమిటది?"

"విల్లు వ్రాసేముందు మా నాన్న లక్ష్మీపూజా చేస్తానన్నాడు..." అంటూ ప్రారంభించాడు శ్రీధర్.

ఇంట్లో ఏదైనా ముఖ్యమైన కార్యం—అదీ డబ్బుకు సంబంధించినది—తలపెట్టి పుడల్లా లక్ష్మీపూజ చేస్తాడు మాధవరావు. అందుకు ప్రత్యేకమైన పూజావిధానముంది.

పెరట్లో మట్టినితవ్వి—దాంట్లో సమపాళ్ళలో నీళ్ళుకలిపి

ఆయన పడకగదిలో పూజావేదిక తయారుచేసి దానిమీద ముగ్గుపెట్టి ఉంచుతారు. మర్నాడుదయం దానిపై లక్ష్మి విగ్రహాన్ని ప్రతిష్ఠించి తన పద్ధతిలో పూజచేస్తాడు మాధవ రావు

హత్య జరిగిన రాత్రి సీతాలక్ష్మి తనే స్వయంగా మాధవ రావు గదిలో పూజావేదికను తయారుచేసింది. రాత్రి హంతకుడు గదిలోకి వెళ్ళినప్పుడు ఆ పూజా వేదికమీద నిల బడ్డాడు. అతడి బూట్లగుర్తులు స్పష్టంగా దానిమీద పడ్డాయి.

"ఆ బూట్లు సుధీర్‌వి...." అన్నాడు శ్రీధర్....

"పోలీసులతడి బూట్లను చెక్‌చేశారు. అవి శుభ్రంగా కడగ బడ్డాయి..."

"కేసు చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. మామూలుగా అయితే సుధీరే ఈ హత్యచేసి వుండాలి. హత్య అతడు చేయని పక్షంలో హంతకుడెవరో చాలా తెలివిగా సుధీర్‌ నిందులో యిరికించాడు. అయ్‌విల్ టేకప్ ది కేస్...." అన్నాడు కిల్లర్.

యాభై రూపాయల నోట్లకట్టను కిల్లర్‌కి అందించి — "ఇది అడ్వాన్సు సుధీర్‌ని మీరు రక్షిస్తే—మీరు కోరిన మొత్తం యిస్తాను...." అన్నాడు శ్రీధర్.

"సుధీర్‌ని రక్షించడం నా అభిమతంకాదు. అసలు హంతకుణ్ణి పట్టుకోవడమే నాకు సవాలు...." అన్నాడు కిల్లర్.

2

శ్రీధర్ వెళ్ళిపోయాక చాలాసేపు ఒంటరిగా కూర్చుని ఆలోచించాడు కిల్లర్. కేసు చాలా తమాషాగా ఉందని పించింది.

ఆ యింట్లో సుధీర్‌కాక యిద్దరున్నారు. సీతాలక్ష్మి,

శ్రీధర్. ఇద్దరికీ కూడా మాధవరావు చనిపోవడంవల్ల లాభ మేమీలేదు. పైగా నష్టం కూడా.

అప్పుడు కిల్లర్ బుర్ర చురుగ్గా పనిచేసింది.

మాధవరావు కొత్తగా విల్లు రాయాలనుకున్నాడు. పాత విల్లేదైనా వుందా? ఉంటే అదెవరికి?

కిల్లర్ లేచాడు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళాడు.

ఇన్‌స్పెక్టర్ రామ్‌లాల్ అతడిని సాదరంగా ఆహ్వానించి- "ఏమిటి విశేషం?" అన్నాడు.

"సుధీర్ నా క్లయింట్...." అన్నాడు కిల్లర్.

"అరే—ఈ కేసులో ఇంట్రస్టు లేదన్నావుగా...."

"అప్పు డింట్రెస్టులేదు. ఇప్పు డింట్రస్టుంది ..."

రామ్‌లాల్ నవ్వి —"అసలు హంతకుడు సుధీర్ కాక పోతే—నీకు నా సాయమూ వుంటుంది" అన్నాడు.

"థాంక్స్—నీ ఇన్వెస్టిగేషన్ విశేషాలేమిటి?" అన్నాడు కిల్లర్.

రామ్‌లాల్ చెప్పినవన్నీ శ్రీధర్ చెప్పినవాటికి సరి పోయాయి.

"ఇంట్లోవాళ్ళెవ్వరూ హత్యచేసే అవకాశం లేదని పిస్తోంది....కదూ?" అన్నాడు కిల్లర్ సాలోచనగా.

"అవకాశం నలుగురికీ ఉంది. ప్రయోజనమే ఒక్క సుధీర్‌కి."

"నలుగు రెవరు—ముగ్గురేగా?"

"ముగ్గురంటే సుధీర్ కాక! శ్రీధర్, సీతాలక్ష్మి, సుధాకర్ ...."

"సుధాకర్‌కి అవకాశ మెక్కడ?"

"అత డా రాత్రి యింట్లోనే పడుకున్నాడు. అలా చేయడం అతడికి మామూలే!" అన్నాడు రామ్‌లాల్.

"ఈ విషయం శ్రీధర్ నాకు చెప్పలేదు...." అన్నాడు కిల్లర్.

"అదేమంత ముఖ్య విషయంకాదు. మాధవరావు హత్య సుధాకర్‌ని బాగా కృంగదీసి వుంటుంది. యాభై వేలు పోయాయిగదా యిప్పుడు!"

కిల్లర్ నవ్వి—"తండ్రిమీది గౌరవంకొద్దీ శ్రీధర్ అతడి కా దబ్బివ్వకపోడు...." అని—"నేనోసారి సుధీర్‌ని కలుసుకుని మాట్లాడొచ్చా?" అన్నాడు.

"ష్యూర్...." అన్నాడు రామ్‌లాల్.

"ష్యూర్ అని నాకూ తెలుసు. అడగడం మర్యాద కోసం ..."

రామ్‌లాల్ కిల్లర్ భుజంతట్టి సుధీర్‌వున్న సెల్‌లోకి తీసుకుని వెళ్ళాడు. కిల్లర్ సుధీర్‌ని పరీక్షగా చూశాడు.

శ్రీధర్‌తో పోలిస్తే సుధీర్ బాగా పొట్టి. అయిదడుగుల ఆరంగుళా లుండవచ్చు. మనిషి బాగా బక్కపలచగా వున్నాడు. సెల్‌లో దిగులుగా వున్నాడేమో—అతడి గెడ్డం మాసి వుంది.

"నాపేరు కిల్లర్. నిన్నీ హత్యకేసునుంచి రక్షించడానికి మీ అన్నయ్య శ్రీధర్ నన్ను నియమించాడు. నే నో డిటెక్టివును...." అన్నాడు కిల్లర్ చేయి చాపి.

"మీ పేరు విన్నాను...." అన్నాడు సుధీర్ తనూ చేయి చాపి.

"హత్య జరిగిన రాత్రి మీ రేంచేశారో చెప్పగలరా?"

"ఫోంచేసి నిద్రపోయాను...."

"మరి మీ బూట్లకు మట్టెలా అంటింది?"

"నా బూట్లకు మట్టిలేదు. వాటి నెవరో కుత్రంగా కదిగారు...."

"ఎవరయుంటారు?"

"అసలు హంతకుడు...."

"అసలు హంతకుడెవరో మీకు తెలుసు?"

"తెలిస్తేమాత్రం ఎవరు నమ్ముతారు?"

"చెప్పండి నమ్మడానికి ప్రయత్నిస్తాను."

సుధీర్ అదోలా నవ్వి "నా అన్నయ్య శ్రీధర్ మంచి వాడని యింతకాలం నమ్మాను. కానీ వాడే యిదంతా చేశాడు...." అన్నాడు.

"మాధవరావుగారిని చంపితే శ్రీధర్ కేం లాభం?"

సుధీర్ వివరించి చెప్పాడు.

ఆ యింట్లో సుధీర్ దొక పద్ధతి. శ్రీధర్ దొక పద్ధతి. శ్రీధర్‌కి స్నేహితులు తక్కువ. అతడు తన చుట్టూ ఒక వలయం గీసుకుని అందులోనే జీవిస్తాడు. సుధీర్ అలా కాదు. కులాసాగా జీవితం గడపాలనుకోవడం. శ్రీధర్ దృష్టిలో అది చెడిపోవడం కిందే లెక్క. అతడు తండ్రికి సుధీర్ గురించి చెడ్డగా చెప్పి మనసు విరిచేశాడు.

"మీ అన్నయ్యలాంటివాడు కాదు...." అన్నాడు కిల్లర్.

"మొదట్లో అలాంటివాడు కాదు. కుసుమ కారణంగా అలా అయిపోయాడు" అన్నాడు సుధీర్.

"కుసుమ ఎవరు?" అన్నాడు కిల్లర్ ఆశ్చర్యంగా.

"ఆ విషయం నేను చెబుతాను" అన్నాడు రామ్‌లాల్.

కుసుమ అందమైన యువతి. భాగ్యవంతుల బిడ్డ. ఆమెను శ్రీధర్ కివ్వాలని అనుకున్నారు. శ్రీధర్ ఆమె అంటే యిష్టపడ్డాడు. కుసుమ తరచుగా మాధవరావింటికి వస్తూ పోతూండేది. ఆమెకు క్రమంగా సుధీర్ కూడా పరిచయమయ్యాడు.

కుసుమకు సుధీర్ పద్ధతులు నచ్చాయి. ఆమె అతడి

సాహచర్యాన్నభిలషించేది. ఆమె తనకు కాబోయే వదిన అని సుధీర్‌కు తెలుసు. అత డామెను శ్రీధర్‌వద్దకు వెళ్ళమని ప్రోత్సహించేవాడు. శ్రీధర్ పెద్ద బోరనేదామె. ఈ విషయం సుధీర్ శ్రీధర్‌కి చెబితే శ్రీధర్ అసూయతో మండిపడ్డాడు. కుసుమను సుధీర్ వలలో వేసుకున్నట్లు తండ్రికి చెప్పాడు.

తండ్రి సుధీర్‌ని నిలదీశాడు. కుసుమను పెళ్ళిచేసుకునే ఉద్దేశ్యం తనకులేదని సుధీర్ తండ్రికి చెప్పాడు. కుసుమ సుధీర్‌ని తప్ప ఎవరినీ చేసుకోనంది. రెండు కుటుంబాలకూ తగాదావచ్చింది. మాధవరావు కుసుమ తండ్రిని స్వయంగా కలుసుకుని క్షమార్పణ అడిగాడు ఆయన అప్పుడు సహృదయంతో అర్థంచేసుకున్నాడు. అప్పట్నించీ శ్రీధర్ సుధీర్‌ని ద్వేషించసాగాడు. మాధవరావుకూడా సుధీర్ అంటే ఇష్టపడేవాడు కాదు.

"ఇదీ సుధీర్ చెప్పింది...."

"ఇది నిజమా?" అన్నాడు కిల్లర్.

"జీవితం అనుభవించడం చేతకానివాళ్ళకి నా వంటి వాళ్ళను చూస్తే అసూయగానే వుంటుంది. అన్నయ్య చాలా పెద్ద ప్లాను వేశాడు. నేను బ్రతికుంటే వాడికి సుఖం లేదు నాన్న రెండు వాటాలువేసినా నా ఆస్తి నేను తగలేసుకుని మళ్ళీ తన పంచన చేరుతానని వాడి భయం...."

"భయమెందుకు — పొమ్మంటే సరిపోతుందిగా!" అన్నాడు కిల్లర్.

"అలాగనలేడన్నయ్య. వాడికి మంచివాడనిపించుకోవాలని మహామనసు. తన నెవరైనా చెడ్డవాడంటారేమోనని ఒకటే భయం. ఇంటికి పెద్దకొడుకుగా వాడికి నా బాధ్యతుందని వాడనుకుంటాడు. నాన్న ఆస్తివాటాల గురించి

చెప్పినపుడు నా కంటే వాడే ఎక్కువ భయపడ్డాడు. నాన్న తెలివిగా వాడికి నా బాధ్యత అప్పగించాడని అర్ధం చేసుకున్నాడు. చిన్నవాడిని మోసంచేసి ఆస్తి రాయించుకున్నాడని అంతా అంటారు అటుపైన నేను రోడ్డున పడితే చూస్తూ ఊరుకోలేడుగదా....

తాత్కాలికావేశం చూపకపోతే విల్లుకు నేను సంతోషిస్తున్నానని అంతా అనుకుంటారని ఆ రోజలానటిస్తే అదే నా ప్రాణంమీదకు తెచ్చింది. నాన్న మొత్తం ఆస్తి అంతా అన్నయ్యపేరుమీద రాస్తే నాకింకా బాగుండేది....

నాన్న తెలివిని అన్నయ్య పసిగట్టాడు. అందుకే ఆయన్ను రాత్రికి సఫాచేసి ఆ నేరాన్ని నా మీదకు నెట్టాడు. ఒకే దెబ్బకు రెండుపిట్టలు. అటు అన్నయ్యకు ఆస్తీ చేజిక్కింది. ఇటు రెండోవారసుడినైన నేను ఉరికంబం ఎక్కుతున్నాను...."

"దిసీజ్ టూ వైల్డ్ ఎన్ ఇమాజినేషన్!" అన్నాడు రామ్‌లాల్.

"అతడి మాటల్లో పాయింటుందేమో గమనించేవా?" అన్నాడు కిల్లర్.

"బూటు గుర్తొక్కటిచాలు—సుధీర్ కథ తప్పనడానికి!"

"ఏం?"

"శ్రీధర్ పాదం చాలా పెద్దది. సుధీర్‌బూటు అతడి కాలికి ఎక్కదు!" అన్నాడు రామ్‌లాల్-కిల్లర్ అనబోయేది తనకు ముందే తెలుసునన్నట్లుగా.

కిల్లర్ వెంటనే—"పోనీ—ఆ బూటింకెవరికాలికి ఎక్కుతుంది?" అన్నాడు.

ఈ ప్రశ్నకు రామ్‌లాల్ తడబడి-"అంటే?" అన్నాడు.

సుధీర్ చటుక్కున - "సుధాకర్‌దీ నాదీ ఒకే సైజు

పాదం. ఇంట్లో పొరపాటున అతడి జోళ్ళు నేను వేసుకోవడం జరిగేది...." అన్నాడు.

రామ్‌లాల్ కోపంగా-"సుధాకర్‌కి మీ నాన్నను చంపడం వల్ల లాభమేమిటి?" అన్నాడు.

"నాన్న యాభై వేలే యిస్తానన్నాడు. అన్నయ్య లక్ష రూపాయలిస్తానంటే సుధాకర్ నాన్నను చంపేస్తాడు. అతడికది లాభమేగా?" అన్నాడు సుధీర్.

"సెల్‌లో నీ బుర్ర తప్పించుకునే మార్గాలు వెతుకుతోందనుకుంటాను. ఈ తెలివి హత్యచేసే ముందుండాల్సింది...." అన్నాడు రామ్‌లాల్ కోపంగా.

"అతడి మాటల్లో పాయింటుంది. ఒక్కసారి ఈ కేసు ఫైలు చూద్దాంపద!" అన్నాడు కిల్లర్.

రామ్‌లాల్ అతడివంక ఆశ్చర్యంగా చూశాడు.

సుధీర్ మాత్రం అదోలా నవ్వుతూ-"అన్నయ్య నియమించిన డిటెక్టివ్-నన్ను రక్షిస్తాడనుకోను...." అన్నాడు.

3

మాధవరావు అంతవరకూ విల్లంటూ ఏదీ వ్రాయలేదు. అంటే ఆయన అర్థాంతరపు చావుకు సిద్ధపడిలేడు. కేవలం సుధీర్‌ను బాగు చేయాలనే ఆయన విల్లు వ్రాయాలనుకున్నాడు. వ్రాసేలోగా అంతమయ్యాడు.

ఇదీ కిల్లర్‌కు రామ్‌లాల్‌నుంచి తెలిసిన కొత్త సమాచారం.

అటుపైన కిల్లర్ హత్యజరిగేక గదిలో శవానికి తీసిన ఫోటోలు చూశాడు. ఆ ఫోటోలుచూసి కిల్లర్ సాలోచనగా తల పంకించి-"నువ్వోపాయింట్ మిస్సయినట్లు కనబడుతుంది...." అన్నాడు.

"ఏమిటది?" అన్నాడు రామ్‌లాల్ కుతూహలంగా.

"హంతకుడు హతుడి గొంతునొక్కి కత్తితో మూడు సార్లు హతుడి గుండెల్లో పొడిచి చంపాడు అంటే రక్తం పైకేచిమ్మి వుండాలి. చిమ్మిన రక్తం తప్పనిసరిగా హంతకుడి బట్టలపై చిందివుండాలి. ఆ బట్టలగురించి ఆచూకీ తీశావా?" అన్నాడు కిల్లర్.

"నిజమే. నే నీవిషయం ఆలోచించనేలేదు ...." అన్నాడు రామ్‌లాల్.

"ఇది చాలా ముఖ్యమైనవిషయం. దీన్ని రహస్యంగా శోధించాలి ...."

"అంటే—ఎలా?"

"హత్యజరిగిన రాత్రి ఎవరెవరు ఏయే దుస్తులు ధరించారో ఒకరికి తెలియకుండా ఒకరిని విడివిడిగా అడిగి తెలుసుకోవాలి ...." అన్నాడు కిల్లర్.

"తెలుసుకుని ....?"

"రామ్‌లాల్ ....నాకంటే నీకే యిలాంటివి బాగా తెలుస్తాయి."

రామ్‌లాల్ క్షణం ఆలోచించి - "అర్థమయింది!" అన్నాడు.

4

అందరూ బట్టలగురించి విడివిడిగా చెప్పినవి సరిగ్గా సరిపోయాయి ఆ ప్రకారం ఆ రాత్రి భోజనాల సమయంలో సీతాలక్ష్మి ఆకుపచ్చ నేతచీరా, నల్లరవికా వేసుకుంది. సుధాకర్ లేత నీలంపాంటూ, ఊదారంగుచొక్కా ఇన్‌షర్టు చేశాడు. శ్రీధర్ తెల్లపాంటూ, లేతపసుపు చొక్కా వేసుకున్నాడు సుధీర్ నల్లపాంటూ తెల్లచొక్కా వేసుకున్నాడు. విశేషమేమంటే వాళ్ళెవ్వరికీ పడుకునేముందు నైట్ డ్రస్సు వేసుకునే అలవాటు లేదు.

రామ్‌లాల్ తీసుకునివచ్చిన సమాచారం చూసి— "వెరీ గుడ్‌వర్క్!" అని మెచ్చుకున్నాడు కిల్లర్.

"ఆ రాత్రి వాళ్ళు ధరించిన బట్టలు కావాలని అడిగాను. సుధీర్ ఆ బట్టలతోనే అరెస్టయివున్నాడు. ఒక్క సుధాకర్ తప్ప మిగతా వారిద్దరూ ఆ బట్టలు చూపించారు. సుధాకర్ తన బట్టలు చాకలికి వేశానన్నాడు...." అన్నాడు రామ్‌లాల్.

"ఏ చాకలికి వేశాడో అడిగేవా?"

"లేదు...."

"పోనీలే-మంచిపని చేశావు. నే నొకసారి మాధవరా వింటికి వెళ్ళి హత్య జరిగినగదిని పరీక్షించాలి" అన్నాడు కిల్లర్ మళ్ళీ.

"నీతో నేనూవస్తాను. ఆ గదిలోకి నా అనుమతి లేనిదే ఎవ్వరూ అడుగు పెట్టలేరు. ప్రత్యేకంగా ఆ గదికి పోలీసు కాపలావుంది" అన్నాడు రామ్‌లాల్.

"అంటే అక్కడేమీ ఆట్టే డిస్టర్బ్ కాలేదన్నమాట. అది నాకింకా మంచిది" అన్నాడు కిల్లర్.

ఇద్దరూ మాధవరావింటికి వెళ్ళారు. గదిలో కిల్లర్ ప్రత్యేకంగా పూజావేదికను చూసి—"బూట్లగుర్తులు చాలా స్పష్టంగా వున్నాయి. ఏ హంతకుడూ తన గుర్తుల నింత స్పష్టంగా వదలడు...." అన్నాడు.

"నీకు సుధీర్‌మీద చాలా సింపతీ వుంది" అన్నాడు రామ్‌లాల్.

"ఇప్పుడది పెరుగుతోంది...." అన్నాడు కిల్లర్.

"ఎందుకని?"

"ఆ బూట్లగుర్తుల్ని చూశావా? నీకేమీ అనిపించడం లేదూ?"

"ఏమిటనిపించాలి?" అన్నాడు రామ్‌లాల్ పూజావేదికను

కాసేపు పరీక్షించేక.

"కేసులో యింకో ముఖ్యమైన పాయింటు మిస్సయ్యావు నువ్వు...." అన్నాడు కిల్లర్ సాలోచనగా.

"ఏమిటిది?" అన్నాడు రామ్‌లాల్.

"ఆలోచిస్తూందు తర్వాత చెబుతాను. ముందు మన మొకసారి సీతాలక్ష్మిని కలుసుకుని మాట్లాడాలి. ఈ గదిలో పనై పోయింది...." అన్నాడు కిల్లర్. గదిలోంచి బయట పడేటప్పుడు కిల్లర్ పూజావేదిక కొలతలన్నీ తీసుకున్నాడు.

అప్పుడింట్లో సీతాలక్ష్మి మాత్రమేవుంది.

కిల్లర్ ఆమెతో "పూజావేదికను నువ్వే తయారు చేస్తావుకదూ-అందులో ఏదైనా ప్రత్యేకతవుందా?"అన్నాడు.

"లేకేం బాబూ-ఇంతమట్టి అనీ-ఇంతమట్టికిన్ని నీళ్ళనీ లెక్కవుంది" అంది సీతాలక్ష్మి.

"హత్యజరిగిననాటి రాత్రి ఎన్నింటికి నువ్వు పూజా వేదిక తయారుచేశావు?" అనడిగాడు కిల్లర్.

"సరిగ్గా ఎనిమిదింటికి బాబూ - అది అయ్యగారు పెట్టిన ముహూర్తం" అంది సీతాలక్ష్మి.

కిల్లర్ రామ్‌లాల్‌వంక తిరిగి "ఈ హత్యకేసు పువ్వులా విడిపోవాలంటే పూజావేదికను పోలీస్‌స్టేషన్లో తయారు చేయించు" అన్నాడు.

"ఎందుకు?"

"అన్నీ చెబుతాను. మట్టి, నీళ్ళు అన్నీ యిక్కణ్ణించే తీసుకొని వెళ్ళు అంతా సీతాలక్ష్మి ఆధ్వర్యంలో జర గాలి...." అన్నాడు కిల్లర్

"చాలా పెద్ద హడావుడే చేస్తున్నావు. నాకూ అర్థమవు తున్నట్లేవుంది...." అన్నాడు రామ్‌లాల్. తర్వాత అతడు సీతాలక్ష్మితో- "నేను జీపులో మనుషుల్ని పంపిస్తాను.

వాళ్ళకు మట్టి, నీళ్ళు యివ్వాలి" అని చెప్పాడు.

ఇద్దరూ తిరిగి స్టేషనుకు బయల్దేరేక దారిలో కిల్లర్ రామ్‌లాల్‌తో "నీ సహకారానికి నా ధన్యవాదాలు" అన్నాడు.

"నువ్వేనాకే సహకరిస్తున్నావని నేననుకుంటున్నాను"- అన్నాడు రామ్‌లాల్ అభిమానంగా.

"ఇంతవరకూ నేను సుధాకర్‌ని చూడలేదు. నా అభిప్రాయంలో అతడు భారీమనిషై వుండాలి" అన్నాడు కిల్లర్.

"చూడకుండా ఎలా ఊహించగలిగావు?"

"ఎందుకేమిటి? అతడే హంతకుడు కాబట్టి...."

రామ్‌లాల్ నవ్వి - "చాలా గొప్ప జోకులే! సుధీర్ నీ క్లయింట్ కావచ్చు కానీ అతడు చెప్పిందంతా నిజం కానక్కర్లేదు" అన్నాడు.

కిల్లర్ నవ్వి "సుధాకర్ దగ్గర్నుంచి ఆ బట్టలురానీ. అప్పుడు పూజావేదికను నిర్మిద్దాం. పూజావేదిక హంతకుణ్ణి బయటపెడుతుంది" అన్నాడు.

"హంతకు డెవరు?"

"నేను చెబితే నువ్వు నమ్మడంలేదు. సుధాకర్ ఆ బట్టలు తేలేడు. ఎందుకంటే వాటిపైన రక్తంమరకలు చిమ్మాయి. వాటి నతడు నాశనంచేసి వుంటాడు. ఇప్పుడేవేమో కుంటి సాకులు చెబుతాడు."

రామ్‌లాల్ బాధగా "పాపం ఆ సుధాకర్‌మీద పడిందేం నీ కన్ను? నా కతడిమీద నమ్మకముంది" అన్నాడు.

"ఎందుకని?"

"అలాంటివాళ్ళు నమ్మకద్రోహం చేయరు. తనకు

యాభై వేలివ్వాలనుకున్న మాధవరావునే అతడు హత్య చేస్తే మంచివాళ్ళకు మానవత్వం మీద నమ్మకం పోతుంది."

కిల్లర్ నవ్వి—"మానవత్వమంటే ఎవరి నిర్వచనాలు వారికుంటాయి. ఆ ప్రకారం హంతకుల్లో మానవులూ వుంటారు. మహాత్ముల్లో దానవులూ వుంటారు" అన్నాడు.

తర్వాత అతడు రామ్‌లాల్ దగ్గర సెలవుతీసుకుని వెళ్ళిపోయాడు.

5

మర్నాడు సాయంత్రం రామ్‌లాల్ ఫోన్ చేశాడు - సుధాకర్ బట్టలు తీసుకువచ్చి యిచ్చి వెళ్ళాడని.

"వాటిని శ్రద్ధగా పరిశీలించాను. రక్తం మరకలుపడితే శుభ్రం చేసినట్లులేదు. శుభ్రంగా, కొత్తగావున్నాయి" అన్నాడు రామ్‌లాల్.

కిల్లర్ క్షణాలమీద స్టేషనుకు వెళ్ళాడు. బట్టలను పరిశీలించి "నిజమే. ఇవి చాలా క్రొత్తగానూ, శుభ్రంగానూ వున్నాయి. వీటిమీద రక్తంమరకలు పడివుండడానికి వీలు లేదు. అయితే నువ్వు మళ్ళీ పాయింటు మిస్సయ్యావు" అన్నాడు.

"ఏమిటది?"

"ఈ బట్టలమీద లేబుల్‌నిబట్టి వీటిని విజయా టైలర్సు కుట్టాడు. అక్కడికి వీటితో ఓ మనిషిని పంపించి ఎప్పుడు కుట్టించినదీ అడుగు. బహుశా వీటిని సుధాకర్ నిన్ననే ప్రత్యేకంగా కుట్టించి వుంటాడు - నువ్వడిగావుకదా మరి!" అన్నాడు కిల్లర్.

"ఏమిటి నువ్వనేది?" అన్నాడు రామ్‌లాల్ ఆశ్చ

ర్యంగా.

"సుధాకర్ నిన్నటికి నిన్న ఈ బట్టలు కుట్టించడమేకాక వాటినోసారి చాకలిచేత ఉతికించాడు అది ఋజువుచేయడం మనకు కష్టంకాదు. అది ఋజువుకాగానే నువ్వు పూజా వేదిక తయారుచేయించు...."

"చేయిస్తాను. కానీ ఎందుకో నువ్వు నాకు చెప్ప లేదు."

"పూజావేదికను సీతాలక్ష్మి రాత్రి ఎనిమిదికి తయారు చేసింది. ఆతర్వాత అయిదారు గంటలకింకా ఆ పూజావేదిక మెత్తగానే వుండి వుంటుంది. ఆ సమయంలో హంతకుడు దానిపై నిలబడివున్నాడు. ఇప్పుడూ నువ్వు అదేపాళ్ళలో మట్టిలో నీళ్ళుకలిపించి పూజావేదికను తయారుచేయించి మరోసారి హంతకుడిని దానిపై నిలబెట్టించు. హంతకుడు సుధీర్, సుధాకర్‌లలో ఒకడనడంలో సందేహంలేదు. ఆ ఒకడూ ఎవరా అన్నది తేల్చడానికే ఈ పూజావేదిక."

"ఎలా?" అన్నాడు రామ్‌లాల్.

"నువ్వు చూడలేదూ? పూజావేదికపై బూటు ముద్ర బాగా లోపలకు పడింది. అంటే భారీమనిషి దానిపై నిలబడి వుండాలి. సుధీర్ బక్కపలచగా వున్నాడు. ఇద్దరి బూటు సైజూ ఒక్కటేకాబట్టి సుధాకర్ సుధీర్ బూట్లుపయోగించి వుంటాడు. అర్థమయిందా?"

"నిజమే. నేను పాయింటు మిస్సయ్యాను" అన్నాడు రామ్‌లాల్.

* * *

సుధాకర్ పూజావేదికమీద నిలబడ్డప్పుడు హత్యగదిలో బూటుముద్ర ఎంత లోతుకుపడిందో సరిగ్గా అప్పుడూ అదే లోతుకుపడింది.

అతడు నేరం ఒప్పుకున్నాడు.

కిల్లర్ అతణ్ణి చూడ్డానికి వచ్చినపుడు "సర్! మీ పరిశోధనలు వివరాలతో సహా ప్రజలముందుకు వెడతాయని నాకు తెలుసు. నేను హంతకుడినని మీరెలా పరిశోధించి తెలుసుకున్నారూ అన్నదికాక నేనెలా హంతకుడినయ్యానూ అన్న విషయానికి ప్రాముఖ్యత నివ్వండి" అన్నాడు.

"ఏ కథ నువ్వు చెప్పు" అన్నాడు కిల్లర్.

"నేను అనాథాశ్రమంలో పెరిగాను. అక్కడ ఎన్నో కష్టాలుపడ్డాను. మాధవరావుగారి ధర్మమా అని చిన్నతనం నుంచీ చదువుకునే అవకాశం నాకు లభించింది. స్కూల్లో నా తండ్రిగురించీ, తల్లిగురించీ ఎందరో వేళాకోళాలు చేసేవారు. ఎంతో బాధగా భరించాను.

మాధవరావుగారు నాకుద్యోగమిచ్చి ఆదరించడంతో నా అదృష్టం మలుపుతిరిగింది. అయినా తల్లీతండ్రీ ఎవరో తెలియని నాకీ సమాజంలో గౌరవస్థానంలేదు. నా పరిస్థితికి నా కేడుపువచ్చేది.

ఇటువంటి స్థితిలో మాధవరావుగారు నాకు యాభై వేలిస్తా నన్నారు. నేనది వద్దన్నాను. ఆయన నన్ను రహస్యంగా పిలిచి బ్రతిమాలారు. అప్పుడూ నేను వద్దని ఆయన డబ్బిచ్చే మాటైతే ఉద్యోగం వదులుకుని వెళ్ళిపోతానన్నాను. అప్పుడాయన నిజం చెప్పారు.

సీతాలక్ష్మి నా తల్లి, మాధవరావే నా తండ్రి. ఇదాయన బయటి ప్రపంచానికి చెప్పుకోలేదు. అందుకని మమ్మల్నిద్దర్నీ విడివిడిగా యింట్లోనే ఉంచుకుని ఆదరిస్తున్నారు. సీతాలక్ష్మికి నేను తన కొడుకునని తెలియదు. నాకామె తల్లి అని తెలియదు. మాధవరావుకీ ఆమెకూ రహస్య సంబంధ

ముందని అదివరకే కనిపెట్టాను కాబట్టి ఆమె అంటే నాలో అనహ్యాభావం కూడా వుంది.

ఇప్పుడు మాధవరావునుంచి నిజం వినగానే నాకు ఆవేశంవచ్చింది. ఆయనకు ముగ్గురుకొడుకులు. అందులో యిద్దరికి సమాజంలో గౌరవస్థానం నాకేమో కుక్కకు బిస్కట్ వేసినట్లు యాభై వేలు. కేవలం ఆయన కారణంగా నేను నా తల్లికి దూరమయ్యాను. ఎవరి ప్రేమకూ నోచుకోని అనాథుడినయ్యాను. ఇప్పటికీ ఆయన నన్ను కన్న కొడుకులా కాక అనాథుడిలాగే జాలి చూపాలనుకుంటున్నాడు.

నన్ను తన కొడుకుగా ప్రకటించమని ఆయన్ని కోరాను. అది అసాధ్యమన్నాడాయన. ఆ రాత్రే ఆయన్ని హత్యచేశాను. తెలిసి తప్పుచేసి-ఆ తప్పువల్ల ఒక లేత హృదయం గురయ్యే దారుణావస్థలకు చలించక ఎల్లకాలం తన పరువు, తన సుఖం గురించి ఆలోచించే మాధవరావు వంటి స్వార్ధపరుడిని చంపడంవల్ల ప్రపంచానికే మేలు జరిగిందో నాకు తెలియదు. నా మనసుకు మాత్రం తృప్తిగా వుంది. నా జీవనధ్యేయం నెరవేరింది.

ప్రతి అనాధ బాలకుడికీ నేనిచ్చే సందేశమిదే: నీ సృష్టికి కారణమై నిన్నలక్ష్యం చేసిన నీ తండ్రి ఎక్కడుంటాడో వెతికి వెతికి చంపు...."

కిల్లర్ కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు. అనాధ బాలకుడిగా సుధాకర్ ఎంతటి మానసిక వ్యధ ననుభవించి ఉంటాడో అతడికర్థమయింది. ఇందులో కేవలం మాధవరావు తప్పే కాదు....సమాజం తప్పూ వుంది....అని అతడనుకున్నాడు మనసులో. □

8 టైమ్ బాంబులు

'విపంచి'

క్కారు ఆగింది.

ఆగిన మరుక్షణమే కారులోనుంచి దిగాడు ముప్పై తొమ్మిదేళ్ళ జగ్గయ్య.

లోపలికి వెళ్తూ, రోజు చూసేరీతిలోనే బట్టలమిల్లుని చూసాడు. లోపల యంత్రాలు తిరుగుతున్నాయి. కార్మికులు

కాలంతో హడావుడి పడుతున్నారు. రంగురంగుల వస్త్రాలు తయారీలో సతమతమవుతున్నాయి.

మిల్లుకి ఓ ప్రక్కగా గోడౌన్, మరోప్రక్కగా ఆఫీసు వున్నాయి. ఆఫీసులోకి నడిచాడు జగ్గయ్య.

అతను అడుగుపెట్టగానే పలకరింపుగా నవ్వి, చెప్పింది అతని పర్సనల్ సెక్రటరీ కమ్ స్టెనో నర్మద. "గుడ్ మార్నింగ్ బాస్!"

రోజూ అయితే 'వెరీ గుడ్‌మార్నింగ్ నర్మదా బేబీ!' అని చెప్పేవాడు జగ్గయ్య. కాని ఆరోజు మాత్రం బదులుగా హుందాగా తల పంకించి వూరుకొన్నాడు.

"బాస్‌లో ఏదో మార్పు వచ్చింది." చప్పున స్ఫురించింది నర్మదకి. ఆ మార్పేమిటో మాత్రం ఆమెకి అర్థం కాలేదు.

అంతలోనే ఆమెకి మరో విషయంకూడా గుర్తుకొచ్చింది. 'పంక్చుయాల్టీ' అంటే ప్రాణమిచ్చి పాటించే జగ్గయ్య ఆ రోజు సరిగ్గా పదమూడు నిమిషాలు ఆలస్యం!

ఎందుకు జరిగింది?

ఆలోచించినా, జవాబు దొరకలేదు నర్మదకి.

తన రూమ్‌లోకి వెళ్ళగానే నీరసంగా కుర్చీలో కూర్చున్నాడు జగ్గయ్య. రాత్రంతా నిద్రలేదన్న విషయాన్ని సూచిస్తూ, అతనికళ్ళు ఎర్రగా వున్నాయి.

కిటికిలోనుంచి బయటికి చూసాడు.

అంతా నిర్మానుష్యం—ఆ చుట్టుపక్కలి ప్రాంతమంతా.

ఆ బట్టలమిల్లు తప్ప, ఆ ఊరి చివరి పొలిమేరల్లో చిన్న గుడిసెకూడా లేదు.

కావాలనే వూరికి దూరంగావున్న ఆ ప్రాంతంలో మిల్లు స్థాపించాడు జగ్గయ్య.

అతను బట్టలమిల్లు స్థాపించి, మూడున్నరఏళ్లు కావసుంది. డెస్క్‌వర్క్‌కి పదిమంది వుద్యోగులుండగా, రెండొందలమందికి పైగా కార్మికులు జగ్గయ్యమీద ఆధార పడివున్నారు.

జగ్గయ్య తన క్రింద పనిచేసేవాళ్ళని బాగానే చూస్తుం టాడు.

వీలైనంతవరకు గొడవలకి దూరంగా వుండాలనేదే అతని సిద్ధాంతం.

జగ్గయ్యకి ఎవరైనా వున్నారో లేదో అక్కడ పనిచేసే వాళ్ళల్లో ఏ ఒక్కరికి తెలియదు

"అబ్బా!" అనుకున్నాడు జగ్గయ్య.

తీవ్రంగా ఆలోచిస్తుంటే, తల బద్దలైపోతున్నట్లుగా వుందతనికి

తెల్లని జేబురుమాలుతో ముందుగా, పట్టిన చెమటలు తుడుచుకున్నాడు. వ్రేళ్ళతో కణతలు నొక్కుకున్నాడు.

సరిగ్గా ఆ సమయంలో లోపలికి అడుగుపెట్టింది ఇరవై రెండేళ్ళ నర్మద.

"ఎనీ డిక్టేషన్స్ సర్?" టేబిల్‌మీదకి వంగిందామె.

ఇంకోరోజైతే చెదిరిపోయిన కళ్ళతో మరింత కసిగా చూసేవాడు జగ్గయ్య. ఏదో జోక్ కట్ చేసేవాడు. ఆ అందాల్లోని ఆనందాన్ని వృథాపర్చేవాడుకాదు. చిలిపిపని చెయ్యకుండా వూరుకుండేవికావు అతని చేతివ్రేళ్ళు.

"యస్!" నర్మద అందచందాల్ని ఆ రోజు ఏమాత్రం పట్టించుకోకుండా అన్నాడు జగ్గయ్య. "మెస్సర్స్ విక్రమ్ క్లాత్‌కంపెనీకి లెటర్ వ్రాయాలి. మనవద్దనున్న సరుకు అమ్మకానికి సిద్ధంగా వుందని" చెప్పాడు.

జగ్గయ్య బట్టలమిల్లులో తయారైన వస్త్రాలని విక్రమ్

క్లాత్ మర్చంట్స్ విక్రయిస్తారు.

గొంతు సవరించుకొని, లెటర్ డిక్టేట్ చెయ్యటం ప్రారంభించాడు జగ్గయ్య—మొత్తం పదకొండు లక్షలు ఖరీదు చేసే వస్త్రాలు తమ గోడౌన్‌లో వున్నాయని ఆ సరుకుని ఏ తారీఖులో పంపించమంటారో తెలియజేయమని, దానితోబాటే ఎడ్వాన్స్‌గా అయిదులక్షల డి. డి. పంపించమని.

మౌనంగా అంతా షార్ట్‌హేండ్‌లో నోట్ చేసుకొంది నర్మద.

"వెంటనే టైప్‌చేసి తీసుకురా! ఇవ్వాళ పోస్టులో వెళ్ళిపోవాలి ఈ వుత్తరం బొంబేకి" చెప్పాడు జగ్గయ్య నర్మదతో.

వెళ్ళిపోయింది నర్మద.

వెళ్తుంటే అందంగా వూగిన ఆమె నడుముకేసి క్షణకాలం చూసాడు జగ్గయ్య. అతని పెదవులు విచ్చుకున్నాయి అప్రయత్నంగానే.

టెలిఫోన్ శబ్దం చేసింది.

జగ్గయ్య యధాలాపంగా రిసీవర్ తీసి, "హలో!" అన్నాడు.

అవతలినుండి ఏమీ వినబడలేదు క్షణకాలం! నిశ్శబ్దం!! ఆ తర్వాత చిన్నగా నవ్వు వినబడింది.

అరక్షణపు కాలంలోనే ఆ చిర్నవ్వు వికటాట్టహాసంగా మారింది.

"జ....గ్గ....య్యా!" ఒక్కొక్క అక్షరం వత్తి పలకబడింది.

ఉలిక్కిపడ్డాడు జగ్గయ్య.

"నాకు చాలా సర్దాగా వుంది, ఆనందంగా వుంది!

ఎందుకో తెలుసా? చెప్పనా - చెప్పెయ్యనా?? బహుశా నీకు తెలుసనుకుంటున్నా" ఆ గొంతులో, ఆ నవ్వులో కవ్వింపు వుంది.

"హూ ఆర్ యూ డర్టీరాస్కెల్! పిచ్చాసుపత్రినుంచి ఇప్పుడే తప్పించుకొచ్చావా — నాతో వేళాకోళమాడుతున్నావు?" కోపంగా అరిచాడు జగయ్య.

"నీతో వేళాకోళం ఆడటానికి, చెమ్మచెక్కలాట ఆడుకోవటానికి నాకట్టే సమయంలేదు.

"ఎందుకు ఫోన్ చేసానో చెబుతున్నాను విను. నీ గుండెల్లో ధైర్యాన్ని నింపుకో — రాబోయే పరిణామాన్ని తట్టుకొనేందుకు."

తెలియని భయంతో జగ్గయ్య గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

అతను చెప్పబోతుంది ఏమిటి?

"ఇప్పుడు సరిగ్గా పదీ నలభై అయిదు నిమిషాలు! ఎప్పుడైతే కాలం పదకొండు నలభై మూడో క్షణంలోకి అడుగుపెడుతుందో....ఆ క్షణమే....నీకు....సారీ, మీ అందరికి ఆఖరిక్షణంగా మారబోతుంది.

పవర్‌ఫుల్ టైంబాంబ్స్ మీ అందరి ప్రాణాలు హరించటానికి సిద్ధంగా వున్నాయి. ఎక్కడో తెలుసా?

మరెక్కడో కాదు!

నీ గదిలోని ఐరన్‌సేఫ్‌లోనే వుండివుండొచ్చు. ఆ రాజహంస నడకపిల్ల దాని హేండ్‌బ్యాగ్‌లో వుండొచ్చు.

ఏ కార్మికుడి భోజనపు క్యారియర్‌లోనో ఏ యంత్రపు ముళ్ళమాటునో....నీ బట్టల గుట్టల అడుగునో....ప్చ్, చెప్పలేం!"

అదిరిపడ్డాడు జగయ్య. "టైంబాంబ్స్—తన మిల్లులో"

ఆ తర్వాత వూహించుకోవటానికి అతనికెందుకో భయ మేసింది.

తన భయాన్ని దాచేసుకోవటానికి ప్రయత్నిస్తూ, అన్నాడు జగ్గయ్య. "ఇవాళ ఏప్రిల్ ఫస్టు కాదు!"

అవతలివైపునుండి తెరలు తెరలుగా నవ్వు విన్పించింది. "అమాయకుడా.... నేనిందాకే చెప్పాను నాకు వేళాకోళాలంటే చాలా అసహ్యమని. నువ్వు నమ్మకపోతే అది నీ ఖర్మ!

నేనింత దృఢంగా ఎలా చెప్పగలిగానో తెలుసా? ఈ తెల్లవారు ఝామున నీ మిల్లులో ఆ బాంబులు అమర్చింది మేమే కాబట్టి.

అప్పుడే మరో మూడు నిమిషాలు గడచిపోయాయి.

ఇంకా యాభై అయిదు నిమిషాలే!

చాలా థ్రిల్లింగ్గా, గుండెదడగా వుంటుంది కదూ?

ఉండదూ మరి? దగ్గర దగ్గర ఇరవై లక్షల పైగా ఖరీదు చేసే నీ మిల్లు! పాపం, నీ అదృష్టం ఇవ్వాల్టితో ఆఖరు!

పదకొండుగంటల నలభై మూడో క్షణాన టైంబాంబ్స్ తమ పని తాము చేస్తాయి!

ఆకాశం గర్జించినట్లుగా, పిడుగులు కురిసినట్లుగా గుండెలు ఆగిపోయేంతటి విస్ఫోటనంతో బ్రద్దలవుతాయి!

ఎర్రటి అనలజ్వాలలు, అగ్నికీలలు అంగుళం అంగుళం నీ మిల్లుని దహించేస్తాయి నల్లటి బూడిదమాత్రమే మిగులుతుంది!

రెండొందలమంది శరీరాలు బాంబు ప్రేలుడికి తునాతునకలై హాహాకారాలు చేస్తూ, ఆఖరి అరుపులు అరుస్తూ, నికృష్టంగా చస్తారు!"

అతను చెబుతుంటే జగ్గయ్య కళ్ళముందు ఆ దృశ్యం

మెదు ల్తుంది.

కనుబొమలు ముడిపడ్డాయి.

"ఎందుకు....ఎందుకు రాక్షసుడా?! మిల్లును ప్రేల్చివేసి నువ్వు కట్టుకొనే పుణ్యం ఏమిటి? నీకు కలిగే ప్రయోజనం ఏమిటి?" వణుకుతోనో, భయంతోనో జగ్గయ్య స్వరం కంపిస్తుంది. "నీ కెంత డబ్బుకావాలో చెప్పు—ఆ బాంబుల విషయం మర్చిపోయి మామూలుగా కావటానికి."

జగ్గయ్య మాటలకి మరోమారు నవ్వాడా వ్యక్తి. "మూర్ఖుడివని నిరూపించుకొన్నావు జగ్గయ్యా! ఆఫ్టరాల్, నోట్లకట్టల కోసం ప్రాణాలు తీసే కిరాతకుడ్ని కాదు నేను. అదీ నీ లక్షణం. ఎన్ని మోసాలు, పాపాలు చేసి, ఈ స్థానానికి ఎదిగావో మర్చిపోయావా?

ఎంతమంది తలలపై చేతులుపెట్టి వాళ్ళ జీవితాల్ని అట్టడుగు అగాధాల్లోకి త్రోసివేసావ్! నీ గుండెల మీద చెయ్యివేసుకొని చెప్పు—ఏ ఒక్కరికి అన్యాయం చేయ కుండా, కేవలం నీ స్వయంకృషితో ఈ వున్నత శిఖరానికి ఎదిగిపోయానని.....

నువ్వు చెప్పలేవు—నాకు తెలుసా విషయం" ఆ వ్యక్తి ఆవేశంగా మాట్లాడటంవల్ల కలిగిన అలుపుని తీర్చుకోవడాని కన్నట్లుగా ఒక్క క్షణం ఆపాడు.

ఆ వ్యక్తి మాటల్లో ఏ మాత్రం అసత్యం లేదు!

ఎంతమంది దగ్గరో ఉద్యోగాలుచేసి, రకరకాల తిర కాసుల వ్యవహారాలు నడిపి, చివరికి స్వంతంగా వ్యాపారం పెట్టుకోగలిగాడు జగ్గయ్య.

జగ్గయ్య గొంతు ఈసారి పెగలలేదు.

"నే నా వ్యక్తి' కుటుంబానికి చెందినవాడ్ని. నీ అక్ర

మార్జనతో మా స్థితి గతితప్పి మమ్మల్ని దుస్థితిలోకి తీసు కొచ్చింది. అందుకే... మాకు నువ్వు చేసిన ద్రోహానికి ప్రతీకారం తీర్చుకోవడానికి నీ మిల్లులో టైంబాంబ్స్ అమర్చాను.

అయితే నీకు ముందుగా ఈ విషయం ఎందుకు తెలియ జేసానా అని నీకు అనుమానం రావచ్చు.

నా కెందుకో కొంచెం జాలివేసింది.

ముందుగానే నీ మృత్యువుకి ముహూర్తాన్ని ప్రకటించి, నీలో చెలరేగే అలజడి చూడాలనిపించింది.

తప్పించుకోవడానికి మీరుపడే యాతనలు .... ఓహ్! అద్భుతం.

నగరానికి దూరంగా వున్న మిల్లు ...నీ మిల్లులోని వుద్యోగులు తప్ప మరోప్రాణి లేని నిర్మానుష్యప్రాంతం. మృత్యు నృత్యానికి అనువయిన రంగస్థలం!

నగరానికి ఏడుమైళ్ళ దూరంలో వుంది నీ మిల్లు.

నువ్వు నగరం చేరుకోవాలంటే నీ కారులో ఇరవయి మూడు నిమిషాలు ప్రయాణించాలి. పాతకారుకదూ నీది—

ఎందుకులే నీకదంతా గుర్తు చెయ్యటం?

ఇంకొక్క యాభై నిమిషాలు!

ప్రయత్నించండి తప్పించుకోవటానికి.

టైంబాంబ్స్ ప్రేలటంలో ఒక్క సెకను కూడా ఆలస్యం జరగదు.

మృత్యువు మీ బ్రతుకులతో దాగుడుమూతలు ఆడు కోవటం చాలా క్షణాల క్రితమే ప్రారంభమైంది.

నీ మిల్లులో ఏ మారుమూల టైంబాంబ్స్ పెట్టబడి వున్నాయో అన్వేషించు!

అదృష్టం బాగుంటే వాటిని గడువుకాలానికి ముందే

వెలికితీసి, నీ మిల్లుని రక్షించుకో!

ఒకవేళ ఆ ప్రయత్నంలోనే టైంబాంబ్స్ కనబడక పోతే, రేపు అన్ని దినపత్రికల్లో బ్లాక్‌బార్డర్‌తో ఒకే ఒక్క వార్త వస్తుంది—'జగ్గయ్య బట్టల మిల్లులో బాంబు ప్రేలుడు! రెండొందలమందికి పైగా దుర్మరణం ....' వంకరగా నవ్వాడు అవతలి వ్యక్తి.

జగ్గయ్య నిశ్చేష్టుడై పోయాడు. వేయి బాంబర్ విమానాలు దారుణంగా రొద చేస్తున్నాయి అతడి చెవుల్లో.

"ఆఁ అన్నట్లు మరోమాట! ఎక్స్‌ప్లోజివ్ ఎక్స్‌పర్ట్‌ని ఫోన్‌ద్వారా పిలిపించి, టైంబాంబ్స్ వెదికించటానికి ప్రయత్నిస్తావేమో?

నేను ఫోన్ పెట్టేసిన అరక్షణంలోనే నీ టెలిఫోన్ వైర్స్ కట్ చెయ్యబడతాయి.

నీ మిల్లు నుండి ఏ ఫోను మ్రోగదు.

నువ్వు నీ కారులో నగరానికి వెళ్ళి, వాళ్ళని బ్రతిమలాడి తీసుకొచ్చేసరికల్లా....నీ మిల్లు!....

ఐ పిటీ యూ!

తరుముకొచ్చే ప్రమాదం....ట్రై యువర్ బెటర్‌లక్."

ఫోన్ డిస్కనెక్టు చేయబడింది.

2

కొద్దిక్షణాలవరకూ తేరుకోలేకపోయాడు జగ్గయ్య.

ఆ వ్యక్తి చెప్పిన చివరి మాటలు అతని చెవుల్లో ఢంకా దెబ్బల్లా మ్రోగాయి.

ఫోన్ డయల్ చేసాడు.

లాభం లేకపోయింది.

లైన్ కట్టయ్యింది.

బయటి ప్రపంచంతో కమ్యూనికేషన్స్ తెగిపోయాయి

ఆ మిల్లుకి.

జగ్గయ్య తల పట్టుకుని కూర్చుండిపోయాడు.

అతనికేం చెయ్యాలో పాలుబోలేదు చాలాసేపటివరకూ.

నిమిషాలు పరుగెడుతున్నాయి.

జగ్గయ్య ఆలస్యం చేస్తున్నకొద్దీ ప్రమాదం చేరువ అవుతుంది.

ఆ వ్యక్తి ఎవరు?

ఎవరతను??

తెలియలేదు జగ్గయ్యకి.

పదకొండు గంటల ఆరో నిమిషం....

ఆ తర్వాత ముప్పైఏడు నిమిషాలే....

తన గది నుండి బయటికొచ్చాడు జగ్గయ్య. అతనిక వుపేక్షించదలచుకోలేదు.

"తరుముకొస్తున్న ప్రమాదం నుండి వీలయినంత త్వరగా దూరంగా పారిపోవాలి!" దృఢనిశ్చయాని కొచ్చాడు జగ్గయ్య.

"బాస్-మీకీ కవర్ వచ్చింది" పొడుగాటి, పల్చటి ఎరుపురంగు కవర్ జగ్గయ్య చేతికిస్తూ చెప్పింది నర్మద.

ఆ కవర్ విప్పగానే జగ్గయ్య మొహం తెల్లగా పాలిపోయింది, శరీరంలో రక్తమంతా తోడివెయ్యబడ్డట్టుగా.

అందులో అతి తక్కువ మాటలు....

"ఉపేక్షిస్తున్నావు....ప్రమాదం తరుముకొస్తూంది.... నీ మిల్లులో మేం పెట్టిన టైంబాంబ్స్ ప్రేలటానికి ఎంతో సేపు లేదు సమయం. పునాదులు కూడా మిగలకుండా ధ్వంసం కాబోతుంది."

"ఎవరిచ్చారిది?" అడిగాడు జగ్గయ్య అదిరే పెదవులతో.

"ఎవరో గెడ్డం వ్యక్తి మన వాచ్‌మన్ రాజ్యానికి

యిచ్చాడట. అతను తీసుకొచ్చి నాకిచ్చాడు. మీ మొహం అలా పాలిపోయిందే! ఏదయినా చెడ్డ వార్తా?" జగ్గయ్య మొహాన్ని పట్టి పట్టి చూస్తూ అడిగింది నర్మద.

"అవును!" నర్మద కిచ్చాడు తన చేతిలోని కాగితాన్ని.

"గుడ్ గాడ్!" చిన్నగా అరిచింది నర్మద ఆ వుత్తరాన్ని చదవగానే.

"నా కింతకుమునుపే ఫోన్ కాల్ వచ్చింది. మన మిల్లులో టైంబాంబ్స్ పెట్టబడి వున్నాయని, ముప్ఫయి అయిదు నిముషాల్లో ప్రేలబోతున్నాయని. మనం ప్రస్తుతం ప్రమాదంలో పయనిస్తున్నాం" జగ్గయ్య గొంతు గంభీరంగా వుంది.

ఆ హాల్లో వున్న గుమాస్తాలు అదిరిపడ్డారు జగ్గయ్య మాటలకి.

"ఇప్పుడెలా తప్పించుకోవడం?" అక్కడున్న అందరి కంఠాలు ఒకే ప్రశ్నని అడిగాయి.

"ఎక్స్‌ప్లోజివ్స్ డిపార్టుమెంట్‌కి ఫోన్ చేసి వాళ్ళని సాయమడుగుదా మనుకుంటే లైన్ కట్టయిపోయింది.

మనం వెదకటానికి ప్రయత్నిస్తే, సమయం మించిపోవచ్చు అప్పుడు మన శవాలు తప్ప మరేమీ మిగలవు.

ఇది వుత్త బెదిరింపు కాదని నిజమని నా మనసెందుకో చెబుతూంది" చెప్పాడు జగ్గయ్య.

"ఎట్లా బాస్?" నర్మద గొంతులో అప్పుడే ఏడుపు జీర దూసుకొచ్చేసింది.

"ప్రమాదం తరుముకొస్తూంది....! ఎక్కడి పనులు అక్కడే వెంటనే ఆపెయ్యండి!

గెట్ అవుటాఫ్ దిస్ హెల్ స్ట్రెయిట్! త్వరగా తప్పించుకుని పారిపొండి.

ఈ చుట్టు ప్రక్కల ఛాయల్లో కూడా మనం వుండ కూడదు.

ఆ టైంబాంబ్స్ ఎంత శక్తివంతమైనవో మనకి సరిగా తెలియదు.

ఆ బాంబ్స్ ఎంతమేరకు ప్రదేశాన్ని నాశనం చెయ్య గలవో మనం చెప్పలేము.

అందుకే గెట్ అవుటాఫ్ది హెల్!" అని అరిచినట్లుగా అన్నాడు జగ్గయ్య.

మరుక్షణంలో మిల్లులో సైరన్ మ్రోగింది - ప్రమాదాన్ని సూచిస్తూ.

ఎక్కడి పనులక్కడ ఆగిపోయాయి.

కల్లోలం అలజడి చెలరేగింది.

అందరికి తెలిసిపోయింది బాంబు బెదిరింపు గురించి.

ప్రాణభయంతో అందరి గుండెలు గుబగుబలాడాయి.

సరియైన సమయానికే బాంబ్స్ ప్రేలతాయని నమ్మక మేమిటి?

ముందుగానే ప్రేలితే....?

ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం అరక్షణంకూడా ఆలస్యం చెయ్యలేదు అక్కడివాళ్ళు.

తోసుకొంటూ. త్రొక్కుకుంటూ మిల్లు బయటికి పరుగులు తీసారు-కొంతమంది చొక్కాలు కూడా తొడుక్కో కుండా. ప్రతి గదికి తాళాలు వేసే వ్యవధి లేదు.

కొన్నింటికి మాత్రమే తాళాలువేసి బయటి కొచ్చేసాడు జగ్గయ్య.

అతి ముఖ్యం అనుకొన్న కాగితాలని మాత్రం తనతో తెచ్చుకొన్నాడతను.

కారులో నర్మదని, మరో ఇద్దరు గుమాస్తాలని ఎక్కించుకొని బయల్దేరాడు జగ్గయ్య.

కార్మికులు పరుగులు తీస్తున్నారు-ప్రమాదం నుండి దూరంగా పారిపోతూ.

పదకొండు గంటల ఇరవై ఆరో నిమిషానికి ఆ మిల్లు చుట్టుప్రక్కల ఒక్క పిట్ట కూడా లేదు.

సరిగ్గా అప్పుడొచ్చి ఆగిందొక వ్యాన్-ఆ మిల్లుముందు.

3

పగలబడి నవ్వాడు రాబర్ట్.

అతనితోబాటుగా ఆ వ్యాన్‌లో నుంచి దిగిన మరో ఆరుగురికి కూడా నవ్వాగలేదు.

"పిచ్చి వెధవలు! ప్రాణాలంటే ఎంత తీపో!" నవ్వటం పూర్తిచేసి అన్నాడు రాబర్ట్.

"మరే.... మరే! టైంబాంబ్స్ పెట్టాం....అవి ప్రేల బోతున్నాయి అని ఓ ఫోన్‌కాల్ కొట్టేసరికి పరుగు పరుగు!" తల్చుకొంటుంటే విపరీతమైన నవ్వొస్తుంది పద్మనాభానికి.

"మన పథకం నూటికి నూరుపాళ్ళు ఫలించింది" చెప్పాడు క్రాంతికుమార్ సిగరెట్ వెలిగించుకుంటూ.

ఆ ఏడుగురికి మరోమారు నవ్వు ముంచుకొచ్చింది.

నవ్వేసారందరూ.

"ఇడియెట్స్! ముందా నవ్వు ఆపండి" వాళ్ళ వెనక నుండి వినబడిందో కరుకుగొంతు.

అందరూ అదురుపాటుతో బిగుసుకుపోయారు

శిలావిగ్రహాలా నిలబడ్డారు.

డ్రయివింగ్ సీట్ లోనుంచి దిగిన పైడితల్లి వాళ్ళని కోపంగా చూసాడు.

పైడితల్లి అయిదున్నర అడుగులకన్నా ఎక్కువ ఎత్తు వుండడు. గోధుమరంగు శరీరం. గూనితో వంగిపోయిన నడుముతో చాలా వికృతంగా కనిపిస్తుంటాడు.

చిరునవ్వు అరుదుగా మాత్రమే అతని పెదవులపై తారట్లాడుతుంటుంది.

ఆ ఏడుగురికి ఒక విధంగా పైడితల్లి నాయకుడని చెప్పుకోవచ్చు.

"వెధవ మొహాలేసుకొని నవ్వేవాళ్ళంటే నాకు పరమ చిరాకు!" క్రోధాన్నంతా కళ్ళల్లో ప్రదర్శిస్తూ చెప్పాడు పైడితల్లి. "చేసేపనిపట్ల సీరియస్‌నెస్ వుండాలి తప్ప పూలిష్‌గా ప్రవర్తించగూడదు. మనమంతా ఆలోచించి ఒక చక్కటి పథకాన్ని తయారు చేసాం.

ఆ పథకం ప్రకారమే జగ్గయ్యని ఫాలో అయ్యాం! ఈనాటి డబ్బున్నవాళ్ళందరూ ఒకానొకప్పుడు ఎవరో ఒకరి నెత్తిమీద చేతులు పెట్టినవాళ్ళే! అదే ట్రిక్‌ని వుపయోగించి. జగ్గయ్యకి పాతశత్రువుగా ఫోన్ చేసాం.

టైమ్‌బాంబ్స్ ప్రేలబోతున్నాయని కాకమ్మ కథలు చెప్పి బెదరగొట్టాం! టెలిఫోన్ లైన్ కట్ చేసాం.

వాళ్ళనీ ప్రాంతం నుండి దిగ్విజయంగా వాళ్ళంతట వాళ్ళే పారిపోయేలా చేసాం. అవునా?"

అందరికేసి చూసాడు పైడితల్లి.

అవునన్నట్లుగా తలలూపా రందరూ.

"ఇప్పుడు చెయ్యాల్సింది మనం నవ్వటం కాదు! టైంబాంబ్స్ పెట్టలేదన్న సంగతి మనకి తెలిసినంతమాత్రాన నవ్వాల్సిన పనిలేదు ముగింపుగా మన పథకానికి "ఫినిషింగ్ టచ్" ఇవ్వటం.

ఈ మిల్లు ఆఫీసులో కనీసం రోజూనిల్వ లక్షరూపాయ

లకి తక్కువ వుండదని విన్నాను.

ప్రాణభయంతో పారిపోయినవాళ్ళు డబ్బు, బట్టలు యిలాంటివేమీ పట్టించుకోరు. అలాగే జరిగుంటుందని ఆశిద్దాం! ఒకవేళ ధనం దొరక్కపోతే, తయారయిపోయిన వస్త్రాలని, యంత్రాల్ని దోచుకొని, వ్యాన్‌లోకి ఎక్కించటానికి ప్రయత్నించండి!'' చెప్పాడు పైడితల్లి.

"ఓ. కే. బాస్!'' సంయుక్తంగా చెప్పారందరూ.

"దట్స్ గుడ్!'' నవ్వకుండానే అన్నాడు పైడితల్లి.

"మన ఎనిమిదిమంది మిల్లులో ఎనిమిది దిక్కుల్లో వెదుకుదాం. దొరికినంతా దోచెయ్యండి.

వీలైనంతత్వరగా పనిపూర్తిచెయ్యటంఅందరికిమంచిది!

ఆ మరుక్షణమే మనమీ నగరం పొలిమేరలు దాటేద్దాం! హరియప్ మైడియర్ బోయ్స్!''

పైడితల్లిమాట పూర్తికాకముందే. మిగిలిన ఏడుగురు మిల్లు మెయిన్‌గేట్‌కున్న తాళాల్ని పగులగొట్టారు.

తలుపులు తెరుచుకున్నాయి.

లోపలికి వెళ్ళారందరూ.

చకచకా తమ పని కొనసాగించ సాగారు.

ఆ ఎనిమిదిమంది చాలా పేరున్న దొంగల ముఠా!

సరిగ్గా పదకొండు గంటల పలభై మూడో నిముషం.... సూర్యుడు ఆకాశంలో మండిపోతున్నాడు.

వేడిగాలి హఠాత్తుగా వీచింది.

భూకంపం వచ్చినట్లుగా దద్దరిల్లిందా ప్రాంతం.

కొండ చరియల్లోకి బరువైన బండరాళ్ళు జారిపడ్డట్లు చప్పుడు....

బట్టలమిల్లు మారుమూలల్లో అంతవరకూ తలదాచుకున్న టైంబాంబ్స్ భీకరమైన శబ్దం చేస్తూ, ప్రళయాన్ని

సృష్టించాయి.

ఏకరం స్థలంలో స్థాపించబడ్డ ఆ మిల్లు పూర్తిగా నాశన మైంది. జ్వాలలు ఆకాశాన్ని తాకసాగాయి.

నల్లని దట్టమైన పొగ క్రమ్మేసిందా ప్రాంతాన్ని.

4

ఆ మరుసటిరోజు పుదయాన్నే అన్ని తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో వచ్చిందా ప్రత్యేక వార్త

"జగ్గయ్య బట్టలమిల్లుని తరుముకొచ్చిన ప్రమాదం!

మృత్యువు దాగుడుమూతలనుండి విచిత్రంగా తప్పుకొన్న వైనం."

ఆ మెయిన్ హెడ్డింగేకాక, సబ్-హెడ్డింగ్స్ చాలా పున్నాయి.

"పదిలక్షల మిల్లు, పదకొండు లక్షల వస్త్రాలు అగ్నికి నైవేద్యం"

"ఆస్తి నష్టం జరిగినా, ప్రాణనష్టం జరగనందుకు సంతోషిస్తున్నాను—యజమాని జగ్గయ్య"

"మిల్లు ప్రళయంలో తునాతునకలైన ఆ ఎనిమిది శవాలు పైడితల్లి దొంగల ముఠావా?"

"మిల్లు ముందు దొరికిన వ్యాన్."

"టైంబాంబ్స్ పెట్టి, జగ్గయ్యని బెదిరించిన పైడితల్లి అండ్ కో తాము త్రవ్విన గోతిలో తామే ..."

ప్రజలందరూ విపరీతమైన ఆసక్తితో చదివారా వార్తని.

—సిగరెట్ వెలిగించుకున్నాడు జగ్గయ్య. అతని గడ్డం మాసిపోయి పుంది. కళ్ళు శూన్యాన్ని పరికిస్తున్నట్లుగా పున్నాయి. అప్పటికి అతని మిల్లు దగ్ధమై సరిగ్గా నెలా పది హేను రోజులు.

ఓ తెల్లకాగితం తీసుకుని, లెక్కలు వెయ్యసాగాడు

జగ్గయ్య.

"బట్టలమిల్లు ఖరీదు... పదిన్నర లక్షలు (యంత్రాలతో కలిపి). దగ్ధమయిన వస్త్రాల విలువ—పదకొండు లక్షలు"

అంకె వేస్తుంటే జగ్గయ్య చెయ్యి ఎందుకో వణికింది.

అసల్లే బట్టలమిల్లు నష్టంలో నడుస్తుందని చాలా రోజుల్నుంచి బాధపడుతున్నాడు జగ్గయ్య. డబ్బు అవసరంతో కొట్టుమిట్టాడుతున్నాడు.

అదృష్టం అవకాశాన్ని వెంటబెట్టుకుని వచ్చింది!

ఆ మిల్లు, వస్త్రాలు ఇన్స్యూర్ చెయ్యబడ్డాయి.

మధ్యలో ఖర్చులు, కమీషన్ పోనూ ఇరవై ఒక్క లక్షలు జగ్గయ్య చేతికొచ్చాయి త్వరగా—ఆ దొంగల బెదిరింపు వుత్తరం జతపర్చబడటంతో.

ఆ కాగితంపై ఇరవై ఒక్క లక్షలు వేసాడు జగ్గయ్య.

టైంబాంబ్స్ ప్రేలటానికి ముందు రాత్రే పదిలక్షల ఖరీదుచేసే వస్త్రాలని గోడౌన్సునుంచి తప్పించేసి, నకిలీ సరుకు వుంచేసాడు.

అంటే పది లక్షలు లాభం ప్రస్తుతానికి!

హుషారుగా విజిల్ వేసాడు జగ్గయ్య.

దానిక్రింద ఓ వాక్యం వ్రాసాడతను. ఆ పదిలక్షల లాభంలోనుంచి లక్ష రూపాయలు నష్టం తీసేశాడు.

ఆ లక్ష—ఎనిమిది టైంబాంబ్స్ ఖరీదు!

"ఈ డబ్బుతో కొత్త వ్యాపారం మొదలుపెట్టాలి!" చెప్పుకున్నాడు.

సిగరెట్ లైటర్ సాయంతో మరోక్షణం తర్వాత ఆ కాగితాన్ని అంటించాడు జగ్గయ్య.

ఆ కాగితాన్ని దహించేస్తున్న జ్వాల నీలిరంగులోకి తిరిగింది. □

బ్లాషిప్ట్

సుంకరి రాంప్రసాద్

వుమెన్స్ కాలేజ్ మెయిన్ గేటులోనుండి తన ఫ్రెండ్స్‌తో కబుర్లు చెప్పుకుంటూ వస్తుంది పద్మ. సుమారు పద్దెనిమిది సంవత్సరాల వయసుంటుంది. పచ్చని ఛాయ. ఒక్కసారి చూస్తే మళ్ళీ చూడాలనిపించే అందం ఆమెది. బి. యస్సీ

సెకెండ్ ఇయర్ చదువుతుంది.

"గుడ్ ఈవినింగ్ మేడమ్!"

అన్నమాటలు వినిపించి ఒక్కసారి ప్రక్కకు చూపింది పద్మ. ఎదురుగా నవ్వుతూ విష్ చేస్తున్న తమ మేనేజర్ శివకుమార్.

"అమ్మగారు మీ కోసం ఎదురుచూస్తున్నారు మేడం. మిమ్మల్ని ఇంటిదగ్గర దింపేసి, మళ్ళీ నేను కారు తీసుకొని అన్నయ్యగారి దగ్గరకు వెళ్లాలి."

పార్క్ చేసివున్న వైట్ అంబాసిడర్‌వైపు అడుగులు వేస్తూ అన్నాడు శివకుమార్.

ఫ్రెండ్స్‌తో చెప్పి, శివకుమార్ వెనుకే నడిచింది పద్మ. బ్యాక్ డోరు తెరచి వినయంగా పట్టుకొని, పద్మ కూర్చు న్నాక డోర్ మూసి వచ్చి, కారు స్టార్ట్ చేశాడు శివ కుమార్.

కారు మెల్లిగా కదిలింది. ఓ చేతో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూ, డాష్ బోర్డ్‌లోని ఓ పేకెట్ తీసి వెనక్కు తిరిగి పద్మ కిస్తూ.

"అన్నయ్యగారు మీకు యివ్వమన్నారు మేడమ్." అన్నాడు వినయంగా.

పేకెట్ అందుకొని విప్పింది పద్మ.

లేత తామరాకుల మధ్య అరవిచ్చిన సంపెంగ పూలు. 'ఎంత తాజాగా ఉన్నాయని.' పద్మకు సంపెంగ పూలంటే ప్రాణం. ముఖ్యంగా మత్తెక్కించే వాటి వాసనంటే మరీ ఇష్టం.

దోసిలిలోకి ఆ పూలను తీసుకొని వాటి పరిమళాన్ని ఒక్కసారి ఆఘ్రాణించింది పద్మ.

అంతే!

ఏదో తెలియని మైకం ఆవరించుకోసాగింది. అలాగే సీటుమీద ఒరిగిపోయింది పద్మ.

తన కేమీ పట్టనట్లు నిర్వికారంగా డ్రైవ్ చేసుకుంటూ పోతున్నాడు శివకుమార్.

2

రాజు తన వాచీ వంక చూసుకున్నాడు అసహనంగా. 'ఏడు కావస్తూంది.' సాయంత్రమనగా రావాల్సిన మేనేజర్ ఇంతవరకూ రాలేదు.

'ఏడు ముప్పయికి తను జనతా ఎక్స్‌ప్రెస్‌లో విజయ వాడ వెళ్ళాలి.' కుర్చీలోంచి లేచి గదిలో విసుగ్గా పచార్లు చేయసాగాడు.

రాజు చేసేది బ్లూ ఫిల్ముల వ్యాపారం. అమ్మాయిల్ని తెప్పించి రహస్యంగా సెక్స్ సినిమాలు తీయిస్తాడు. వాటిని విజయవాడ, వైజాగ్. హైదరాబాద్‌లోని పార్టీస్‌కు సప్లయి చేస్తాడు. ఈ బ్లూ ఫిల్ములను షూట్ చేయటం కోసం భీమిలీకి పదిమైళ్ళ దూరంలో ఎర్రకొండల మధ్య చిన్న స్టూడియోలాంటిది ఒకటి ఏర్పాటు చేసాడు.

సాధారణంగా సానికొంపలనుండి తీసుకువచ్చిన పెయిడ్ ప్రాస్టిట్యూట్‌తోనే ఇలాంటి చిత్రాలను షూట్ చేస్తారు.

కాని. ఒక్కోసారి బలవంతంగా అమ్మాయిలను ఎత్తుకువస్తారు రాజు అనుచరులు. ఆ రోజు ఆ యూనిట్ లోని వారికి పండగే.

ముందు రాజు పడక గదికి పంపబడుతుంది ఆ అమ్మాయి తాను తృప్తిగా అనుభవించి, ఆ తర్వాత యూనిట్‌లోని వారికి ఆ అమ్మాయిని అప్పజెప్పుతాడు రాజు.

వారి కోరికలు తీర్చుకున్నాక ఆ అమ్మాయిని కొట్టి,

హింపించీ, తమ చిత్రాలలో నటింపజేస్తారు. రెండు మూడు చిత్రాల్లో ఉపయోగించుకున్నాక ఏ సానికొంపకో ఆ అమ్మాయిని అమ్మేస్తారు.

ఇదీ స్థూలంగా రాజుచేసే బిజినెస్.

నిన్ననే తన మేనేజర్ ఒక క్రొత్త కథ చెప్పాడు. చాలా బాగుంది. ఆ కథకు సరిపోయే ఓ అమ్మాయిని కూడా చూశాడట ఈరోజు ఆ అమ్మాయిని కిడ్నాప్ చేసే ఏర్పాట్లు చూస్తానన్నాడు.

చాలా బాగుంటుందిట ఫిగర్. ఈ వెధవ కాంప్ లేక పోతే తానే ముందు టేస్ట్ చేసేవాడు. ఏం చేస్తాం. బాడ్ లక్ ....!

అనుకుంటూ నిట్టూర్పు విడిచాడు రాజు.

"సారీ ...ఫర్ ది లేట్ సర్!"

"ఆ పిట్టనుపట్టి మనవాళ్ళతో స్టూడియోకు పంపించడంలో కాస్త ఆలస్యమయింది"

ఎప్పుడు వచ్చాడో ఏమో, గదిలోని సూట్ కేస్ చేతిలోకి తీసుకుంటూ 'సంజాయిషీ' యిస్తున్నట్లు నమ్రతగా అన్నాడు మేనేజర్.

"పిట్టను పట్టాడన్న' మాట వినగానే రాజు ముఖం వికసించింది.

"వెల్ డన్"

అంటూ మేనేజర్ భుజం తట్టాడు నవ్వుతూ.

కారు వంక నడుస్తూ వాచీవంక చూసాడు రాజు— ఏడూ పది.

'ఫర్వాలేదు యింకా యిరవై నిముషాలుంచి.' అనుకుంటూ మేనేర్జవెపు చూసాడు.

కారులో సూట్ కేస్ పెడుతున్నాడు మేనేజర్.

"నేను వచ్చేసరికి ఆ ఫిల్మ్ షూట్ చేసి ఉంచండి. వీలుంటే నేను విజయవాడ పార్టీస్‌ని నాతో పాటు తీసుకొని వస్తాను. ప్రింట్లువేసి రెడీగా వుంచితే, వాళ్ళకు 'షో' వేసి చూపించవచ్చు."

రాజు చెబుతున్న మాటలకు అన్నింటికీ మౌనంగా తల ఊపాడు మేనేజర్. వినయంగా చేతులు కట్టుకొని.

'పోనీ' అన్నాడు డ్రైవర్‌తో రాజు.

కారు కను మరుగయ్యేవరకూ అలాగే చూస్తూ నిల బడ్డాడు మేనేజర్.

3

భీమిలీ ఎర్ర కొండలమధ్యఉన్న ఆ కాటేజ్‌లో కూర్చు న్నారు రాజు, కృష్ణారావు, రమణమూర్తి, నాగేంద్ర. వీరు ముగ్గురూ రాజుతో విజయవాడనుండి వచ్చిన బిజినెస్ పార్టీస్. వీరు రాజుదగ్గరనుండి బ్లూ ఫిల్ములను కొని వాటిని వీడియో సెంటర్‌లకు అద్దె కిస్తుంటారు.

"మీరు ఎన్నో బ్లూ ఫిల్ములను చూసుంటారు. కాని నే నిప్పుడు చూపించబోయేలాంటిది మాత్రం మీ రెప్పుడూ చూసివుండరు."

గ్లాసులో విస్కీని పోస్తూ అన్నాడు రాజు.

"మనుషులతో మానేసి పూర్తిగా జంతువులతోనే తీసా రేమిటి ఈసారి?"

తను వేసిన మతక జోకుకు తానే పగలబడి నవ్వుతూ అన్నాడు రమణమూర్తి.

సోడా కార్క్ తీసి గ్లాసులోని విస్కీలో పోస్తూ అడ్డంగా తల వూపాడు రాజు.

నలుగురూ గ్లాసులు తీసుకున్నారు.

సముద్రపు గాలి వంటికి చల్లగా తగులుతుంది.

గొంతులోనుండి దిగుతున్న విస్కీ గుండెల్లో వెచ్చదనాన్ని నింపుతూంది. నర నరాల్లో ప్రాకుతున్న నిషా, మత్తుగా, గమ్మత్తుగా వుంది.

"మిష్టర్ రాజూ....మీరేదో చెబుతూ ఆపేసారు." చేతిలోని గ్లాసును స్టయిల్‌గా త్రిప్పుతూ అడిగాడు కృష్ణారావు.

గ్లాసులోని విస్కీని ఒక్కసారిగా గొంతులో పోసుకున్నాడు రాజు. ఎదురుగావున్న ప్లేటులోని వేయించిన జీడిపప్పు పలుకులు ఇన్ని నోట్లో వేసుకుంటూ చెప్పడం మొదలుపెట్టాడు.

"సాధారణంగా మనం బ్లూఫిల్మ్‌లను స్టార్టింగ్‌లోనే నేకెడ్‌గా చూపిస్తుంటాం. యింకా 'కాప్యులేషన్'నే ఎన్నో రకాలుగా చూపిస్తాం. అంతే తప్ప, 'సిట్యుయేషన్'కు ఇంపార్టెన్స్ యివ్వం. కాని ఈ ఫిల్మ్‌లో మాత్రం ఆ సన్నివేశంయొక్క ప్రాధాన్యత చూపించడం జరిగింది."

"ఇలా మాటలతో ఊరించడమేనా....చూపించడం ఏమైనావుందా?" తన గ్లాసులో కాస్త విస్కీని వంపుకుంటూ అన్నాడు నాగేంద్ర.

నవ్వుతూ నాగేంద్రవైపు చూసాడు రాజు.

బిజినెస్ పార్టీస్‌కు బ్లూఫిల్మ్‌లను చూపించబోయేముందు వారికి మందుపార్టీ యివ్వడం రాజుకి అలవాటు.

నిజానికది అలవాటుకాదు. ఓ రకం బిజినెస్ టాక్టిక్. తను చూపించబోయేవి నరాలను పురెక్కించే సెక్స్ చిత్రాలు. మరికాస్తా విస్కీ గొంతుదిగాక వాటిని చూపిస్తే, అవి మరింత 'కిక్'ని యిస్తాయి!

ఈ నిజాన్ని ఏనాడో తెలుసుకున్నాడు రాజు.

"సో లెటజ్ సీ దిస్ ఫిల్మ్ నౌ"

అంటూ లేచాడు రాజు. క్రొత్త చిత్రంయొక్క క్యాసెట్‌ను వీడియోలో ఇన్‌సర్ట్‌చేసి వచ్చి తన సీట్లో కూర్చున్నాడు.

"ఈ కథ మా మేనేజర్ కూర్చాడు. విచిత్రం ఏమి టంటే నేనూ ఇంతవరకూ ఈ ఫిల్మ్‌ని చూడలేదు. ఇదిగో ఇలా మీతోపాటు చూడటమే."

చిత్రం మొదలయింది.

నలుగురూ టి.వి. వైపు చూడసాగారు.

4

ఓ మినీబస్ దూసుకుంటూ వచ్చి ఎర్ర కొండలమధ్య ఆగింది. బిలబిలమంటూ ఓ పదిమంది అమ్మాయిలు, ఓ అరడజనుమంది అబ్బాయిలు దిగారు.

[దృశ్యం] షాట్ మారింది.

అబ్బాయిలు ఇద్దరు గిటార్ వాయిస్తున్నారు. మ్యూజిక్‌కు అనుగుణంగా స్టెప్స్ వేస్తున్నారు అమ్మాయిలు.

అమ్మాయిలు వేసుకున్నదుస్తులు వారి అవయవాలను ఏమీ దాచటంలేదు. మిగిలిన అబ్బాయిలు కూడా వారితో కలపి డాన్స్‌చేస్తూ వారిని కసిగా కౌగలించుకుంటున్నారు.

వారందరకూ దూరంగా ఓ పొదచాటున ఓ అమ్మాయి చదువుకుంటుంది. నిండుగా చీరకట్టుకొని బాపు బొమ్మలా వుంది. అయితే చేతిలోని పుస్తకం ఆమె మొహాన్ని కప్పేస్తుంది.

పాప్ మ్యూజిక్ తారాస్థాయిని చేరుకుంది. మ్యూజిక్‌కి తగ్గట్టు. అమ్మాయిలు ఊగుతున్నారు తమ అవయవాలను కదలిస్తూ.

ఒక్కసారి వారివైపు విసుగ్గా చూపింది ఆ బాపూబొమ్మ. చెంపలమీదికి జారిన ఒత్తైనముంగురులు, చట్టూవున్న

పొదలు ఆ మొహాన్ని కవర్ చేసాయి.

అక్కడినుండి లేచి, ప్రక్కనున్న ఎర్ర కొండలవైపు నడిచింది ఒంటరిగా.

ఓ ప్రక్క ఎత్తయిన ఎర్రకొండలు వాటిమధ్య పచ్చగా కొమ్మలు చాపుకున్న జీడిచెట్లు, సరుగుడు తోపులు. దూరంగా తెల్లని నురుగులు కక్కుతున్న నీలి సంద్రం.

వాటి అందాల్ని చూస్తూ, ఆ అమ్మాయి అలా ఒంటరిగా నడుస్తుంది. నడుస్తుంటే ఎత్తయిన పిరుదులపై నాట్యం చేస్తున్న వాలుజడ.

క్లోజప్‌లో ఆ పిరుదుల కదలికను చూపిస్తూ - తబలా సౌండ్‌ను ఫాస్ట్ చేసారు—

"ఇదేమిటి రాజుగారూ ...పచ్చి సోషల్ పిక్చర్‌లాగ తీసారు"

నిరుత్సాహంగా అన్నాడు నాగేంద్ర మధ్యలో.

మిగిలిన ఇద్దరూ ఒక్కసారి 'అవును ....ఏం....' అన్నట్లు రాజువైపు చూసి మళ్ళీ సినిమా చూడ్డంలో మునిగి పోయారు.

రాజుని పీడుస్తున్న సమస్య అదికాదు. అందులోవున్న అమ్మాయిలాంటి స్ట్రక్చర్‌ను ఎక్కడో చూసినట్లుంది. తనకు బాగా తెలిసినదే అనిపిస్తుంది కాని పోల్చలేక పోతు న్నాడు. ఓ ప్రక్క విస్కీ మత్తు ఇంకో ప్రక్క ఆ అమ్మాయి ముఖం చూపించకుండా శరీరాన్నే చూపిస్తు న్నాడు కెమెరామేన్. తిరిగి బ్లూ ఫిలింలోకి తల తిప్పాడు.

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్న ఆ అమ్మాయి ప్రక్క నున్న పొదలు కదిలేసరికి ఉలిక్కిపడి చూసింది.

ఓస్నగా నవ్వుతూ తనవైపే వస్తున్న నలుగురు యువకులు. ఇంతక్రితం ఆ అమ్మాయిలతో డాన్స్ చేసిన

వారు. నవ్వుతూ ఆమె దగ్గరకు వస్తున్నారు. వారి కళ్ళల్లో ఎగిసిపడుతున్నకోరిక. ఒక్కసారి భయంతో వణికిపోయింది ఆ అమ్మాయి. చేతిలోని పుస్తకం క్రిందకు జారిపోయింది.

పుస్తకాన్ని క్లోజ్-అప్‌లో చూపించారు.

'రన్... బేబీ....రన్' అన్న అక్షరాలు కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నాయి.

గిరుక్కునవెనక్కు తిరిగి పరుగెట్టసాగింది ఆ అమ్మాయి. వెనకే రేచుకుక్కల్లా ఆమెను వెంటాడుతూ ఆ నలుగురు యువకులూ.

ఆ ఎర్రమట్టి దిబ్బల్లో. జీడిచెట్లమధ్య. సరుగుడు తోపుల్లోనూ తీయబడ్డ ఆ ఛేజింగ్ అద్భుతంగావుంది.

పరుగెడుతున్న ఆమె కాలికి ఏదో తగలడంతో బోర్లా పడిపోయింది.

పిక్కల పైదాకా తొలగినచీర, పచ్చగా మెరుస్తున్న బలమైన తొడలు.

పడిపోవటంతో కొట్టుకుపోయిన మోచేతులను ఊదుకుంటూ పైకిలేస్తున్న ఆమె ఒక్కసారి 'కెవ్వున' అరిచింది.

ఆమె మీదకు వికటంగానవ్వుతూ వంగుతున్నారు ఆ నలుగురు అబ్బాయిలు. వణికిపోతూలేస్తున్న ఆమె మొహం మీదకు వంగాడొకడు ఆత్రంగా. ఠక్కున మొహం త్రిప్పుకుంది ఆమె. పెదవులు అందని అతడు ఆమె బుగ్గమీదే ముద్దు పెట్టాడు గాఢంగా.

అంతే!

ఆమె కొట్టిన చెంపదెబ్బకు వాడిగూబ అదరిపోయింది. ఒకడు ఆమె చీర కుచ్చిళ్లు లాగసాగాడు. చాచి వాడి గుండెలమీద తన్నింది ఆమె. వెనక్కుపడ్డాడు వాడు 'అబ్బా!' అంటూ.

కాని, అప్పటికే కుచ్చిళ్లువీడి వాడిచేతిలోకి వచ్చేసింది ఆమె చీర.

ఇంతలో అమాంతంగా ఆమెను వెనుకనుండి వాటేసు కున్నాడు ఒకడు. వాడిచేతులు ఆత్రంగా ఆమె జాకెట్టును తడుముతున్నాయి. వాడి పట్టునుండి విడిపించుకోవడానికి శత విధాలా ప్రయత్నిస్తుందామె. యింకొకడు లంగా బొందుకోసం వెదుకుతున్నాడు, ముందునుండి ఆమె నడుం పట్టుకుంటూ.

రెండు పులులమధ్య లేడిలా నిస్సహాయంగా ఆమె.

ఆ పెనుగులాటలో చిరిగి, పేలికలైన జాకెట్, హుక్స్ తెగిన బ్రా, ఆమె అందాలను పూర్తిగా బహిర్గతంచేసాయి. భయంతో. ఆయాసంతో నిండుగా, ఎగసి, ఎగిసి పడు తున్న ఆమె గుండెలు.

తెగిన బ్రా క్రిందనుండి ప్రాకుతున్న ఒకడి చేతిని గట్టిగా పళ్లతో కరచింది. అంతే! వాడు 'కెవ్వ్'మని కేక వేస్తూ పట్టు వదిలేసాడు. లంగాను లాగుతున్నవాడి నెత్తిన ఓ గుద్దు గుద్దింది ఆమె బలంగా. వాడూ బాధగా అరుస్తూ నడుంను వదిలేసాడు.

ఆమె మళ్ళీ పరుగెట్టసాగింది.

అలా అర్ధనగ్నంగా ఆమె పరుగెడుతుంటే దాగని ఆమె శరీరంలోని వంపులు మరింత పిచ్చెక్కిస్తున్నాయి.

మళ్ళీ స్టార్టయింది ఛేజింగ్.

5

ఆచ్ఛాదనలేని ఆమె గుండెవంక చూస్తూ గుటకలు మింగసాగాడు రాజు.

"కమాన్‌బాయ్స్ రిమూవ్ దట్ స్కర్ట్" రేస్ కోర్స్‌లో గుర్రాలకోసం అరుస్తున్నట్లు ఎగ్జయిట్‌మెంట్‌తో

షాట్ చేయసాగాడు కృష్ణారావు.

"మైగుడ్‌నెస్....హి రిమూవ్డ్ ఇట్"

నగ్నంగావున్న ఆమె తొడలను చూస్తూ పెదవులు తడుపుకున్నాడు నాగేంద్ర.

ఇప్పుడు ఆమె వంటిమీద నూలుపోగైనాలేదు. భోరు మని ఏడుస్తూ, నేలమీద బోర్లాపడిపోయింది. నగ్నంగా వున్న ఆమె వంటిమీద ప్రాకుతున్నాయి ఆ యువకుల వేళ్లు. అందినచోటల్లా ఆత్రంగా ముద్దులు పెట్టేస్తున్నారు. ఆమెను బలవంతంగా తమవైపు త్రిప్పారు.

ఆమె శరీరంలోని ఒక్కొక్క అంగాన్ని క్లోజప్‌లో చూపించారు.

పాదాల దగ్గరనుండి స్టార్టయిన కెమెరా ఆమె నగ్న దేహాన్ని చూపిస్తూ మెల్లిగాపైకి కదులుతుంటే చూస్తున్న ఆ నలుగురి గొంతుల్లో తడి ఆరిపోయింది.

అప్పుడు అప్పుడు కనిపించింది ఆమె మొహం.

"నో!....నో! కాదు. ఇది నిజంకాదు!"

గట్టిగా అరిచాననుకున్నాడు రాజు. పూడుకుపోయిన గొంతులోనుండి శబ్దం పైకివస్తేగా. అలాగే షాక్ తిన్నట్లు ఉండిపోయాడు.

"బ్యూటిఫుల్" పెదవులు చప్పరిస్తూ అన్నాడు రమణ మూర్తి.

ముగ్గురు ఆమెను కదలకుండా పట్టుకుంటే ఒకడు బల వంతంగా ఆమెను ఆక్రమించుకోసాగాడు.

రాజు మరి కూర్చోలేకపోయాడు. టి.వీ. ఆఫ్‌చేద్దామని పైకిలేచాడు. కాని వివేకం వెన్నుతట్టింది.

"అవును. ఎందుకు ఆఫ్‌చేసావంటే ఏమని సమాధానం చెబుతాడు?"

ఒక్క క్షణం నిలబడి విసురుగా స్టూడియోలోకి వెళ్లాడు.

చిత్రంలో లీనమైపోయిన రమణమూర్తి, నాగేంద్ర, కృష్ణారావు, రాజుని గమనించనేలేదు.

స్టూడియోలోకి వెళ్ళిన రాజు దగ్గరకు ఆత్రంగా వచ్చాడు కెమేరామాన్ "ఎలావుంది సర్" అంటూ.

అంతే! చెంప ఛెళ్ మంది.

రాజు తనను ఎందుకు కొట్టాడో అర్థంకాక తెల్ల బోయాడు కెమేరామాన్.

"ఎక్కడ? ఆ రాస్కెల్ శివకుమార్‌గాడెక్కడ?" ఉద్రేకంతో వూగిపోతూ అడిగాడు రాజు.

"మేనేజర్‌గారు లేరు సర్. ఆ క్రొత్త అమ్మాయిని తీసుకొని వూరికి వెళ్ళారు. మీకీ ఉత్తరం ఇవ్వమన్నారు"- మండుతున్న చెంపను ఓ చేత్తో తడుముకుంటూ, జేబులోంచి ఓ కవర్‌తీసి రాజు చేతికిచ్చాడు కెమేరామాన్.

కవరు అందుకొని ఆత్రంగా చింపాడు రాజు. అలాగే, అక్కడే నిలబడి చదవసాగాడు.

"మిస్టర్ రాజూ!

ఈ పాటికి నీవు నిప్పు త్రొక్కిన కోతిలా చిందులేస్తుంటావు. కోపంతో, అవమానంతో నీ గుండెలు మండిపోతూ వుంటాయి.

అవునా....?

నీకు తెలుసు. ఇదంతా నేనే చేసానని.

కాని ఎందుకు చేసానో మాత్రం తెలియదు కదూ....?

చెబుతాను. నేనెందుకింత కిరాతకంగా ప్రవర్తించానో,

నీమీద ఎందుకింత క్రూరంగా పగ తీర్చుకున్నానో చెబుతాను.

రాజూ!

నీకు గుర్తుందా....?

పదేళ్ళ క్రితం....సరిగ్గా పదేళ్ళ క్రితం.

విజయనగరం బొంకుల దిబ్బ దగ్గర ఓ మాష్టారు గారింట్లోని మేడమీద గదిలో నీవు అద్దెకుండేవాడివి.

మాష్టారుగారమ్మాయి 'రాజ్యలక్ష్మి' నీకింకా గుర్తుందా?

లోకం అంటే ఏమిటో తెలియని ఆ అమాయకురాల్ని నీ మాయ మాటలతో వలలో వేసుకున్నావు. నీ వప్పటికే ఈ బ్లూ ఫిల్ముల వ్యాపారం కోసం ప్లాన్స్ వేస్తున్నావు.

నీవొక గోముఖవ్యాఘ్రానివని తెలియని రాజ్యలక్ష్మి నిన్ను గుడ్డిగా నమ్మింది. నీవు చూపిస్తున్న నటనను 'ప్రేమ' అని భ్రమపించింది.

సినిమాకని బయలుదేరతీసి, రాజ్యలక్ష్మిని మత్తు మందుతో తెలివి తప్పించి భీమిలీ ఎర్రకొండలలోని నీ స్టూడియోలోకి చేర్చావు.

నీవూ నీ అనుచరులూ రాబందుల్లా తనమీద పడుతుంటే నీ కాళ్ళమీదపడి 'తనను విడిచిపెట్టమని' కన్నీళ్ళతో అర్థించిందే ఆ రాజ్యలక్ష్మి నీకింకా గుర్తుందా రాజూ?

ఆమెను కొట్టి, హింసించీ, బలవంతంగా చెరచీ నీ బ్లూ ఫిల్ములలో వాడుకున్నావు. అభిమానవతి అయిన రాజ్యలక్ష్మి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

పోనీ....ఆ శవాన్ని కప్పి పెట్టించావే....ఆ స్థలమయినా గుర్తుందా నీకు?

అందుకే....ఆ రాజ్యలక్ష్మి ఆత్మ శాంతికోసం, ఆమెకు

నీవు చేసిన అన్యాయానికి ప్రతీకారంగానే ఈరోజు నీవు గారాబంగా చూసుకునే నీ ముద్దుల చెల్లెలు 'పద్మ'ను కిడ్నాప్ చేసి తీసుకు వచ్చాను.

నీ స్టూడియోలో-నీ వారితోనే నీ చెల్లెలును బలవంతంగా రేప్ చేయించి పిక్చర్ తీయించాను.

ఆఁ! ఫస్ట్ ఛాన్స్ నాదే!

బ్యూటిఫుల్ ఫిగర్. గొప్ప సుఖం యిచ్చిందిలే నీ చెల్లి.

రాజూ!

ఎలా వుంది నా రివేంజ్....?

జీర్ణం కావటం లేదు కదూ?

నీ చెల్లెలిని నాతో తీసుకువెళుతున్నాను. ఇప్పుడు నీవు చూసావే ఆ బ్లూ ఫిల్మ్ ప్రింట్‌తోపాటి.

ఇక చూడు రాజూ!

అన్ని సెక్స్ పత్రికల్లో, బ్లూఫిల్మ్‌లలో నీ ముద్దుల చెల్లెలు 'నగ్నసౌందర్యం' స్వైరవిహారం చేస్తుంది.

కావాలంటే ఆ ఫిల్ములను నీవూ కొనుక్కో.

ఆఁ! ఇంతకూ నేనెవరినో చెప్పలేదు కదూ?

ఇన్ని చెప్పినవాడిని నీ కోసం పదేళ్ళుగా వేచి, నీ దగ్గరే చేరి, నీ అనుపానుల్ని తెలుసుకున్నవాడివి. నేనెవరో చెప్పకుండా ఉంటానా?

గుండెలు చిక్కబట్టుకుని విను.

ఏ అమాయకురాలి శీలాన్ని పణంగా పెట్టి, నీ పీ బ్లూ ఫిల్ముల వ్యాపారాన్ని ఆరంభించావో ఆ రాజ్యలక్ష్మి తమ్ముడిని నేను.

రాజూ!

నీ ముద్దుల చెల్లెలు పద్మ మొదటిసారిగా తన శీలం కోల్పోయిందీ, నాచేత రాక్షసంగా చెరచబడ్డదీ ఎక్కడో తెలుసా?

ఆ రోజు మా అక్క 'రాజ్యలక్ష్మి' శవాన్ని పాతి పెట్టించావే....సరిగ్గా అక్కడే....అక్కడే!

చాలు....! నీకీ శిక్ష చాలు, జీవితాంతం నిన్ను తల ఎత్తుకోకుండా చేయడానికి. నీ గుండెలు బ్రద్దలు చేస్తున్న ఈ నిజాన్ని ఎవరికీ చెప్పలేకనీలో నీవే క్రుళ్ళి, కృశించి పోవడానికి నీకీ శిక్ష చాలు.

ఆ! అన్నట్లు ఇప్పుడు నీ చెల్లెలి నగ్న సౌందర్యాన్ని చూపి వేడెక్కిపోయిన నీ బిజినెస్ పార్టనర్స్ వస్తారు.

'నీ చెల్లెలిని ఈ రాత్రికి వారి గదికి పంపమని' అడుగుతారు. వారికేం సమాధానం చెప్పాలో బాగా ఆలోచించుకో!

—శివకుమార్ □

'నీవు లేక నేను లేను!'

కన్ను-మనసు

జొన్నలగడ్డ రామలక్ష్మి



"అమ్మా!" అన్నాడతడు.

"ఏం బాబూ!" అందామె.

"నేనో యిబ్బందిలో పడ్డాను."

"చెప్పు బాబూ!"

"పిన్ని కూతురు సురేఖ నీకు తెలుసు గదా...."

"అదా? ఉత్త తిరుగుబోతు."

"అదే నన్నిబ్బందిలో పెట్టింది."

"ఏమిటో చెప్పు బాబూ!"

"దాని కిప్పుడు పెళ్ళి కుదిరింది. మంచి సంబంధం."

ఆమె ఆశ్చర్యంగా "చెల్లాయి నా కుత్తరంరాయలేదే!" అంది.

"ఎలా రాస్తుంది? పిన్ని ఇబ్బందిలో పడిందిగా."

"ఏమిటో చెప్పుబాబూ!"

అతడు వివరించాడు.

సురేఖకు చాలామంది బాయ్ ఫ్రెండ్సున్నారు. వారిలో ఒకడు ఆమె చరిత్రను ఫోటోలుగా తీశాడు. ఇప్పుడు పెళ్ళి చెడగొడతానని బెదిరిస్తున్నాడు.

"తిరిగేటప్పుడుండాలి బుద్ధి!" అందామె.

"ఇప్పుడనుకుని ఏం లాభం? ఆ కుర్రాడు రెండు లక్షల రూపాయ లడుగుతున్నాడు. పిన్ని దగ్గర అంత డబ్బు లేకపోలేదు. కానీ పెళ్ళికోసమని వుంచిందా డబ్బు...."

"అయితే?"

"రెండు లక్షలూ నన్నిమ్మని సురేఖ అడిగింది."

"నువ్వెక్కణ్నుంచి తెస్తావు?"

"లాటరీలో నీకు ప్రయిజు వచ్చిందిగా—టాక్సులు పోను మూడు లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేశావుగా-అందులో రెండులక్ష లిమ్మంటోంది."

"ఇస్తే ఎలా తీరుస్తుందిట?"

"ఇంకో ఏడాదిలో దావా తేలిపోతే-వాళ్ళకు అయిదు లక్ష లొస్తాయిటగా" చెప్పాడతడు.

"ఆ దావా ఏడాదిలో తేలేదీకాదు. తేలినా అది వాళ్ళ

పక్షాన రాదు. వచ్చినా అయిదు లక్షలు రావడం వట్టిది."

"నేను సురేఖ బాధ చూడలేకపోతున్నానమ్మా....పోనీ ....అది మనకు అయాచితంగా వచ్చిన డబ్బే కదా-యిచ్చి చూద్దాం" అన్నాడతను.

"అయాచితంగా వచ్చిందని డబ్బును చులకన చేయ కూడదు. అయినా నీకింత మెత్తటి మనసు పనికిరాదు. జీవితంలో నష్టపోతావు" అందామె.

"మంచి పనులు చేస్తే అవే మనను కాపాడుతాయని నువ్వేకదమ్మా చెప్పావు ..." అన్నాడతడు.

"నువ్వు చేయాలనుకుంటున్నది మంచిపని కాదు. తెలివితక్కువ పని."

"ఇప్పుడేం చేసేది? సురేఖకు నేను మాటిచ్చాను."

"నన్నడక్కుండా మాటెందు కిచ్చావు?"

"ఈ తప్పు కాయి" అన్నాడతడు.

"తప్పు కాయడం ఖరీదు రెండు లక్షలు."

"అవునమ్మా!"

"అవునేమిటి? ఏడ్చినట్లుంది నువ్వు చెప్పేది. వాటం చూస్తుంటే కళ్ళుపోయి నేను గుడ్డిదాన్నయితే కళ్ళుండీ నువ్వు గుడ్డివాడివనిపిస్తోంది. ఈ విషయం నేను చెల్లా యితో మాట్లాడతాను. కారు సిద్ధం చేయించు...."

"సురేఖ ఈ ఊళ్ళోనే ఉందిగా. ఈలోగా నేనొక్క సారి దాంతో మాట్లాడి నీ మాటలు చెబుతాను...." అన్నా డతడు.

"సరే-వెళ్ళిరా... ఎట్టి పరిస్థితుల్లోనూ వాళ్ళకు రెండు లక్షలూ యిచ్చేది లేదు. ఈ రాజేశ్వరమ్మ గొంతులో ప్రాణముండగా జరగని పని అది...."

"సరేనమ్మా-ముందు సురేఖతో మాట్లాడివస్తాను...."

రాజేశ్వరమ్మ తీవ్రంగా - "మనం కష్టాల్లో వున్నప్పుడు వాళ్ళ పరిస్థితిబాగుంది. కానీ వాళ్ళు మన్ని ఆదుకోలేదు సరిగదా చిన్నచూపు చూశారు. డబ్బుకోసం గడ్డితినే మనుషులు వాళ్ళు. నీతికి ప్రాణాలిచ్చే వంశం మనది...." అంది.

అతడు వెళ్ళిపోయాడు.

2

"ఏరా మాధవ్....అలాగున్నావ్!" అంది సురేఖ.

మాధవ్ దీనంగా — "అమ్మ ఒప్పుకోలేదు...." అన్నాడు.

"పెద్దమ్మ ఒప్పుకుంటుందేమిటి— నువ్వు ఒప్పించాలి గానీ...."

"ప్రయత్నించాను—ఒప్పించలేకపోయాను...."

"అయితే పాపం—నీ కెల్లాగ?"

మాధవ్-ఆమెవంక భయంగా చూసి—"నువ్వే నన్ను రక్షించాలి"—అన్నాడు.

"డబ్బులేందే నేను నిన్ను రక్షించలేను."

"స్వయానా నీ పెద్దమ్మకొడుకుని....నన్ను బ్లాక్ మెయిల్ చేస్తావా?" అన్నాడు మాధవ్ దీనంగా.

"నేను స్వయానా నీ పిన్నమ్మకూతుర్ని. బ్లాక్ మెయిల్ చేయకుండా రెండు లక్షలిస్తావా?" అంది సురేఖ వెటకారంగా.

"అమ్మ ఒప్పుకుంటే తప్పకుండా యిస్తాను...."

"అమ్మ ఒప్పుకోకూడదనేగా నీ కోరిక."

"చూస్తూ చూస్తూ నా రహస్యం బయటపడనిస్తానా? అమ్మ నొప్పించడానికి ఎంతగా ప్రయత్నించానో నీకేం

తెలుసా?"

"తెలిసి ఏంలాభం? నాకు రెండు లక్షలూ రాలేదు."

"ఏం చేయనో నువ్వే చెప్పు" అన్నాడు మాధవ్.

"పెద్దమ్మను ఒప్పించు."

"నా వల్లకాదు "

"పోనీ పెద్దమ్మను ఒప్పించడం నీ కిష్టమేనా?"

"ఇష్టమే."

"రెండు లక్షలూ కాపాడుకుందుకు వేధవ్వేషాలేం వెయ్యవుగా!"

"వెయ్యను."

"అయితే పెద్ద మ్మను మా వూరు పంపించు. క్షణాలమీద ఒప్పుకుంటుంది మీ అమ్మ—మా అమ్మ చెప్పాక."

"పెయిలయితే బాధ్యత నాది కాదుగా."

"కాదు."

"అయితే ఓకే...." ఉత్సాహంగా అన్నాడు మాధవ్.

"ఓ బ్రీఫ్ కేసు సిద్ధంచేసి వుంచు అందులో మూడు లక్షల రూపాయలూ సర్దాలి" అంది సురేఖ.

"రెండన్నావుగా—మళ్ళీ మూడేమిటి?"

"మా యింటికెళ్ళి వచ్చేక పెద్దమ్మ నాకు రెండుకాదు. మూడులక్ష లిస్తానంటుందేమో నని.... అలాగన్నాను."

మాధవ్ ఆశ్చర్యంగా — "ఏమిటి నీ నమ్మకం?" అన్నాడు.

"ఇందులో ఆశ్చర్యమేముంది? నీ పిన్నమ్మ సామర్థ్యం అలాంటిది!"

"నీ పెద్దమ్మ సంగతి నీకు తెలియదని నా అనుమానం!"

సురేఖ నవ్వి ఊరుకుంది.

3

ఆ యింట్లో మొత్తం ముగ్గురే వుండేది.

రాజేశ్వరమ్మకు నలభై సంవత్సరాల వయసప్పుడు యాక్సిడెంట్లో కళ్ళుపోయాయి. ఆమెకు ముప్పై సంవత్స రాలప్పుడు భర్తపోయాడు. రెండు కష్టాలనూ ఆమె బాగానే తట్టుకుంది. దాయాదుల బారినుంచి పొలాలు రక్షించుకుంది. వచ్చే ఆదాయాన్ని తెలివిగా నిల్వచేసి డిపాజిట్లు పెంచు కుంది.

ఆమె కొడుకు మాధవ్. అపురూపంగా పెరిగాడు. తల్లి గారంవల్ల అతడికి చెడు అలవాట్లయ్యాయి. కానీ తల్లి కా విషయం తెలియదు. మాధవ్ ఇరవయ్యో ఏట ఆమె గుడ్డి కావడం—ఆమె అదృష్టమే! మాధవ్ బుద్ధిమంతుడనే ఆమె అనుకుంటుంది.

మాధవ్‌కిప్పుడు పాతికేళ్ళు. పెద్ద కంపెనీలో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అతడుద్యోగం మీద ఆధారపడి జీవించడం లేదు. ఓ స్మగ్లర్ ముఠాలో తనకు తెలియకుండానే చిక్కుకున్నాడతడు. వారినుంచి అతడికి నెలకు అయిదారువేల వరకూ ముడుతూంటుంది. ఇక్కడి వస్తువు లక్కడికి చేర్చడం, పార్టీల కుత్తరాలందించడం అతడి డ్యూటీ. ఇది సులభంగానే వుందతడికి.

ఇలా వుండగా ఒకరోజున సురేఖ అతడి దగ్గర్నుంచి ఓ ఉత్తరం కాజేసింది. అది చాలా ముఖ్యమైన ఉత్తరం. కవర్లో కోడ్ లాంగ్వేజిలో వ్రాయబడ్డ చిన్న ఉత్తరమూ, ఒక రహస్య నిధికి సంబంధించిన పటంలో సగం ముక్కా వున్నాయి.

అతడా కవరును నగలవర్తకుడు రమణయ్య గుప్తాకు

అందజేయవలసి వుంది. గుప్తా ఊళ్ళో లేడు. రెండు వారాలదాకా రాడు. అంతవరకూ ఆ కవరు నతడు తన దగ్గరే వుంచుకోవాలి ఆ సమయంలో సురేఖ అతడి వద్ద నుంచి కవరును కాజేసింది.

కవరు పోయిందన్న విషయం కాస్త ఆలస్యంగా గ్రహించాడు మాధవ్. ఆ కవరు గుప్తా రాగానే అతడికి చేరాలి. చేరకపోతే మాధవ్ ప్రాణాలకే ముప్పు.

అతడి కిప్పుడెవర్ని కలుసుకోవాలో తెలియదు. గుప్తా ఊళ్ళో లేడు. తనకు కవరిచ్చిన వ్యక్తి అపరిచితుడు. తను ఏ గ్యాంగు తరపున పనిచేస్తున్నాడో అతడికే తెలియదు. ఎవడో అపరిచితుడు కలుసుకుని ఏదో పని చెబుతాడు. అతడు చేస్తాడు. మాధవ్‌కి మరో అపరిచితుడి ద్వారా డబ్బందుతుంది.

కవరు పోయిందని తెలియగానే మాధవ్‌కి ముందు మతి పోయింది. తర్వాత బుర్ర పనిచేసింది. బాగా ఆలోచించగా సురేఖ తెలివిగా అది తననుంచి సంగ్రహించినట్లు అర్థమైంది. ఆమెకు చేతివాటుతనముంది. అతడి జేబులోంచి చాలాసార్లు డబ్బు కొట్టేసిందామె ఎలా చేస్తున్నావని అడిగితే—"నా మగస్నేహితుల్లో కొందరు జేబుదొంగలున్నారు. వాళ్ళదగ్గర నేర్చుకున్నా" అని పెంకిగా సమాధానమిస్తూం టుంది.

ఆ రోజుకూడా అతడితో—"నీ కెవరైనా ప్రేమలేఖలు రాస్తే నీకంటే ముందు నేనే చదవగలను...." అంది. ఆమె అలా ఎందుకందో అప్పుడతడికి అర్థంకాలేదు. తన జేబులోని కవరును చూసి ఆమె అలా అన్నదన్న మాట!

మాధవ్ సురేఖను కలుసుకున్నాడు. ఆమె ఉత్తరం తీశానని ఒప్పుకుంది. అతడి ఆత్రుతను బట్టి బేరం మొదలు

పెట్టి రెండు లక్షల వరకూ పెంచింది.

"ఇది నా ప్రాణాలతో చెలగాటం...." అన్నాడతడు.

"నీ ప్రాణాలకంటె డబ్బే నాకు విలువైనది...." అంది సురేఖ.

మాధవ్ ఆమెకు డబ్బివ్వాలనే నిర్ణయించుకున్నాడు. తల్లి అంగీకరించలేదు. చివరికామెను సురేఖ ఊరు పంపించాడు.

ఇప్పుడింట్లో నారాయణ ఒక్కడే వుంటాడు.

నారాయణ ఆ యింట్లో వుండే మూడో మనిషి. అతడు రాజేశ్వరమ్మకు యాక్సిడెంటైనపుడు ఆ యింట్లోకి ప్రవేశించాడు. ఆ తర్వాత రాజేశ్వరమ్మ గుడ్డిదై పోవడంతో ఎల్ల కాలమూ యింట్లోనే వుండి ఆమెను కనిపెట్టుకుని వుంటున్నాడు.

సురేఖతో మాట్లాడేక మాధవ్ యింటికిరాలేదు. బయట నుంచి నారాయణకు ఫోన్‌చేసి విషయం చెప్పాడు. నారాయణ రాజేశ్వరమ్మకు విషయం తెలియబరిచాడు. రాజేశ్వరమ్మ మరో అరగంటలో ప్రయాణానికి సిద్ధపడింది.

ఆమె వెళ్ళిపోయుంటుందని ధృవపర్చుకున్నాక మాధవ్ యింటికి వెళ్ళాడు.

నారాయణ యింట్లోనే వున్నాడు.

"నారాయణా! నేను చిక్కుల్లో పడ్డాను. నువ్వు నాకు సాయపడగలవా?" అనడిగాడు మాధవ్.

"చెప్పండి" అన్నాడు నారాయణ.

నారాయణ గొంతు, ధ్వని అచ్చం మాధవ్‌కు వలెనే వుంటుంది. అతడి వయసుకూడా సుమారు పాతికేళ్ళు. అతడాట్టే చదువుకోలేదు కానీ మనిషిలో మంచి సంస్కారం ఉట్టిపడుతూంటుంది. మాధవ్‌కు అతడంటే చాలా అభి

మానం.

"నా చెల్లెలు సురేఖ నా దగ్గర్నుంచి ఓ ముఖ్యమైన కవరు కాజేసింది. అందుకే రెండు లక్షలూ అడుగుతోంది. ఆ కవరు ఒక ప్రమాదకరమైన మనిషిది. ఇంకో వారం రోజుల్లో అది చేరవలసిన చోటుకు చేరకపోతే నా ప్రాణాలకే ప్రమాదం...."

"అంటే అమ్మగారు విన్న కథంతా ...."

"అబద్ధం. సురేఖకేయిబ్బందీ లేదు. ఇబ్బంది నాదే."

"ఇందులో నేనేం చేయగలను బాబూ...."

"సురేఖకు మగాళ్ళ పిచ్చి వుంది. ఆమె నీ గురించి చాలాసార్లు నాదగ్గర పొగిడింది. నాలుగు రోజులపాటు నీకు సెలవిస్తున్నాను. నువ్వు సురేఖను వలలో వేసుకుని ఆ కవరు సంపాదించ గలిగితే ...." అన్నాడు మాధవ్.

నారాయణ అతడిని మధ్యలోనే వారిస్తూ—"అమ్మగారికి నేనూ కొడుకునంతటివాణ్నే. సురేఖమ్మ నాకూ చెల్లెలే అవుతుంది. ఆ యమ్మను నేను మరో దృష్టిలో చూడలేను...." అనేశాడు.

మాధవ్ ఆశ్చర్యంగా అతడివంక చూసి—"నీ నీతి మెచ్చుకో తగ్గది. కానీ యిందులో తప్పులేదు. ఎందుకంటే ఇది కేవలం నాటకం మాత్రమే!" అన్నాడు.

"తెరమీద ఆడేవే నాటకాలు. జీవితంలో ఆడేవి నాటకాలు కావు. బాబూ—ఈ పని నావల్ల కాదు" అన్నాడు నారాయణ.

అతణ్ణి నొక్కించి లాభం లేదని గ్రహించాడు మాధవ్. అందుకని—"పోనీ యింకేదైనా ఉపాయం చూడగలవా?" అన్నాడు.

"దొంగతనం ప్రయత్నించనా?" అన్నాడు నారాయణ.

"నీవల్ల నవుతుందా?"

"అది నా కిష్టంలేని పని. కానీ మీకోసం ప్రయత్నించ గలను. అందులోనూ మీరు పోగొట్టుకున్న వస్తువు సంపాదించడం కదా" అన్నాడు నారాయణ.

"అయితే ప్రయత్నించు...."

4

తడుముకుంటూ కారు దిగింది రాజేశ్వరమ్మ. దిగుతూనే "నారాయణా! ఒరేయ్ నారాయణా" అని అరిచింది ఆమె.

లోపల్నుంచీ మాధవ్ పరుగున వచ్చాడు కారుచప్పుడు విని. తల్లిని చూస్తూనే—"వచ్చేవా అమ్మా!" అని పలకరించాడు.

"బాబూ మాధవ్-నువ్వేనా?" అందామె ఆప్యాయంగా.

"ప్రయాణం కులాసాగా జరిగిందా అమ్మా!"

"అన్నీ బాగానే అయ్యాయి—లోపలకు పద—" అందామె.

మాధవ్ ముందు నడిచాడు. చేతికర్రతో తడుముకుంటూ సులభంగానే లోపలకు వచ్చింది రాజేశ్వరమ్మ.

"నారాయణేడీ?" అంది రాజేశ్వరమ్మ.

"ఏదో పనుందని నిన్న వెళ్ళాడు. ఇంతవరకూ రాలేదు."

"ఈ పనివాళ్ళెప్పుడూ యింతే....నేను కాస్త కనుమరుగయ్యేసరికి అంతా నిన్ను లోకువ కట్టేస్తారు. వంట మనిషొచ్చిందా—హోటల్లో భోంచేశావా?"

"లేదమ్మా—వంటాపిడకూడా వంటింట్లో వున్నారు. భోజనం సిద్ధంగా వుంది. నేనాఫీసునుంచి వచ్చేసరికి నువ్వింట్లో వుంటావనుకున్నాను. అనుకున్నకంటే అల

స్యంగా వచ్చావు" అన్నాడు మాధవ్.

"పిచ్చి నాయనా....నువ్వు నా రాకకోసం ఎదురు చూస్తున్నావనుకుంటాను. వెళ్ళిన పని పండే అయిందిలే" అంది రాజేశ్వరమ్మ.

"అంటే?"

"మనకు డబ్బు ఆయాచితంగా వచ్చినపుడు అయిన వాళ్ళను అవసరానికి ఆదుకోవడంలో తప్పేముంది? రెండు కాదు—మూడు లక్షలిచ్చి ఆదుకుందామనుకుంటున్నాను నేను...." అంది రాజేశ్వరమ్మ.

"ఎవరిని—పిన్నినా!" అన్నాడు మాధవ్ ఆశ్చర్యంగా.

"నీ పిన్ని—నా రక్తం పంచుకుపుట్టిన చెల్లెలు" అని నవ్వింది రాజేశ్వరమ్మ.

మాధవ్ ఆశ్చర్యపోయాడు సురేఖ చెప్పింది నిజమే! పిన్నిలో ఏదో మంత్రశక్తి వుంది. అదేమిటో తెలుసుకోవాలి. అంతా సురేఖ చెప్పినట్లే జరిగింది. అంటే తన సమస్య తీరినట్లే!

"బాగానే వుంది కానీ వాళ్ళు రెండడిగితే నువ్వు మూడివ్వడమేంటమ్మా" అన్నాడు మాధవ్.

"అసలు నేను డబ్బివ్వనన్న కారణం వేరు. చెట్టంత అక్కను నే నుండగా బొద్దూడని వెధవ్వి నిన్ను డబ్బడుగుతుందా? అదీ ఆ పసిగుడ్డు సురేఖచేత అడిగిస్తుందా? ఇందుకు చీవాట్లు పెట్టాలనే స్వయంగా అక్కడికి వెళ్ళాను. అది దాని తప్పొప్పుకుంది. అందుకే మూడిస్తానన్నాను. అయితే ఇందులో నీకేదో అన్యాయం జరిగిపోతుందని బాధ పడకు. వాళ్ళదావా సంగతి అబద్ధం కాదు. మన డబ్బు వడ్డీతో సహా తిరిగిచ్చేస్తారు" అంది రాజేశ్వరమ్మ.

సురేఖ డబ్బు తిరిగివ్వడం వట్టి మాటేనని మాధవ్‌కి

తెలుసు. కానీ తన తల్లి ఎలా బుట్టలో పడిందా అని అత డాలోచిస్తున్నాడు వాళ్ళడిగింది రెండులక్షలు. పోతున్నది మూడులక్షలు.... అతడికి కాస్త బాధగానే వుంది.

"భోంచేద్దామా అమ్మా!" అన్నా డతడు.

"నువ్వింకా భోంచేయలేదా?" అంది రాజేశ్వరమ్మ ఆశ్చర్యంగా.

"నువ్వొస్తావని నీకోసం ఆగాను."

"ఇలారా—నిన్ను దగ్గిరగా తీసుకుంటాను" అంది రాజేశ్వరమ్మ అభిమానంగా. మాధవ్ మొహమాటంగా— "నేనింకా చిన్న పిల్లాడినా?" అన్నాడు.

"తల్లి దృష్టిలో కొడు కెప్పటికీ పసివాడే!" అంది రాజేశ్వరమ్మ.

మాధవ్ మాత్రం ఆమెను సమీపించలేదు—"పదమ్మా భోంచేద్దాం."

"భోజనానికి ముందు నువ్వు శ్రీరాము గారింటికి వెళ్ళాలి...."

"ఎందుకూ?"

"ఎందుకేమిటి? రేపు మనకు డబ్బిచ్చేది ఆయనేగదా!"

శ్రీరాముగారు ఆంధ్రాబ్యాంక్ ఏజంటు. చాలాకాలంగా రాజేశ్వరమ్మ బ్యాంకు వ్యవహారాలాయనే చూస్తున్నాడు. రాజేశ్వరమ్మ అంధురాలు కావడంవల్ల పెద్ద మొత్తాలతో డీల్ చేసేటప్పుడాయన కామె కబురుపెడుతుంది. ఆయనే స్వయంగా యింటికి వచ్చి చెక్కుమీద సంతకం పెట్టించు కుని తీసుకుంటాడు.

పదేళ్ళనుంచి ట్రాన్సుఫర్ కాకుండా శ్రీరాముగారా ఊళ్ళోనే వుండడం రాజేశ్వరమ్మ అదృష్టమని చెప్పాలి.

ఆ చుట్టుపక్కలే ఆయనకు ఆస్తిపాస్తులుండడంవల్ల అంచా లిచ్చో, పలుకుబడి ఉపయోగించో—ఆయన తనకు ట్రాన్స్ఫర్ రాకుండా ఆపుకుంటున్నాడు.

"ఇంటికెందుకూ? ఫోన్ చేద్దాం ..."

"ఇది ఫోన్లో మాట్లాడాల్సిన విషయం కాదు."

"ఎందుకని?"

"నీకు తెలియదంతే. ముందు నువ్వాయన యింటికి వెళ్ళిరా" అంది రాజేశ్వరమ్మ గంభీరవదనంతో.

మాధవ్ మారు మాట్లాడలేదు.

5

"చాలా ఆశ్చర్యంగాఉంది" అన్నాడు శ్రీరాము.

"దేనికి?" అన్నాడు మాధవ్.

"మీ పిన్నిగారి ఊరికెళ్ళేముందు రాజేశ్వరమ్మగారు బ్యాంకుకు వచ్చి నాతో మాట్లాడేరు."

"ఏమని?"

"ఒక వారం రోజులవరకూ పెద్ద మొత్తాలు—తనే స్వయంగా కోరినా ఇవ్వొద్దని అన్నదామె...."

"ఎందుకని?"

"తన మానసికస్థితి బాగోలేదనీ—బలహీన క్షణాల్లో డబ్బుతీసి వృధాచేసే అవకాశమున్నదనీ ఆమె అన్నారు."

"అంటే యిప్పుడేం చేయాలి?"

"నా సలహా ప్రకారం వారం రోజులు ఆగు."

మాధవ్ కంగారుగా—"అన్నాళ్ళాగడం కష్టం!" అన్నాడు.

శ్రీరాము ఆశ్చర్యంగా—"ఎందు కాగలేరు? ఇంతకీ డబ్బు కావలసింది నీ పిన్నిగారికి—వాళ్ళింట్లో అప్పుడే పెళ్ళేంజరగడంలేదు. ఇందులో అర్థం ఏముంది?" అన్నాడు.

"మీకు తెలియదండీ! అనుకోని ఇబ్బంది వచ్చి డబ్బు అర్జంటయింది. అమ్మ మానసికస్థితి సిక్షేపంలాగుంది.... మీరు కాదనకండి...." అన్నాడు మాధవ్.

"మీ డబ్బు మీ కివ్వడానికి నాకేమీ అభ్యంతరంలేదు. కానీ ఆమె నన్ను ప్రత్యేకంగా వచ్చి కోరారంటే అందు కేదో ఒక బలమైన కారణముండి ఉండాలి. అటుపైన అంతా ఆమె అన్నట్లే జరుగుతోంది...." అన్నాడు శ్రీరాము.

మాధవ్‌కీ యిది ఆశ్చర్యంగానే ఉంది.

తల్లి ప్రమాదాన్ని ముందే శంకించిందంటే ఆమెకు పిన్నికి డబ్బివ్వడం యిష్టంలేదు. లేకుంటే శ్రీరాముగారికి అలా చెప్పదు.

అయితే ఆమె శంకించిన ప్రమాదమేమిటి? పిన్ని స్వయానా అక్కను కూడా బ్లాక్‌మెయిల్ చేస్తోందా?

"ఇందులో మీ బాధ్యతేమీ లేదండి. కావాలంటే ఆ మేరకు నేను కాగితం రాసివ్వగలను. మీరుమాత్రం వారం రోజులు ఆగవద్దు డబ్బు అర్జంటు."

శ్రీరాము అతడివంక అనుమానంగా చూసి—"ఇంతకీ ఈ డబ్బు నీకా మీ పిన్నికా—వాళ్ళకంటే నువ్వే ఎక్కువ కంగారుపడుతున్నట్లు కనిపిస్తుంది...." అన్నాడు.

"వాళ్ళూ మావాళ్ళే కదండీ—వాళ్ళ చిక్కులు చెప్పుకో లేనివి. అయిన వాళ్ళాదుకోకపోతే యింకెవరాదుకుంటారు?" అన్నాడు మాధవ్.

శ్రీరాము నిట్టూర్చి—"సరే. మీ కిష్టమైనప్పుడు ఏం చేస్తాం? రేపుదయం తొమ్మిదింటికి నేను మీయింటి కొస్తాను. మీ అమ్మగారితో మాట్లాడతాను. ఆమె మానసికస్థితి బాగున్నదీలేనిదీ తెలుసుకుందుకు. ఏం చేయాలో రాత్రంతా

ఆలోచిస్తాను ...” అన్నాడు.

మాధవ్ సరేనని వెళ్ళిపోయాడు.

అప్పుడు శ్రీరాము తనకు తెలిసిన సైక్రియాట్రిస్టు స్నేహితుడికి ఫోన్ చేసి విషయమంతా చెప్పాడు.

“చాలా తమాషాగా ఉంది” అన్నాడు సైక్రియాట్రిస్టు.

“తమాషా సంగతి సరే! ఆ కుటుంబంతో నాకు పదమూడేళ్ళ పరిచయం. ఈ వ్యవహారంలో ఏదో మతలబుందనిపిస్తోంది నే నిప్పుడేం చేయాలి?” అన్నాడు శ్రీరాము.

“నువ్వేం చేస్తావు? అడిగినంతా డబ్బివ్వడమే....”

“అలా కాదు. రాజేశ్వరమ్మ మానసిక స్థితి సరిగా ఉన్నదీ లేనిదీ నా కెలా తెలుస్తుంది? అందుకేమైనా చిన్న పరీక్షలున్నాయా?”

సైక్రియాట్రిస్టు వెంటనే “అదేం పెద్ద కష్టంకాదు. ఆమె ముఖ భావాలు గమనించు. మామూలుగా ఉందా, ఇబ్బందిగా ఉందా అన్నది తెలుస్తుంది. ఆటుపైన డబ్బు తీయడాని కామె ఉత్సాహంగా ఉందా, అన్యమనస్కంగా ఉందా అన్న విషయం గమనించు. నీకు కొంత తెలుస్తుంది. కానీ ఆమె నదేపనిగా పరీక్షగా చూడడం నీవల్లనవుతుందా- నువ్వసలే మొహమాటస్థుడివి, భయస్థుడివి....” అన్నాడు.

“ఇక్కడా యిబ్బందిలేదు. రాజేశ్వరమ్మ అంధురాలు.” అన్నాడు శ్రీరాము ఉత్సాహంగా.

“ఆమె అంధురాలా?” అన్నాడు సైక్రియాట్రిస్టు. తర్వాత కాసేపు అట్నించి మాటరాలేదు.

“హలో....హలో....” అని అరిచాడు శ్రీరాము.

“కంగారుపడకు.... నేను లైన్లోనే ఉన్నాను” అన్నాడు సైక్రియాట్రిస్టు—“ఆమె పుట్టుగుడ్డా లేక....”

అవతల వాక్యం పూర్తి కాకుండానే రాజేశ్వరమ్మ కళ్ళెప్పుడుపోయిందీ—ఎలాపోయిందీ చెప్పాడు శ్రీరాము.

"అలాగైతే—ఆమె కిప్పాటికి కొన్ని అద్భుతశక్తులు వచ్చిఉంటాయి. స్పర్శామాత్రాన కొడుకును గుర్తించగల దామె. కానీ మానసికాందోళనతో ఉన్నప్పుడటువంటి శక్తులు పనిచేయవు. రేపు స్పర్శామాత్రాన ఆమె తన కొడుకును గుర్తించగలిగినట్లయితే, ఆమె మానసిక పరిస్థితి బాగున్నట్లే లెక్క...." అన్నాడు సైకియాట్రిస్టు.

శ్రీరాము ఉత్సాహంగా-"ఆమె యింట్లో నారాయణఅనే మనిషి ఉంటున్నాడు. అతడు వయసులో, పర్సనాలిటీలో రాజేశ్వరమ్మ కొడుకుకు సరిపోతాడు. అతడి మాట అచ్చం రాజేశ్వరమ్మ కొడుకు మాటలాగే ఉంటుంది." అన్నాడు.

"అయితే యింకేం.. వాళ్ళిద్దరిలో ఆమె ఎవరిని కొడుకుగా గుర్తుపడుతుందో చూడు. పరీక్షలో నెగ్గిందా ఆమె మానసికస్థితి బాగున్నట్లే...." అన్నాడు సైకియాట్రిస్టు.

"థాంక్యూ వెరీమచ్...." అంటూ ఫోన్ పెట్టేశాడు శ్రీరాము.

6

మర్నాడుదయం ఏడున్నర.

రాజేశ్వరమ్మింకా నిద్ర లేవలేదు కానీ మాధవ్ లేచాడు. అన్ని పనులూ చూసుకుంటున్నాడు. నారాయణ లేక పోవడంవల్ల అతడికి చాలా యిబ్బందిగా ఉంది.

"వాడేమయ్యాడో—ఆ మాయలాడి సురేఖ వాడి నే యిబ్బందులకు గురిచేసిందో...." అని మథనపడ్డాడతడు.

సాధారణంగా ఇంటి పనులు చూడడమన్నా, వ్యవహారాల గురించి ఆలోచించడమన్నా మాధవ్‌కు చెప్పలేనంత చిరాకు. అయితే తన గురించి, కేవలం తన గురించి—

మూడు లక్షలు పోగొట్టుకుంటున్న తల్లి అంటే అతడికి ప్రత్యేకాభిమానం బయల్దేరింది.

తల్లి గురించి అతడికి బాగా తెలుసు. ఆమె ఓ పట్టాన తన పట్టు విడువదు. పిన్ని ఆమెను లొంగదీయడానికి తనకు వచ్చిన ప్రమాదం గురించి చెప్పి ఉండాలి. దాంతో ఆమె హడిలిపోయి అన్నింటికీ ఒప్పుకునుండాలి. అసలు విషయం తనకు తెలిస్తే నొచ్చుకుంటాడని తెలియనట్లు నటిస్తోంది.

అమ్మ ఎంత మంచిది?

ఇంతకాలం ఆ అమ్మను నిర్లక్ష్యం చేశాడు ...

"ఇకమీదట తప్పులు చేయను. బుద్ధిగా ఉంటాను.... అమ్మనే కనిపెట్టుకుని ఉంటాను." అనుకున్నాడు మాధవ్.

సరిగ్గా అప్పుడే నారాయణ యింట్లో ప్రవేశించాడు. వస్తూనే అతడు మాధవ్‌ను కలుసుకుని రహస్యంగా ఓ గదికి తీసుకుని వెళ్ళిపోయాడు.

అప్పటికీ రాజేశ్వరమ్మింకా నిద్ర లేవలేదు.

"ఏమైపోయావ్ నారాయణా!" అన్నాడు మాధవ్.

"సురేఖ ఇంటికి వెళ్ళాను. ఆ యమ్మ చాలా తెలివైనది. మిమ్మల్ని తెలివిగా బుట్టలో వేసేసింది" అన్నాడు నారాయణ.

"అంటే?"

నారాయణ వివరించాడు.

సురేఖ, తల్లి ఓ బ్లాక్ మెయిలర్ వల్ల చిక్కుల్లో పడ్డారు. వాళ్ళకు అర్జంటుగా డబ్బు కావాలి. సురేఖకు మాధవ్ స్మగ్లర్ ముఠాలకు పనిచేస్తున్నట్లు తెలుసు. ఆ విషయాన్నుపయోగించుకుని ఆమె గొప్పగా నాటకమాడింది.

మాధవ్ కందిన కవరు సురేఖ పంపినదే! అతడికి

నమ్మకంగా ఉంటుందని రమణయ్య గుప్తా పేరు చెప్పించింది. రమణయ్య గుప్తా ఊళ్ళోలేడనీ ఆమెకు తెలుసు. డబ్బు తన చేతికి అందగానే సురేఖ ఆ కవరును తనే రమణయ్య గుప్తాకు అందించానంటుంది. ఈ పథకాన్నామె బ్లాక్ మెయిలర్‌కు వివరించి చెప్పి—"నాకు డబ్బు రావడం ఖాయం. మరి కాస్త గడువు కావాలంతే"—అని చెప్పడం నారాయణ విన్నాడు.

దురదృష్టవశాత్తూ అక్కడ్నించి బయటపడబోతూ నారాయణ వాళ్ళకు దొరికిపోయాడు. వాళ్ళతణ్ణి ఓ గదిలో బంధించి—"మా పనయ్యేవరకూ నువ్విక్కడే పడుండు." అన్నారు. ఈరోజు చిన్న అవకాశం దొరికింది. అతడు పారిపోయి వచ్చాడు.

"ఇప్పుడమ్మని ఆపడమెలా? అమ్మ పిన్నికోసం డబ్బు తీస్తోంది. తనే పట్టుకునివెళ్ళి యిస్తానంటోంది...." అన్నాడు మాధవ్.

"ప్రమాదం తప్పిందని అమ్మకు చెప్పేద్దాం"

"వద్దు" అన్నాడు మాధవ్—"అమ్మకు నా సంగతి తెలియకపోతే ఇప్పుడు తెలియడం నా కిష్టంలేదు. ఒక వేళ తెలిసిందనుకో ...అమ్మ తెలియనట్లే నటిస్తోంది. నేను నా నేరాన్ని స్వయంగా ఒప్పుకుని అమ్మ మనసు బాధ పెట్టలేను."

"మరైతే ఏం చేస్తావ్?"

"ఇంతకాలం నేను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఆ డబ్బు పోయిందనుకుందాం" అన్నాడు మాధవ్.

7

"రాజేశ్వరమ్మగారూ—మీరు అన్యథా భావించకూడదు. మీరు నాకు ప్రత్యేకంగా మరీ మరీ చెప్పారు కాబట్టి మీ

మానసిక స్థితిని పరీక్షించాల్సి వస్తోంది. మూడు లక్షలంటే మాటలు కావుగదా....'' అన్నాడు శ్రీరాము. ఆయన తను చేయపోయే పరీక్షను వివరించి చెప్పాడు.

"ఇదీ ఒకందుకు మంచిదే!'' అంది రాజేశ్వరమ్మ ఉత్సాహంగానూ గంభీరంగానూ.

మాధవ్ వరుసగా రెండుసార్లు తల్లిదగ్గరకు వెళ్ళాడు. రాజేశ్వరమ్మ అతడిని తాకి గుర్తు పట్టింది. అటుపైన నారాయణ రెండుసార్లు వెళ్ళాడు. ఆమె అతడు తన కొడుకు కాదని చెప్పింది. మొత్తం పదిసార్లు ఆమె ఆ విధంగా సరిగ్గా కొడుకును గుర్తుపట్ట గలిగింది.

శ్రీరాము ఏదో అనబోయేలోగా—"బాబుగారూ! అమ్మ గారిలో ఏదో తేడావచ్చింది. ఆమెగారి మానసికస్థితి బాగో లేదు....'' అన్నాడు నారాయణ.

శ్రీరాము ఆశ్చర్యంగా—"అదేకదా నే నిప్పుడు పరీక్షించాను! ఆమె మానసికస్థితి చాలా బాగుంది'' అన్నాడు.

"ఆమె మానసికస్థితి బాగుంటే మాధవ్‌బాబునుకాక నన్నే కొడుకుగా గుర్తుపట్టి ఉండేది. ఎందుకంటే పోయి నప్పట్నించీ ఆమెకు కొడుకు ఎల్లకాలం తన దగ్గరే ఉండా లన్న కోరిక బయల్దేరింది. మాధవ్‌బాబుకు ఇల్లంటే చిరాకు. అందుకే నే నాయనకులా మాట్లాడడం అనుకరించి ఆయన లేనప్పుడుకూడా నేనే కొడుకులా మసలుతున్నాను. ఎల్లకాలమూ కొడుకు తన నంటిపెట్టుకుని వుంటున్నాడని ఆ పిచ్చితల్లి అనుకుంటోంది. ఇదంతా మాధవ్‌బాబుకు తెలుసు.''

మాధవ్ తలవంచుకుని—"ఇది నిజం! ఒకసారి మా అమ్మకు జబ్బుచేస్తే నేనే దగ్గరకూర్చుని తలపట్టాను. ఆమె కలవరపడి - మాధవ్—నువ్వెక్కడున్నావురా....నీ చేయిపడితేనే నాకు హాయిగావుంటుందిరా అంది. అప్పుడు

నేను నారాయణను పంపించాను. ఇంట్లో నా విషయాలేమైనా అమ్మకు నారాయణే చెప్పకుంటాడు" అన్నాడు.

సరిగ్గా అప్పుడే టెలిఫోన్ మ్రోగింది. వెళ్ళి తీశాడు నారాయణ.

"హలో సురేష్‌ని మాట్లాడుతున్నాను. అర్జంటుగా రాజేశ్వరమ్మగారిని పిలుస్తారా?" అంది అవతలిగొంతు. సురేష్ రాజేశ్వరమ్మ చెల్లెలికొడుకు.

రాజేశ్వరమ్మ కంగారుగా ఫోన్ దగ్గరకు వెళ్ళింది. సురేష్ ఫోన్లో అరిచి మాట్లాడుతున్నాడు. అది బయటి వారందరికీ వినిపిస్తోంది.

ఆ సంభాషణనుబట్టి అందరికీ తెలిసిన విశేషం_రాజేశ్వరమ్మ అక్కడ బందీగా వుంది. రాజేశ్వరమ్మ వేషంలో ఇంచుమించు ఆమెకు లాగే ఉండే ఆమె చెల్లెలు వచ్చింది. ఆమె గుడ్డిది కాకపోవడంవల్ల సులభంగా మాధవ్‌ని గుర్తుపట్టింది. కానీ అసలుకథ వేరేవుంది.

పోలీసులదాకా వెళ్ళకుండా యింట్లో యింట్లో ఈ సమస్యను పరిష్కరించుకోవడం జరిగేక మాధవ్‌లో గొప్ప మార్పువచ్చింది. అతడెల్లకాలమూ తల్లినే అంటిపెట్టుకుని ఉంటానన్నాడు. అప్పుడు నారాయణ "ఇక ఈ యింట్లో నా పని అయిపోయినట్లుంది. వేరే ఇల్లు చూసుకోవాలేమో!" అన్నాడు.

మాధవ్ అతడి చేతులుపట్టుకుని "కళ్ళు నన్ను రాజేశ్వరమ్మ కొడుకుగా గుర్తిస్తాయి. అది భౌతికం. కానీ మనసు గుర్తించిన రాజేశ్వరమ్మ కొడుకువు నువ్వే!" అన్నాడు.

"ఈ రోజునుంచీ నా కిద్దరు కొడుకులు...." అంది రాజేశ్వరమ్మ. ☐

బాకీ

బొమ్మిడి అచ్చారావు

"రాజారావ్, నాకిప్పుడు చాలా అవసరమైన పనివచ్చింది. నా డబ్బు ఎలాగైనా సర్దాలి." అన్నాడు వెంకట్రావు.

రాజారావు విసుగ్గా చూశాడతనివంక. "నువ్వింత అర్జంటుగా అడుగుతావనుకుంటే అసలు నీ దగ్గిర అప్పు తీసు

కోకపోయేవాడ్ని. ఇప్పుడు అర్థంతరంగా కావాలంటే ఎలా వస్తుంది? నాకు టైంకావాలి!'' అన్నాడు ఖచ్చితంగా.

వెంకట్రావు యిబ్బందిగా కుర్చీలో కదిలాడు. ''అలా అంటే ఎలా? అనుకోకుండా అమ్మాయి పెళ్ళి కుదిరింది. ముహూర్తంకూడా చాలా దగ్గర్లో పెట్టెయ్యటంవల్ల నీ మీద ఒత్తిడి తీసుకురావలసి వచ్చింది. అసలాసొమ్ము పిల్ల పెళ్ళి కనే దాచివుంచాను. ఇంతలో నువ్వు ఆపదలో వున్నావని డబ్బు సర్దాను.''

''అబ్బ! ఎన్నిసార్లు చెపుతావు ఆపదలో ఆదుకున్నావని! ఊరికినే యివ్వలేదుగా, వడ్డీ యిస్తానన్నానుకదా. కాగితం రాయించుకున్నావుకదా!''

''అవుననుకో రాజారావ్. మూడు నెలల్లో యిచ్చేస్తా నన్నావని యిచ్చాను. ఆర్నెల్లయ్యింది. వడ్డీ నేను అడగ లేదు. నువ్వే ఉచితంగా తీసుకోవటానికి మనస్కరించటం లేదని, వడ్డీకూడా రాయించావు పత్రంలో. నాకు వడ్డీవద్దు - నిజంగానే చెపుతున్నాను. నా పదివేలు నాకు తిరిగి యివ్వు చాలు.''

''ఏదివ్వాలన్నా టైంపడుతుంది. ఇప్పటికిప్పుడు పీకమీద కూచుంటే ఎక్కడ్నుంచి తెచ్చిచ్చేది?''

''అంతేనంటావా రాజారావ్!''

''మళ్ళీ మళ్ళీ నాచేత చెప్పించకు.''

''నా డబ్బు నా అవసరానికి యివ్వమనేసరికి యింత తిరస్కారంగా మాట్లాడతావనుకోలేదు.''

''నా మాట తీరే అంత! అది నీకు తిరస్కారంగా తోపింపచేస్తే అది నా తప్పుకాదు.''

''ఇన్నిమాటలెందుకు? ఓ వారం పదిరోజుల్లో నా సొమ్ము నాకు జమకట్టు, అంతకన్న టైం యివ్వలేను.''

"కష్టం, జమకాదు."

"నువ్వు రెవెన్యూస్టాంప్‌మీద సంతకంపెట్టిన మాట మరచిపోకు. నువ్వు ప్రభుత్వోద్యోగివి. కోర్టుకి వెళ్ళటం నీ వంటివాడికి మంచిది కాదనుకుంటాను."

"అయితే నన్ను కోర్టు కీడ్పించాలనే దురుద్దేశంతో వున్నావన్నమాట!"

"ఇప్పటిదాకా నా కలాంటి ఉద్దేశ్యమేదీలేదు కాని నీ మొండివైఖరి చూస్తుంటే, కోర్టుకి వెళ్ళకతప్పదనిపిస్తోంది."

"సరే, ఆ సంగతేదో కోర్టులోనే తేల్చుకో! ఇకమీదట నన్ను డబ్బుసంగతి అడగొద్దు. నీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకులేదు, నువ్వింక వెళ్ళొచ్చు."

"అయితే తెగేవరకు లాగటానికే నిర్ణయించుకున్నావా?"

"ఇంకోమాట అదనంగా మాట్లాడొద్దు. ప్లీజ్ గెటవుట్!" అరిచాడు రాజారావు.

"సరే. ఆ సంగతీ చూస్తాను" విసవిస వెళ్ళిపోయాడు వెంకట్రావు. పది అడుగులు వెళ్ళి మళ్ళీ వెనక్కి వచ్చాడు.

"శుభమా అంటూ కూతురు పెళ్ళి చేసుకోబోతున్న నాకు తీరని మనోక్షోభ కలిగించావు. అవసరానికి నా డబ్బు ఉపయోగపడకుండా చేశావు. ఇంతకింతా అనుభవిస్తావు" అన్నాడు ఉక్రోషంగా.

"షటప్ అండ్ గెటవుట్!" ఈసారి రోడ్డునపోయే వాళ్ళుకూడా ఆగి చూసేటంత పెద్ద గొంతుతో అరిచాడు రాజారావు.

వెంకట్రావు అక్కడ్నుంచి బయటికొచ్చేశాడు. అతని మనసు అవమానంతోను, ఉక్రోషంతోను ఉడికిపోతోంది. మిత్రుడని నమ్మి అప్పు యిచ్చినందుకు రాజారావు యింత

మోసం చేస్తాడనుకోలేదు

ఆర్నెల్ల క్రితం భార్యకు ఆరోగ్యం బావుండలేదని రాయ వేలూరు హాస్పిటల్‌కి పోయి చూపించాలని ఖర్చులకోసం పదివేలరూపాయలు వెంకట్రావు దగ్గిర తీసుకున్నాడు. రాజారావు. ఆఫీసు కొలీగ్స్ అందర్నీ అడిగాడు రాజారావు. కాని ఎవరూ తమ దగ్గిర ఎర్రని పైసాకూడా లేదన్నారు.

అయితే వెంకట్రావు అంత క్రితం నెల్లోనే అయిదు వేలు లోన్ తెచ్చుకున్నాడు ప్రభుత్వంనించి. మరో అయిదు వేలు ప్రతినెలా జీతంనించి మిగిల్చి కూతురు పెళ్ళికోసం సేవింగ్స్‌బాంక్‌లో దాచుకుంటూ వచ్చాడు.

రాజారావు వెంకట్రావు అదే ఆఫీసులో ఐదేళ్ళుగా పని చేస్తున్నారు. ఒకరి కుటుంబవిషయాలు మరొకరికి తెలుసు. వెంకట్రావు దగ్గిర పదివేలు వున్నసంగతి రాజారావుకేకాక వాళ్ళిద్దరికీ సన్నిహితుడైన మరోవ్యక్తికి కూడా తెలుసు. అతని పేరు జోసెఫ్. అతను వాళ్ళిద్దరికీ కొలీగ్.

వెంకట్రావుని రాజారావుకి అప్పు పెట్టమని ప్రోత్స హించిన మధ్యవర్తి, ఋణపత్రంమీద సాక్షి సంతకంచేసిన వాడు జోసెఫ్.

వెంకట్రావు సరాసరి జోసెఫ్ దగ్గిరికి వెళ్ళాడు. ఆ రోజు ఆదివారం కావటంవల్ల జోసెఫ్ చర్చికి వెళ్ళినట్టు పక్కింటివాళ్ళు చెప్పారు. అతను తిరిగొచ్చేవరకు ఎదురు చూస్తూ కాచుకుని వున్నాడు వెంకట్రావు. జోసెఫ్ వచ్చాడు.

వెంకట్రావు చెప్పింది విన్నాక, "రాజారావు ఆర్థిక పరమైన యిబ్బందుల్లో వున్నట్టున్నాడు. నువ్వెందుకు కోర్టు గొడవతెచ్చావు. నేను నచ్చచెప్పివుండేవాడ్ని కదా!"

అన్నాడు జోసెఫ్.

"కాని అంతల పిల్లపెళ్ళి రోజుల్లోకి వచ్చింది. నా బాధలో నేనేదో అంటాను అదికూడా అతను యివ్వటానికి టైం కావాలిని, ఎన్నాళ్ళలో యివ్వగలనో చెప్పలేననీ అనటంవల్ల బాధకలిగి అన్నాను. నువ్వేచెప్పు—ఆ సొమ్ము నా కూతురిపెళ్ళికి దాచానని నీకు తెల్సుకదా! పెళ్ళికుదిరింది-డబ్బు చేతిలో లేదు. నేనేమైపోవాలి?"

"సరే రేపు ఆఫీస్‌లో మాట్లాడదాం. అతను నీ డబ్బు ఎగ్గొట్టే ఉద్దేశంతో వుంటే అసలు ఋణపత్రంమీద సంతకం పెట్టివుండేవాడు కాదు".

"సంతకంపెట్టేటప్పటికి మోసం చెయ్యాలనే ఆలోచ అతనికి వచ్చి వుండకపోవచ్చు! పైగా అతను భార్య రాయవెల్లూరు తీసుకువెళ్ళలేదు. అంటే భార్యకి అనారోగ్య మనే విషయంమీద డబ్బు తీసుకుని మరిదేనికో ఉపయోగించుకునివుంటాడు. ఇప్పుడు తీర్చాలనేసరికి డబ్బు సర్దుబాటుకాక, పొగరుగా సమాధానం చెప్తున్నాడు. తీర్చుతాడనే నమ్మకం నాకులేదు!"

"అన్నీ నీ స్వంత అభిప్రాయాలే! రేపు ఏ విషయం ఆఫీసులో తేల్చుదాం. నువ్వెళ్ళు" అన్నాడు జోసెఫ్ ఏదో ఆలోచిస్తూ.

వెంకట్రావు అన్యమనస్కంగానే అక్కడ్నుంచి బయలుదేరి వెళ్ళిపోయాడు. అతను యింటికి తిరిగొచ్చేసరికి అతని కోసం ఓ మనిషి వచ్చివున్నాడు.

"దొరగారు మిమ్మల్ని రమ్మని కబురుపెట్టారు" అన్నాడామనిషి.

దొరగారంటే వెంకట్రావు వాళ్ళ ఆఫీసరు.

"ఈ రోజు ఆదివారం ఇవాళెందుకు ఆఫీసుకు వచ్చారాయన?"

"ఏమో నాకు తెలీదు మీకు కబురు చెయ్యమన్నారు, అందచేశాను, అంతవరకే! రావటం, రాకపోవటం మీ యిష్టం!"

"అలాగే పదినిమిషాల్లో వస్తున్నానని చెప్పు" అన్నాడు వెంకట్రావు సాలోచనగా లోనికి అడుగుపెడుతూ.

"ఏమయింది వెళ్ళినపని?" అని పలకరించింది భార్య.

"నా శ్రాద్ధం అయింది!" అన్నాడు విసుగ్గా వెంకట్రావు. అతని భార్య అతను చిరాగ్గా వున్నాడని గ్రహించి ఇంకేమీ అనకుండా పక్కకు తప్పుకున్నది.

గుడ్డలు మార్చుకుని మళ్ళీ వీధిలోకి వెళ్ళబోతున్న భర్తతో, "భోంచేసి వెళ్ళండి. రెండు గంటలు కావస్తోంది టైం!" అన్నది అతనిభార్య.

ఆమెను తినేసేలా చూశాడు వెంకట్రావు.

ఆమె పెదవి విప్పటానికి మరి సాహసించలేకపోయింది.

2

వెంకట్రావు వెళ్ళిన ఓ గంట తర్వాత, ఆ మనిషి వెంకట్రావు యింటికొచ్చాడు. అతను తండ్రిని ఆఫీసరు రమ్మంటున్నాడని పిల్చుకువెళ్ళిన వ్యక్తి అని వెంటనే గ్రహించాడు వెంకట్రావు కొడుకు దివాకర్.

"నాన్నగారు ఆఫీసుకి వచ్చారు కదా....!" అన్నాడు దివాకర్.

"ఇదిగో యీ చీటీ మీ కిమ్మన్నారు. మీరేదో కవరు యిస్తారు, తెమ్మని చెప్పారు" అన్నాడావ్యక్తి.

"నువ్వెవరు?" అన్నాడు దివాకర్.

"ఇందాకా వచ్చానుగదా ఆఫీసు అటెండర్ని" అన్నాడా వ్యక్తి.

దివాకర్ అతనివంక, అతను తెచ్చిన చీటీవంకా ఎగాదిగా మార్చి మార్చి చూశాడు. ఆ చీటీ తండ్రి సంతకంతో ఆయన స్వదస్తూరీతో తననే సంబోధించి రాయబడింది.

"దివా, ఈ ఉత్తరం తెచ్చే మనిషికి, అల్మయిరాలో వున్న కవరు—అదే, ప్రామిసరీనోటున్న కవరు—యిచ్చి పంపించు. అతను డబ్బిచ్చి నోటు చెల్లుచేయమంటున్నాడు. వెంకట్రావు" అని వున్నదాచీటీలో.

దివాకర్‌కి ఎందుకనో యిందులో ఏదో మెలికె వున్న దనిపించింది. తండ్రి ఆ చీటీ అంత అర్జంటుగా ఎందుకు రాసి పంపినట్టు? ఉదయం డబ్బువిషయం సెటిల్ చేసుకోవటానికి వెళ్ళి అది పొసగలేదేమో. చిరాగ్గా తిరిగొచ్చాడు. తల్లిమీద విరుచుకుపడ్డాడు. భోంచెయ్యకుండా ఆఫీసరు పిలుస్తున్నాడని వెళ్ళిపోయాడు.

ఇప్పుడు అకస్మాత్తుగా ఆఫీసునించి యీ లెటర్ ఎందుకు పంపినట్టు? తండ్రిదగ్గిర అప్పుతీసుకున్న అతని ఫ్రెండు డబ్బు యిస్తానని చెప్పాడా? ఎక్కడ? అతన్ని కూడా ఆఫీసరు ఆఫీసుకురమ్మని కబురు పెట్టాడా?

అసలు ఆదివారం ఆఫీసేమిటి? ఆఫీసరు ఎందుకు కబురు పెట్టాడు? ఏదయినా యినస్పెక్షనా? అయితే, ఆ హడావిడిలోవున్న స్టాఫ్ మెంబర్సుకి డబ్బుగురించిన లావాదేవీలు పరిష్కరించుకోవటానికి అంత తీరిక ఎలావచ్చింది? ఇంటి దగ్గిర చూసుకోవలసిన పర్సనల్ విషయాలు ఆఫీసులో ఎందుకు చర్చకువచ్చాయి? అన్నీ ప్రశ్నలే! సమాధానం రాని ప్రశ్నలు.

దివాకర్ ఆలోచనల్లో పడిపోవటం చూసిన ఆ వ్యక్తి "ఏంటి బాబూ, ఆలిస్యెం? నేను వెంటనే ఎల్లిపోవాల. ఇచ్చిపంపండి" అని తొందర చేశాడు.

"నాన్నగారు ఎక్కడున్నారు?" అడిగాడు దివాకర్.

"ఇంకెక్కడుంటారు? ఆఫీసులోనే."

"నేను తీసుకొని వస్తున్నానని చెప్పు!"

"చాలా అరిజెంటని చెప్పారు. నేనే పట్టుకపోతా, యిటివ్వండి."

"నేను వస్తానని చెప్తున్నాగా. నాకు మా నాన్నగారితో మాట్లాడవలసిన పనుంది. నాకు ఆఫీసు తెలుసు. ఇప్పుడే వస్తున్నా."

ఆ వ్యక్తికి చర్రున కోపం వచ్చింది బలవంతాన దిగ మింగుకుని, "అయితే నా వెంబడి రా!" అన్నాడు.

అతని నిర్లక్ష్యానికి, ఏకవచన ప్రయోగానికి దివాకర్‌కి ఒళ్ళు మండింది. తనలో తనే ఓ నిశ్చయానికి వచ్చి, లోపలికి వెళ్ళి పది నిమిషాల తర్వాత ఓ బ్రౌన్ కవరుతో బయటికొచ్చాడు. ఆ వ్యక్తి కవరు అందుకోబోతే, "పద, నే తెస్తున్నా గదా!" అన్నాడు.

వెనకనుంచి తల్లి బాధపడుతూ ఏదో గొణుక్కోవటం వినిపించింది దివాకర్‌కి—

"ఆయన భోంచెయ్యకుండా వెళ్ళారంటే నువ్వు కూడా ఏం తినకుండా ఎక్కడికిరా?? నా చావుకొచ్చి పడింది...." అంటూ ఆమె వాక్ప్రవాహం సాగిపోతూనే వుంది. దివాకర్ బయటికి వెళ్ళిపోయాడు.

3

"ఇటెక్కడికి? మా నాన్నగారి ఆఫీసు ఇటుకాదు గదా" అన్నాడు దివాకర్ అటెండర్ వంక సూటిగా చూస్తూ.

"రాజారావు గారింటి దగ్గర చూసుకొని ఆఫీసుకి రమ్మన్నారు ఎంకట్రావుగారు" అన్నాడు అటెండర్.

ఇద్దరు కొన్ని సందుగొందులు తిరిగాక ఓ పెంకుటిల్లు ముందాగాడు అటెండరు.

దివాకర్ సిక్స్త్ సెన్స్ ఏదో జరగబోతోందని హెచ్చరిస్తోంది.

అటెండర్ "ఆ కవరిలా యియ్యి" అన్నాడు చేయి చాపి.

"మా నాన్నగార్నిలా పిలువు" అన్నాడు దివాకర్.

అటెండర్ తలుపు తోసుకుని లోపలకు వెళ్ళి రెండు నిమిషాల తర్వాత బయటికొచ్చి "లోపటికి రమ్మంటున్నారు" అన్నాడు.

దివాకర్ పరిసరాల్ని పరికించి చూస్తూ లోనికి వెళ్ళాడు అతని వెంట.

ఇరుకు గది. ఎవరో గూండాలాంటి వ్యక్తి కూచుని వున్నాడు, టేబిల్ మీదికి కాళ్ళు పెట్టుకుని. నాటుసారా వాసన గుప్పున కొట్టింది. దివాకర్ ముక్కు మూసుకున్నాడు.

అతన్ని చూసి ఒక అడుగు వెనక్కు వేశాడు దివాకర్. అతని వెనకనున్న తలుపులు పెద్ద చప్పుడుతో మూసుకున్నాయి.

అటెండర్ ముందుకొచ్చి దివాకర్ చేతిలోనుంచి కవరు బలవంతంగా లాక్కొని గూండా చేతి కందించాడు. టేబిల్ మీదినుంచి కాళ్ళు కదపకుండానే విలాసంగా దాన్నందుకుని లోపల్నుంచి కాగితాన్ని బయిటికి తీసిచూపి

గట్టిగా అరిచాడు. "ఇదేంటి, యిది ఒట్టి తెల్లకాగితం. దస్తావేజు కాదు." అని.

అటెండర్ దివాకర్ వంక కోపంగా, తినేసేలా చూశాడు. "ఏయ్, మాతోనా పరాచికాలు? ఆ కవరేది, బయటికి తియ్!" అన్నాడు.

"మా నాన్నగారి నిలా పిలువూ యిస్తాను" దివాకర్ తొణక్కుండా చెప్పాడు.

గూండా దగ్గరగా వచ్చి దివాకర్ చెంప ఛెళ్ళుమనిపించి, "మర్యాదగా చెప్పు బే, అదెక్కడ దాచావో! పీక నొక్కేస్తాను." అన్నాడు క్రూరంగా అతని కళ్ళలోకి చూస్తూ.

"అసలు నువ్వెవరు? నీ కెందుకివ్వాలి? మా నాన్నగారు ఎక్కడున్నారు? ఆయన్నేం చేశారు?" ఆవేశంగా అరిచాడు దివాకర్.

ఈలోపల అటెండర్ దివాకర్ చేతులు వెనక్కి విరిచి పట్టుకుని అతని షర్టు జేబులు, పాంటు జేబులు వెతికి "లేదు, తీసుకురాలేదు" అన్నాడు గూండాతో.

గూండా దివాకర్ కాలరు చేత్తోపట్టి మళ్ళీ రెండు చెంపలూ వాయించి, కాలరు అలా పట్టుకుని గుంజుతూ లోపలి గదిలోకి తీసుకువెళ్ళాడు.

తాళ్ళతో స్తంభానికి కట్టేసివున్న తండ్రిని చూపి "నాన్నా" అంటూ ఆవేదనగా కేకపెట్టాడు దివాకర్.

వెంకట్రావు కొడుకువంక దీనంగా చూశాడు.

"చెప్పు, నీ కొడుక్కి. నన్నే మోసం చెయ్యాలని చూస్తే మీరు శవాలుగా మారిపోతారు, జాగ్రత్త!" గూండా హుంకరిస్తూ వెంకట్రావుని హెచ్చరించాడు.

"తీసుకురాలేదా?" కొడుకువంక చూస్తూ గూండా నడిగాడు వెంకట్రావు.

"నువ్వు సరిగా రాసివుండవు ఉత్తరం!" వెంకట్రావు వంక అనుమానంగా చూశాడు గూండా.

"నువ్వు చూశావుకదా నేను రాశాక. మళ్ళీ అలా మాట్లాడతావేం? అసలు నువ్వు ఆ దస్తావేజు గురించి యెందు కింత పట్టుపడుతున్నావు? దానివల్ల నీ కేమిటి ప్రయోజనం?"

"మళ్ళీ మొదటికే వచ్చావా? చెప్పాను కదా, నేను రాజారావు మనిషినని! ఆతను ఆ నోటు నీ దగ్గర్నుంచి సంపాదించటానికి నన్ను సహాయం కోరాడు. అందుకు నాకు కమిషన్ ట్వంటీ పెర్సంటు—అంటే రెండువేలు! అర్థమయ్యిందా? యింకోసారి చెప్పనా?"

"నేను నాలుగువేలిస్తాను. మమ్మల్ని వదిలెయ్యి. ఆ నోటు సంగతి మర్చిపో!"

"నేను నా వృత్తికి కట్టుబడ్డ మనిషిని. ముందు బేరం రాజారావుతో అయిపోయింది. నువ్వు పదివేలిచ్చినా లాభం లేదు."

"అసలు నీకు పదిపైసలు కూడా యివ్వం. ఏం చేస్కుంటావో చేసుకో. ఆ పదివేలు మా నాన్నగారి కష్టార్జితం. బేవార్సు సొమ్ముకాదు. ఆ రాజారావుగాడికి నీకు మేం అచ్చి వున్నామా?" కోపంగా అరిచాడు దివాకర్.

గూండా నిప్పులు కురిపించే చూపుల్తో దివాకర్ని క్రూరంగా చూస్తూ దగ్గరకొచ్చాడు. అతని చెంప చెళ్ళు మనిపించాలని చేయి పైకెత్తాడు.

సరిగ్గా అదే సమయానికి దివాకర్ ఎగిరి గూండా గుండెల మీద తన్నాడు. ఇద్దరూ నేలమీద పడిపోయారు. గూండా పైకి లేచేలోపల అతని కడుపుమీద, డొక్కల్లోను, కాళ్ళ

మధ్యన విడవకుండా కాళ్ళతో తన్నాడు దివాకర్.

గూండా గిలగిలలాడిపోతూ నేలమీద పొర్లాడు. అయితే అటెండర్‌గా పరిచయమయిన వ్యక్తి బాణంలాగా దూసుకొచ్చి దివాకర్ని వెనకనుంచి వాటేసుకున్నాడు. జేబునించి కత్తితీసి అతని గొంతుమీద నొక్కిపట్టి "ఏరా, పొగరెక్కిందా? సంపేత్తా నేమనుకున్నావో? నిన్ను కట్టిపడెయ్యకుండా యింతసేపూ వొదిలెయ్యటమే మా పొరబాటు" అంటూ లావుపాటి తాళ్ళతో దివాకర్‌ని చేతులు వెనక్కి విరిచికట్టాడు.

గూండా యింకా బాధనుంచి తేరుకోలేదు. వెంకట్రావు కొడుకుచేసిన పనికై ఓ పక్క సంతోషిస్తూనే, వాళ్ళు కొడుకునేం చేస్తారో నని భయంతో, టెన్షన్‌తో చూస్తున్నాడు.

గూండా లేచి నించున్నాడు. దివాకర్‌ని సమీపించి అతని జుట్టు పట్టుకుని ముఖంమీద గట్టిగా కొట్టాడు. దివాకర్‌కి ముక్కు నోరు పగిలి. రక్తం ధారలు కట్టింది. అందిన చోటల్లా కాలితో తన్నాడు. నేలమీద పొర్లించి మరీకొట్టాడు. దివాకర్ పళ్ళబిగువున బాధను సహించాడు.

"ఏరా బేవకూఫ్. నామీద తిరగబడ్తావా? బతికి బట్టకడతావనే....!? ఇప్పుడే నీ బాబు కళ్ళముందే నిన్ను నరికి పోగులుపెడ్తాను. ఎవడడ్డువస్తాడో చూస్తా!" గూండా చెలరేగిపోతున్నాడు.

వెంకట్రావు ఆందోళనగా అరిచాడు. "నీకు ఆ దస్తావేజు యిప్పుడే అందే యేర్పాటు చేస్తాను. వాడినేమీ చెయ్యకు."

గూండా ఆగి వెంకట్రావు దగ్గరగా వచ్చి క్రూరంగా

అతని కళ్ళలోకి చూస్తూ, "ఇప్పుడే, యీ క్షణమే నాకు అందచెయ్యాలి. ఈసారి యే మాత్రం తేడా వచ్చినా మీ కుటుంబంలోని వాళ్ళందర్నీ చిత్రవధచేసి మరీ చంపుతాను" అన్నాడు.

వెంకట్రావు ఉలిక్కిపడ్డాడు. పెళ్ళికి ఎదిగిన కూతురు, భార్య కళ్ళల్లో మెదిలారు. తల విదిలించాడు.

దివాకర్ కదల్లేని స్థితిలో వున్నాడు. గూండా అతన్ని కొట్టినచోటు కొట్టకుండా శరీరమంతా హూనం చేసేశాడు. బాధని పళ్ళ బిగువున అణచుకుని దుఃఖాన్ని గొంతులోనే అణచిపెట్టుకుని ఏ మాత్రం అవకాశం దొరికినా గూండాని నిలువునా నరికెయ్యాలనంత కసిగా వున్నాడు.

"నీకు దస్తావేజు అందజేసిన మరుక్షణం మా యిద్దర్నీ క్షేమంగా వదిలెయ్యాలి! అందుకు అంగీకరిస్తేనే నీకు అందజేస్తాను" అన్నాడు వెంకట్రావు కండిషన్‌గా.

"అది అందాక మీ యిద్దరో నాకు పనిలేదు. దాన్ని రాజారావు కిచ్చేసి నేను చేతులు కడుక్కుంటాను" చెప్పాడు గూండా.

"అయితే నన్ను మా యింటికి తీసుకువెళ్ళు నేను లేక పోతే అది యిచ్చేవాళ్ళెవరూ లేరు."

"ఏం, నీ కూతురు పెళ్ళాం వున్నారుగా?"

"నాకు, మా అబ్బాయి దివాకర్‌కి తప్ప అది దాచిన స్థలం యింకెవరికీ తెలీదు."

"అలాగా....సరే, నిన్ను విడిపించి తీసుకెళ్తాం. నువ్వక్కడ పిచ్చివేషాలేమైనా వేయబోతే నీ కొడుకు నిక్కడ సఫా చేసేస్తాం."

"అంతవరకు రానివ్వను."

"సరే, పద!" గూండా, అపెండరుగా పరిచయ

మయిన వ్యక్తిని దగ్గరకు పిలిచి, ఏదో చెప్పి వెంకట్రావు కట్లు విప్పదీశాడు.

దివాకర్ గొంతు పెకల్చుకుని, "నాన్నగారూ! దాన్ని పీడికివ్వద్దు. ఇచ్చిన మరుక్షణం మీకు, నాకు కూడా హాని తలపెడతాడు. మోసపోతాం!" అన్నాడు.

గూండా దివాకర్ మీదికి వేగంగా దూసుకు వెళ్ళబోయి, వెంకట్రావు ప్రాధేయపూర్వకంగా చేయిపట్టి ఆపటంతో ఆగి, "నీ కొడుక్కి బుద్ధి చెప్పు. నేను మాట తప్పే రకం కాదు. ఆ కాగితం నా చేతికి అందిన వెంటనే మీ దారి మీది. నా దారి నాది!" అన్నాడు.

వెంకట్రావు దివాకర్ శరీరాన్ని మృదువుగా నిమిరాడు. అతని పితృహృదయం కరిగి కన్నీరై కొడుకు తలమీద అభిషేకం చేశాయి. తండ్రి సానుభూతిని భరించలేక పోయాడు దివాకర్. గూండావైపు కోపంగా, కసిగా, చూశాడు. అంత హీనస్థితిలో కూడా చేతికి అందితే గూండాని చంపిపారేద్దామన్నంతగా అతనిలో వేడి నెత్తురు పరుగులు పెట్టింది.

వెంకట్రావుని తీసుకుని గూండా వెళ్ళిపోయాడు.

ఓ పది నిమిషాల తర్వాత అటెండర్‌ని యెవరో పిలిచారు. అటెండర్ ఓసారి దివాకర్ వంక చూసి పక్కగది లోకి వెళ్ళాడు. దివాకర్ కాళ్ళమీద పాక్కుంటూ గోడ పక్కగా గుమ్మం దగ్గరకు చేరుకున్నాడు. అతనికి లోపల అటెండర్ యెవరితోనో మాట్లాడటం స్పష్టంగా విని పించింది.

అటెండర్ చెప్తున్నాడు. "ఇప్పుడే మా గురువుగారు వెంకట్రావుని తీసుకుని వాళ్ళింటికి వెళ్ళాడు. కాగితం మన చేతిలో పడిపోయినట్టే! ఎదురుతిరిగితే అక్కడ వాడ్ని

యిక్కడ వాడి కొడుకుని చంపేస్తాం. మీరు నిశ్చింతగా వుండండి. మీరనుకున్నట్టే జరుగుతుంది! పని కాగానే మా రెండు వేలు యిచ్చెయ్యాలి!"

"అలాగే! ఆ రాజారావు మనకి ఐదువేలిస్తాడు. రెండు వేలు మీకు, మూడు నాకు! రాజారావుకి అయిదువేలు మిగుల్తుంది. ఎలా వుంది మన మాస్టర్ ప్లాన్!" అంటోంది ఓ బొంగురు గొంతు.

ఆ గొంతెవరిదో కాసేపటివరకు స్ట్రయిక్ కాలేదు దివాకర్‌కి. అంతలోనే మెరుపులా స్ఫురించింది. అవును. అతను జోసెఫ్. తన తండ్రిని అప్పివ్వటానికి ప్రోత్సహించింది కొలీగ్! అతనూ యిందులో భాగస్థుడేనా?

జోసెఫ్ చెపుతున్నాడు: "రాజారావుని వెంకటావు కోర్టుకి లాగుతానని బెదిరించాక రాజారావు నా దగ్గరకొచ్చి డబ్బు తనివ్వకపోతే మధ్యవర్తిగా వున్న నేనే యిచ్చుకోవాల్సి వుంటుందని, కాబట్టి ఆ ఋణపత్రం నేనే యెలాగైనా రాబట్టి తనకిస్తే అయిదువేలిస్తానని బేరం పెట్టాడు. సరిగ్గా అదే సమయానికి వెంకట్రావు నా దగ్గరికి సలహాకి వచ్చాడు. రాజారావు అతనికి కనిపించకుండా దాక్కున్నాడు. అతను వెళ్ళిపోయాక విన్ను, మీ గురువుగార్ని ఏర్పాటు చేశాను. మీ యిద్దరో రాజారావు యీ పని చేయించినట్టు వెంకట్రావుకి చెప్పమని ఎందుకన్నానో తెలుసా? ఒకవేళ మన ప్లాన్ బెడిసికొడితే వెంకట్రావు పోలీసులతో రాజారావు పేరే చెపుతాడు. మన చేతికి మట్టి అంటదు: రుజావు లుండవుగనక!"

"మీది గొప్ప బుర్రండీ!" అపెండర్ సర్టిఫికెట్ ఇచ్చేశాడు.

వింటున్న దివాకర్ రక్తం సలసల మరిగింది.

4

"మీ యిల్లు దగ్గిరపడుతోంది. నీ భార్యకిగాని ఏదైనా సైగచేసి నన్ను పట్టించటానికి ఏర్పాట్లు చేసినా, అరచి గోలపెట్టినా నిన్ను నీ భార్యా బిడ్డల్ని నిర్దాక్షిణ్యంగా పొడిచి చంపేస్తాను. నా జేబులో రెండు కత్తులున్నాయి. ఇప్పటికి పన్నెండు హత్యలుచేసి చట్టానికి దొరక్కుండా తప్పించుకున్నాను. తెల్సా?"

హెచ్చరించాడు గురువులు—గూండా.

వెంకట్రావు తలూపి, "నన్నవమానించకు. అలాంటిదేం జరగదు" అన్నాడు.

వెంకట్రావు యిల్లు సమీపించారిద్దరూ. గూండా గురువుల్ని ముందు గదిలో కూచోబెట్టాడు వెంకట్రావు. "అమ్మా? కొన్ని మంచినీళ్ళు తెచ్చిపెట్టు!" అంటూ కూతుర్ని పిలిచాడు.

గురువులు వెయ్యి కళ్ళతో వెంకట్రావునే గమనిస్తున్నాడు. అతని చెయ్యి పాంటు జేబులో వున్న కత్తిమీదే వుంది.

వెంకట్రావు కూతురు మంచినీళ్ళు తెచ్చిచ్చింది.

మంచినీళ్ళు తాగుతూనే కూతురికి కళ్ళతో యేదో సందేశం పంపించాడు వెంకట్రావు. ఆమె గ్లాసు తీసుకుని వెళ్ళిపోయింది.

"త్వరగా యివ్వు!" అన్నాడు గురువులు తొందర పెడ్తూ.

"అదిగో ఆ బీరువాలో వుంది, ఇస్తున్నా. నన్నవమానించ నవసరంలేదు!" అన్నాడు వెంకట్రావు గుమ్మం పక్కనున్న బీరువా దగ్గరకు వెళ్తూ.

ఆ గదికి రెండే గుమ్మాలున్నాయి. వాళ్ళు ప్రవేశించిన

వీధి గుమ్మం, బీరువా పక్కనుంచి పక్కగదిలోకి దారితీసే గుమ్మం!

వెంకట్రావు బీరువా తెరిచిన సమయానికి చిన్న శబ్దంతో వీధితలుపు మూసుకుంది.

గురువులు ఉలిక్కిపడి అటు చూసేలోపల వెంకట్రావు రెండో గుమ్మం బయటున్నాడు. అట్నుంచి తలుపులు వేసేశాడు. అప్పటికే వీధిగుమ్మం వెంకట్రావు కూతురు బంధించి తాళం వేసేసింది.

గురువులు నిశ్చేష్టుడై పోయాడు. చాలా చిత్రంగా, అనుకోకుండా బందీ అయిపోయినందుకు అతనికి నోట మాట రాలేదు.

వెంకట్రావు సరాసరి పోలీస్‌స్టేషన్‌కి ఆటోలో వెళ్ళి సరాసరి దివాకర్‌ని బంధించిన యింటికి బలగంతో వెళ్ళాడు.

అపెండక్స్, జోసెఫ్ రెడ్‌హేండెడ్‌గా దొరికిపోయారు.

పోలీస్ జీప్ వెంకట్రావు యింటివైపు దూసుకుపోయింది. □

హస్తలాఘవం ?

లంబాడీ కన్య

సరసి



చెట్టు చుట్టూ వెన్నెల. చెట్టుకిందమాత్రం చీకటి. ఆ చీక టిలో ఓ చిన్నవాడు. ఆ చిన్నవాడి వెచ్చని ఒడిలో తల పెట్టుకుని అర్ధనిమీలిత నేత్ర అయిన ఓ చిన్నది.

చెట్టు వేళ్ళని స్పృశిస్తూ చిరుగాలికి నాట్యం చేస్తున్న

చెరువు నీళ్ళూ ఆ నీటి అలల అంచులమీద తళుకు తళుకు మని మెరుస్తూ క్షణానికోసారి ఆ చిన్నదాని మొహంమీద వెలుగులు చిమ్ముతున్న కాంతిరేఖలు.

శిల్పానికి మెరుగులు పెడుతున్నట్టున్న ఆ కాంతి పుంజాలనీ, అందువల్ల ద్విగుణీకృతమవుతున్న ఆమె ముఖ సౌందర్యాన్నీ రెండు కళ్ళూ చాలవన్నట్లు చూస్తూ మధ్య మధ్య చిలిపిగా అడ్డుపడుతున్న ఆమె ముంగురులను మృదువుగా తొలగిస్తూ బయటి ప్రపంచాన్ని మరచి ఆమె సౌందర్యారాధనలో తలమునకలవుతున్న ఆ చిన్నవాడు— సంగ్యా. లంబాడీ యువకుడు.

ఎక్కుపెట్టిన విల్లులాగా వంచిన నల్లటి ఆమె కనుబొమలలో - ప్రేమ సామ్రాజ్యాన్నేలే యువరాజు ఏకైక ప్రేయసిగా ఉండే గర్వం. అహం ద్యోతకమవుతుండగా ప్రియుడి వెచ్చని అరచేతిని తన చెక్కిలికి చేర్చుకుని మధురానుభూతులతో ప్రేమగానం చేస్తున్న ఆ ముగ్ధ నీలః లంబాడీ కన్య.

మన్మథుడు వేస్తున్న శరపరంపరకి ఓ క్షణంలో అంతరాయం కలిగింది.

చెరువు అవతలివైపు పొలాల్లో ఏదో అలికిడి. మరు క్షణం గంభీరమైన ఎద్దు రంకె!

తమకంలో ఏదో మాట్లాడబోతున్న నెచ్చెలి పెదవులను వేలుతోమూసి వారించి అలికిడయినవైపు దృష్టి సారించేడు సంగ్యా.

రెండెడ్ల బండొకటి వచ్చి చెరువుగట్టున ధాన్యం కళ్ళంలో ఆగింది. బండికి కట్టబడిన రెండు ఎడ్లలో ఒకదాని కొమ్ములు విచిత్రంగా ఒంపు తిరిగివున్నాయి. వెన్నెల వెలుతుర్లో స్పష్టంగా కనిపిస్తున్న ఆ ఎద్దు కొమ్ములను

చూడగానే ఆ బండి ఎవరిదో గుర్తుపట్టాడు సంగ్యా.

బండిలోంచి దిగిన ముగ్గురు వ్యక్తులు ధాన్యంరాశి మీద కప్పివున్న గడ్డిని తొలగించి సంచుల్లోకి ధాన్యం పట్టడం ప్రారంభించారు అంతవరకూ కళ్ళంలో ఆ ధాన్యంరాశికి కాపలాగా పడుకునివున్న మనిషి లేచి, బండితో వచ్చిన మనుషులకు వారి పనిలో సహకరించడం మొదలుపెట్టాడు.

సంగ్యాకి పరిస్థితి అర్థమైపోయింది.

ఒడిలో కలలుగంటున్న నీలని లేపి "నువ్వు గుడిసెకి పో. నేనో పనిమీద వూళ్ళోకి పోతున్నా. వెంటనే వచ్చేస్తా" అని మెల్లగా చెవిలో చెప్పి చెయ్యిపట్టుకుని తీసుకెళ్ళి గడ్డివాము దాటించి, అక్కడ ఆమెను వదిలేసి ఊరివైపు వడివడిగా నడక సాగించాడు.

అతడి గుండె వేగంగా కొట్టుకుంటోంది.

నల్లకంకర రోడ్లు పోయడంలో సంగ్యాతోబాటు ముప్ఫైమందిదాకా వున్న ఆ లంబాడీ తండా అంతా బాగా అనుభవంవున్న మనుషులు. గత కొన్ని సంవత్సరాలుగా వాళ్ళదే వృత్తిలో జీవిస్తున్నారు. కాంట్రాక్టర్ల కాళ్ళా వేళ్ళాబడి వూరూరా తిరిగి ఎర్రటి ఎండల్లో నల్లని కంకర రాళ్ళతో తారు డబ్బాలతో స్నేహంచేస్తూ ఆ రోడ్ల ప్రక్కనే చిన్న చిన్న తాటాకు గుడిసెలేసుకుని బ్రతుకొస్తున్నారు ఆ లంబాడీలంతా.

ఏ వూళ్ళో ఎప్పుడు దొంగతనం జరిగినా ముందుగా ఆ వూళ్ళో మకాంవేసిన లంబాడీలమీదకి తోస్తారు ఆ నేరం. ఎందుకంటే వాళ్లు అందరికీ లోకువ. వాళ్ళకి నోరులేదు. ఉన్నా తెరవనివ్వరు. తెరిచినా వారి ఏడుపు వినే నాధుడుండడు. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అవునో కాదో గానీ, ఈ లోకంలో దరిద్రుడంటే మాత్రం అందరికీ

లోకువే.

సింహాసనం ఎక్కినా కుక్క కుక్కే! అలాగే మనిష న్నాక ఏ వృత్తో అయినా ఆతడి గుణాలు ఒక్కటే.

పొట్ట చేతబట్టుకుని ఊరూరా తిరుగుతున్న ఆ లంబాడీ తండా మీద ఈ విధంగా ఇంచు మించు ప్రతి వృత్తోనూ ఏదో ఒక దొంగతనం అంటగట్టబడుతూనే వుంది. వాళ్ళు పోలీసువాళ్ళ దెబ్బలు తింటూనే వున్నారు. నెలల తరబడి జైళ్ళలో మగ్గుతూనే వున్నారు.

అందువల్లే 'దొంగతనం' అన్నమాట వినబడగానే వాళ్ళకి కాళ్ళు ఒణుకుతాయి.

ఆ కారణంగానే తన కళ్ళ ఎదుట ఒక పచ్చి దొంగ తనం జరుగుతూంటే చూస్తూ వుండలేకపోయాడు సంగ్యా. పరుగు పరుగున ఆ గ్రామ మునసబుగారింటికి వెళ్లాడు.

ఆ సమయంలో తనొక బాధ్యతగల్గిన పౌరుణ్ణనీ, అన్యాయాన్నెదిరించే ధీరుణ్ణనీ అనుకోలేదతడు. ముందుగా వెళ్ళి జరుగుతున్న దొంగతనం గురించి చెప్పుకోకపోతే రేపు ఆ దొంగలే తనని వేలెత్తి చూపించి ఆ నేరాన్ని తన మీద రుద్దుతారేమోననే భయంతో ఫిర్యాదు చెయ్యడానికి మున్సబుగారింటికి పరుగెట్టాడు సంగ్యా.

అర్ధరాత్రయినా విసుక్కోకుండా నిద్రనించిలేచి సంగ్యా చెప్పిందంతా సావకాశంగా విన్న మునసబుగారిమీద ఎన లేని గౌరవం కలిగిందతడికి. ఇటువంటి ధర్మ ప్రభువుల వల్లే ధర్మం ఇంకా ఎక్కడో మిగిలివుందని సమాధాన పడ్డాడు. అంతా చెప్పి రెండు చేతులూ జోడించి తను ఫిర్యాదు చేసిన సంగతి ఎవరికీ తెలియనివ్వవద్దని సాగిల బడ్డాడు.

ముందు చూపుతో తను చేసిన ఈ సాహసంవల్ల

ఈసారి ఈ దొంగతనం నుంచి తనవాళ్ళందరినీ రక్షించా నన్న గర్వం కలిగింది తిరుగు ముఖం పట్టిన సంగ్యాకి.

మునసబుగారు ముక్కుమీద వేలేసుకున్నారు చీకట్లో 'ఔరా!' అని.

పొలం పొరుగూరి వెంకటరెడ్డిగారిది. ఈ వూళ్ళో ఆయనకి నమ్మకంగా పొలం చూసి పెడుతూ, వ్యవసాయం చేపిపెడుతూ రెడ్డిగారికి కుడిభుజంగా పేరు తెచ్చుకున్నాడు సోములు.

కళ్ళంవద్ద ధాన్యం రాశికి కాపలా కాస్తున్న సోములే స్వయంగా తన బండి కట్టి ఆ ధాన్యాన్ని రాత్రికి రాత్రి బస్తాల్లోపట్టి తరలించేస్తున్నాడంటే పెద్ద ఎత్తే వేస్తున్నా డన్నమాట! తెల్లవారేక - దొంగలు తనని చిత్తుగా తన్నేసి ధాన్యం కొల్లగొట్టుకు పోయారని చెప్పి చక్కటి నటన ప్రదర్శిస్తాడన్నమాట సోములు. దేశం ఎందుకింత అధో గతిపాలవుతోందో అర్థమయింది మునసబుగారికి.

రెండు నిమిషాలు తీవ్రంగా ఆలోచించి ఎడమచేత్తో కుడిమీసాన్ని పైకి ఎగదోసి చేతికర్ర తీసుకుని మెల్లగా మెట్లు దిగేరు మునసబుగారు.

2

చేను గట్టుమీద పది అడుగులువేసి వెనక్కి తిరిగి చూపింది నీల. సంగ్యా వూరివైపు వేగంగా నడుస్తు న్నాడు వెన్నెల్లో.

తన గుండెల్లో ప్రేమ బీజాన్ని నాటిన ఆ యువకుడి కేపి కన్నార్పకుండా చూస్తూ అతడు కనుమరుగయ్యేదాకా అలాగే నిలబడిపోయింది నీల సంగ్యాని దక్కించుకున్న తన అదృష్టానికి మురిసిపోయింది. ఆకాశంలో తనవైపు ఆశగా చూస్తున్న చంద్రుడికేపి చూసి చిలిపిగా వెక్కి

రించింది.

ఇంతలో తను వొంటరిగా వున్నాననీ అది రాత్రనీ గుర్తుకొచ్చి లేడిపిల్లలా పరుగుతీసింది గట్లవెంబడి.

ఆమె నుదుటి కిరువైపులా జుట్టుకు వేళ్లాడుతున్న వెండి జూకాలూ, మోచేతివరకూ నిండుగా కప్పబడిన ప్లాస్టిక్ గాజులూ, మిలమిలలాడే కాలి పట్టాలూ, ఎర్రటి పరికిణీకి అందంగా కుట్టబడి తళుక్కుమనే చిన్న చిన్న అద్దాలూ దూరంనించి చూసేవాళ్ళకి 'వనదేవత నడిచి వస్తోందా?' అనిపించేలా వున్నాయి.

నిశ్శబ్దాన్ని భంగపరచే ఆ ఆభరణాల గలగలలూ, ఆ తళుకులూ ఆమె గమనాన్ని, ఉనికినీ రహస్యంగా ఉంచ లేక పోయాయి.

ఫలితంగా 'ఆమె ఇంటికి చేరలేదు!'

ఆనందంగా ఇంటికి తిరిగివచ్చిన సంగ్యాకి 'నీల కనుపించలేదు!'

అడుగులో అడుగు వేసుకుంటూ హుందాగా సాగిన మునసబుగారి నడక సోములు ఇంటిముందు ఆగింది.

గుబురు మీసాలతోనూ, చేతిలో న్యాయదండం వంటి కర్రతోనూ హఠాత్తుగా ప్రత్యక్షమయిన ఆరడుగుల మున్సబుగారిని చూస్తూనే నీరుగారిపోయాడు సోములు కొడుకు పాతికేళ్ళ నారాయణ.

పదీపప్పుడు కాకుండా కూలీలచేత ధాన్యం బస్తాలు ఇంట్లోకి చేరవేయిస్తున్న నారాయణ మునసబుగారికి 'రెడ్ హాండెడ్'గా దొరికిపోయాడు.

ఆయన తల తాటించారు హుందాగా 'ఇదా సంగతి?' అన్నట్టు.

తర్వాత ఆయన దృష్టి హఠాత్తుగా బండిలో మెరిసిన ఓ

మెరుపు పై పడింది. బందీ అయిన 'నీల' బండిలో మౌనంగా రోదిస్తోంది

3

ఉదయం ఎనిమిది గంటలకి మర్రిచెట్టుకింద ధర్మాసనం స్థానంలో మునసబుగారు ఆసీనులై వున్నారు. ఆయనచుట్టూ ఇతర గ్రామపెద్దలు.

ధర్మాసనానికి దిగువున అయిదుగజాల దూరంలో ముద్దాయి నిలబడే ప్రదేశం. అందులో చేతులు కట్టుకుని నిలబడ్డ ముద్దాయి. అతడు నారాయణకాదు సోము అసలే కాదు. సాక్షాత్తూ సంగ్యా! అంతకుముందు రాత్రి మునసబు గారికి నేరం గురించి స్వయంగా వచ్చి ఫిర్యాదుచేసిన సంగ్యా!! అన్యాయాన్ని అన్యాయంగా వేలెత్తిచూపిన సంగ్యా!!!

మునసబుగారి కుడిచేతివైపున-దొంగలు కొట్టిన దెబ్బలకి వాచిన వొళ్ళునొప్పులు తగ్గడంకోసం ఒంటినిండా సున్నం పట్టీలు వేసుకున్న సోములు. అతడి ప్రక్కన తండ్రికి జరిగిన అన్యాయానికి కుమిలిపోతూ నిలబడ్డ నారాయణ. న్యాయాధిపతి ఎడమ చేతివైపు—నష్టపోయిన భూస్వామి వెంకటరెడ్డిగారు. చుట్టూ సోములుకి సానుభూతి పలికే గుడ్డి ప్రజ.

చుట్టూ ఒకసారి అపనమ్మకంగా కలయజూపిన సంగ్యా కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి.

అర్ధగంటపోయాక పట్నంనించి పోలీసులొచ్చారు. మరో అర్ధగంటకి వాళ్ళవెంట చేతికి బేడీలతో 'దొంగ' సంగ్యా!

ఒక మనిషిని మరోమనిషి ఎంత హీనంగా వంచించ గలడో అతడికప్పుడే అర్ధమయింది.

అదృశ్యమయిపోయిన నీలగురించీ, తనకి పట్టిన దుర్గతి గురించీ తీరిగ్గా విలపించడానికి ఆరునెలల ఖైదు విధించారతనికి.

ఆ విధంగా న్యాయానికీ, సత్యానికీ, నీతి నిజాయితీలకీ మసి పూసేసి మానవత్వానికి కొత్త నిర్వచనం పలకడానికి మునసబుగారు అంతకుముందు రాత్రి నారాయణనుంచి దక్షిణగా రెండువందలరూపాయలనీ తాంబూలంగా అన్నెం పున్నెం ఎరుగని 'నీల' నీ స్వీకరించి రాజీపడ్డారని తెలిస్తే సంగ్యా మానసిక పరిస్థితి మరోలా ఉండేదేమో!

4

రోడ్డు రోలరు తలెత్తిన ప్రతి కల్లురాయినీ కర్కశంగా అణచివేస్తూ ముందుకీ వెనక్కీ నడుస్తోంది. దాని వెనక పనుపాళ్ళలో కంకరా తారూ మేళవించి క్రమపద్ధతిలో పరుచుకుంటూ వస్తున్నారు లంబాడీ కూలీలు.

అందులో ఒక కూలీ—నీల.

ఆమె మునుపటి నీల కాదు. మాడిపోయిన లేత చివురు! పశువు కాళ్ళక్రింద నిర్దాక్షిణ్యంగా నలిగిన మల్లెమొగ్గ!

ఆ రోడ్డు వేయించే కాంట్రాక్టరు మునసబుగారికి స్వయానా మేనల్లుడు. ఆ కాంట్రాక్టరు వచ్చినా రాకపోయినా పని జరిగే తీరుని పర్యవేక్షించడానికి మునసబుగారు మాత్రం అప్పుడప్పుడు వచ్చిపోతూంటారు. పైగా ఆయన ఆ గ్రామ సంక్షేమాన్ని కోరే బాధ్యతగల పెద్ద మనిషి!

మునసబుగారు తనిఖీకి వచ్చేరనగానే కూలీలంతా తలలు వంచుకుని బుద్ధిగా పనిచేయడం ప్రారంభించారు.

ఆయన ఇద్దరు ముగ్గుర్ని పనిగురించి హెచ్చరించి నీలని సమీపించి నిలబడ్డారు. ఆయన్ని గమనించనట్టే పనిచేసుకు

పోతోంది ఆమె వంచిన తల ఎత్తకుండా.

"ఏమే పిల్లా మన్నుతిన్న పాములా వైపోయావు! ఆఁ? ఒళ్ళు దాచుకోకుండా పనిచెయ్యి నీ కష్టం వుంచుకోంలే!" అని మునిమునిసి నవ్వులు చిందించేరు ఎడమచేత్తో కుడి మీసాన్నెగదోపి.

నీల కడుపుమండిపోయింది.

ఇటుకరాళ్ళ పొయ్యిమీద డబ్బాలో తారు కళపెళ బుడగలతో సెగలతో మరిగిపోతోంది ఆమె హృదయంలా. నల్లగావున్న ఆ తారు చీకటయిపోయిన తన బతుకును వెక్కిరిస్తున్నట్టనిపించింది.

మరుక్షణం ఆమె భయంకరమైన సాహసాని కొడిగట్టింది.

కాడవున్న రేకుడబ్బాతో మరుగుతున్న ఆ తారుని నిండుగా తీసి హఠాత్తుగా మునసబుగారి మొహంమీద దిమ్మరించింది.

ఒక సాధారణ కూలీ, తాగడానికి గంజికి కూడా నోచుకోని ఓ దరిద్రురాలు, తను బలవంతంగా మానాన్ని మంటగలిపినా చెప్పుకోడానికి దిక్కులేని ఓ దౌర్భాగ్యురాలు—తన మీద సాక్షాత్తూ తనమీద అంతటి సాహసాని కొడిగడుతుందని ముందుగా ఊహించని మునసబుగారు - ముఖం నిండా అంగుళం మందాన ఉడుకుతున్న తారుపడేసరికి తట్టుకోలేక, ఊపిరాడక అతి భీకరంగా హృదయ విదారకంగా ఆర్తనాదంచేసి మొదలు నరికిన చెట్టులాగా విరుచుకు పడిపోయారు.

తల పొగలు గక్కింది. పాములాగా చుట్టుకుపోతూ విలవిల్లాడిపోతున్న మునసబుగారిచుట్టూ పోగయి కూలీలంతా బెంబేలు పడిపోయారుగానీ ఆయనని తాకే సాహసం

చెయ్యలేకపోయారెవ్వరూ.

ఇంతలో ఎవరో కిరసనాయిలు తెచ్చి హడావుడిగా తల మీద ఒంపేరు. కాని అప్పటికే మునసబుగారు మృత్యువు చేతిలో ఓడిపోయారు. ఆయనలో చలనం ఆగిపోయింది.

ఆ షాకునుంచి తేరుకున్న కూలీలు, చుట్టూ మూగిన జనం నీల కోసం అంతా కలయజూశారు. ఆమె లేదక్కడ.

ఓ గంటపోయాక ఎవరోవచ్చి ఆమె అచూకీ చెబితే ఆ వైపు పరుగెట్టారు కొంతమంది.

మునసబుగారు ప్రతిసారీ ఏ చెట్టుకింద కూర్చుని పీడిత ప్రజలకు న్యాయం ప్రసాదించేవారో, ఏ చెట్టు న్యాయానికి సాక్షిగా ఆవూరి ప్రజల మన్ననలందుకుందో ఆ చెట్టు కొమ్మకు తన పైటకొంగును వేలాడగట్టి తనని తాను 'ఉరి' తీసుకుంది నీల!

5

"నీలలేని ప్రపంచం నాకొద్దు. నన్ను విడుదల చెయ్యకండి." అని మొరపెట్టుకొన్నా ఆరునెలల కాలం పూర్తయిన కారణంగా సంగ్యా విడుదల కాబడ్డాడు.

అతడు తిన్నగా నీల సమాధిని సమీపించి చిన్న పిల్లాడిలాగా రోదించాడు. నీలతో కలసి అతడు సంచరించిన ప్రదేశాలన్నీ ఆమెను గుర్తుకుతెచ్చి అతడ్ని తీరని మనస్తాపానికి గురిచేశాయి.

అప్పటికి లంబాడీలంతా ఆ వూరు వదలిపెట్టిపోయారు. ఇక అతడికి ఆ వూళ్లో 'నా' అనేవాళ్ళెవరూ లేరు. అయినా నీల జ్ఞాపకాలు అతణ్ణి ఆ వూరినించి కదలనీయలేదు.

సంస్కారంలేని అతడిజుట్టూ బట్టలూ, పోషణలేని శరీరం, భయంకరమైన అతడి మౌనం చూసి అంతా అతడికి మతిస్థిమితం తప్పిందని చెప్పుకోవడం ప్రారంభించారు.

ఎవరైనా పెడితే తింటున్నాడు లేకపోతే సత్రంలోనో దేవాలయం అరుగులమీదనో పడుకుంటున్నాడు.

ఒకరోజు వెంకటరెడ్డిగారు వూళ్ళోకివస్తూ కాలపవంతెన మీద కూర్చునివున్న సంగ్యాని గుర్తుపట్టి కుశల ప్రశ్నలు వేశాడు. తర్వాత మెల్లగా అనునయించి దొంగతనం జరిగిన రాత్రి అసలు ఏం జరిగిందో ఆరాతీశాడు. చెయ్యనినేరానికి శిక్ష అనుభవించిన సంగ్యాపై ఆయనకి ఎంతో జాలి కలిగింది.

ఫలితంగా ఆయన ఆ సాయంత్రం సోముల్ని పిలిచి ఆ యేటితో అతడికి తన పొలంతో సంబంధం తీరిపోయిందని చెప్పి అకౌంటు సెటిల్ చేసేశాడు. సంగ్యాని తిరిగి మామూలు మనిషిని చేసి అతడికి ఉండడానికి ఒక చిన్నగది కట్టించి, పొలం పర్యవేక్షణ అతడికప్పగించి అప్పుడప్పుడు తను వచ్చి చూచుకుంటూ స్వంత వ్యవసాయం చెయ్యసాగేడు రెడ్డిగారు.

గత పదేళ్ళుగా రెడ్డిగారి పొలాన్ని తన స్వంతపొలంగా భావించి ఎంతో 'లాభం' పొందిన సోములుకి ఒక్కసారిగా తనను తొలగించి సంగ్యాకి పట్టం కట్టినందుకు పట్టరాని కోపం కలిగింది. ఓ ముక్కూ మొహం తెలియని లంబాడీ తనకి వ్యతిరేకంగా నిలబడి పొలం ఎలా చేస్తాడో చూస్తానన్నాడు సోములు.

రోజులు గడుస్తున్నకొద్దీ సోములుకి సంగ్యాపై ద్వేషం అధికం కాజొచ్చింది.

ఫుడ్ కార్పొరేషన్‌లో కూలిపనికెళ్ళిన సోములుకి ఓ రోజు మెరుపులాంటి ఆలోచనొచ్చింది. ఈ దెబ్బతో సంగ్యాని పొలంనుంచేకాదు ఏకంగా ఈ భూమినించే

తప్పించెయ్యవచ్చు.

ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో నిల్వచేసే ధాన్యం బస్తాలకి ఎలుకలు పెద్ద బెడద. ఆ ఎలకలతో బాటు బియ్యానికి పట్టే చిన్న చిన్న పురుగుల్ని కూడా సమూలంగా నాశనం చేసేటందుకు రెండుమూడు నెలలకొకసారి క్రిమి సంహారి అయిన "ఇ. డి. బి." మందుని ఉపయోగిస్తారు.

గోడౌన్ తలుపులన్నీ బంధించి లోపలిగాలి బైటకు రాకుండా వాయుదిగ్బంధం చేసి గోడౌన్‌లో అక్కడా అక్కడా పెట్టబడిన ఇ. డి. బి. టాబ్లెట్లు సుమారు అర్ధ గంట తరువాత ఓ విధమైన విషవాయువును ఉత్పత్తి చేస్తాయి. కొద్ది నిమిషాలలో గోడౌన్ అంతా విషవాయు వుతో నిండిపోయి అందులో ఉండే మొత్తం జీవరాశి సమూలంగా నాశనమైపోతుంది.

ఈ ప్రక్రియ. ఆ మందు ప్రభావం తరచుగా అక్కడకు పనిచేయడానికి వెళ్ళే సోములుకు బాగా తెలుసు.

తగిన సమయం చూసి అధికారుల కళ్ళుగప్పి ఒక టాబ్లెట్ పాకెట్‌ని సంగ్రహించాడు సోములు.

తన చేతులకి మట్టి అంటకుండా సంగ్యాని ఒదిలించుకునే అవకాశం కోసం ఎదురుచూస్తున్న అతడికి గ్రామదేవత నూకాలమ్మ జాతరరోజు ఓ వరమయ్యింది.

ఊళ్ళో ఆడామగా పిల్లా జెల్లా అందరూ అమ్మవారి జాతరలో కోలాహలంగా వున్నారు. ఆ రాత్రి ఎవరికీ నిద్ర ల్లేవు. అమ్మవారి గరగలెత్తుకుని ఒళ్ళంతా పసుపు పూసు కుని చిందులు తొక్కే భక్తులూ పూనకాలతో జుట్టు విర బోసుకుని ఊగిపోయే భక్తురాళ్ళూ భజనలు చేస్తూ పరవశించి పోయే ముక్తికాముకులూ, భోగం మేళాల్లోని అమ్మాయిల

దాన్యులకి లయలువేసే రక్తి కాముకులూ, కళాపోషకులూ, జూదగాళ్ళూ, 'మద్య' తరగతి దేవదాసులూ మొత్తం మీద సర్వజన మనోరంజకమైన రోజది.

రాత్రి పదకొండయింది. నిద్ర కాగలేని బలహీను లొక్కొక్కరూ ఇళ్ళకు చేరుతున్నారు.

ఇంటికి తాళంపెట్టి మెల్లగా బైటికొచ్చాడు సోములు. అతడు తిన్నగా ఊరిచివరనున్న సంగ్యా ఇంటివైపు నడక సాగించాడు. తన నెవరూ గమనించడం లేదని నిర్ధారించు కుని మెల్లగా సంగ్యా గదిని సమీపించి కిటికీలోంచి లోప లికి తొంగిచూసిన సోములు తన పథకం సులభంగా పారు తున్నందుకు తన అదృష్టాన్ని పొగుడుకున్నాడు. లోపల మంచంమీద దుప్పటీ కప్పుకుని పడుకుని వున్న సంగ్యా గుడ్డిదీపం వెలుగులో కనిపించాడు.

ఒక క్రిమినాశని టాబ్లెట్ ప్యాకెట్ చింపి దానిని లోపల పడేటట్టు విసిరిన సోములు—తర్వాత చప్పుడు చెయ్యకుండా కిటికీ తలుపులు మూసి మరల తీయబడకుండా వుండడానికి బైటనించి తాడుతో కిటికీ ఊచలకు కలిపి గట్టిగా కట్టేసి వీధితలుపు గడియపెట్టాడు.

ఎవరైనా అతడి అరుపులు విని సహాయానికి రావచ్చు ననే అనుమానంతో తలుపు గడియనికూడా తాళ్ళతో కట్టేసి ఇష్టం వచ్చినట్లు ముడులువేశాడు. చుట్టూ కలియజూసి తృప్తిగా అక్కడ నుంచి జారుకున్నాడు.

6

శివాలయం అరుగుమీద ముసుగుపెట్టి పడుకున్న సోము లికి జాతర వాయిద్యాలు గుడిని సమీపించేసరికి హఠాత్తుగా మెళకువొచ్చింది. లేచి అమ్మవారికి ఓ నమస్కారంచేశాడు.

"ఎరా సోములూ ఇక్కడున్నావా? నీగురించి రాత్రిరి

నించి వెతుకుతున్నా" అన్నాడు ఓ రైతుమిత్రుడు.

గుండె జల్లుమంది సోములికి తను చేసిన వెధవపని బైటికి పొక్కిందేమోనని

"దేనికీ? ఇక్కడే పడుకున్నాగా రాత్తిరినించీ!"

"చీట్లపేకలో తగవొచ్చి ఆ గంగరాజుగాడి కొడుకూ మీ నారాయణగాడూ రాత్రి చిత్తుగా తన్నుకున్నారు. బోది కట్టేపి వస్తూ వస్తూ స్కూలు దగ్గిర ఏదో గొడవవుతోందని పోయి చూస్తే వీళ్ళు! నారాయణగాడికి దెబ్బతగిలి కాలు వాచింది. శేషాచారి ఇంటికి తీసికెళ్ళి మందిప్పించి పడుకో బెట్టి నీకోసం జాతర్లో వెతికా. ఇల్లుచూస్తే తాళం పెట్టి వుంది" అన్నాడు రైతు.

"ఆ గాడిదకొడుకులికి ఇక్కడ వైభవంగా జాతరవు తుంటే చీట్లపేక కావల్సొచ్చిందా? ఎక్కడ చచ్చాడు మా నారిగాడూ?" చుట్ట వెలిగించి అడిగాడు సోములు.

"శేషాచారి మందిచ్చాక నడవలేక పోతున్నా మామా వా అని ఏడుస్తావుంటే....ఆ....అదేదీ...ఆ సంగ్యాగాడి గదిలో పడుకోబెట్టి దుప్పటి కప్పొచ్చా. ఏ భయం లేదులే. తెల్లారే సరికి సర్దుకుంటుంది. పాపం ఆ సంగ్యాగాడు చిరాకు పడ కుండా లేచి సత్రంలో పడుకుంటానని చెప్పి లేచెళ్లాడు."

"సంగ్యాగాడి గదిలోనా? ఎంత సేపయిందిరా ఆడ్ని అక్కడ పడుకోబెట్టి?" గుండెలు గుబగుబ లాడేయి సోములుకి.

"అబ్బో ఇప్పుడా? రాత్రి తొమ్మిదో పదో అవుతుంది"

"ఓర్నాయనో నా కొంప కొల్లేరయిపోయిందిరో దేవుడో" అంటూ పెడబొబ్బలెట్టుకుంటూ చీకట్లోకి పరుగు తీసిన సోములు వంక అర్థం కానట్టు చూస్తూ నిలబడి పోయాడు ఆ రైతు. □

ముగ్గురూ ముగ్గురే

ఎమ్.వి.వి. సత్యనారాయణ



జైలర్ ప్రకాశం సెంట్రల్ జెయిలు గేటులోంచి యివతలకు వచ్చాడు. సెంట్రీని పలకరింపుగా చూశాడు. దారిన పోతోన్న ఖాళీటాక్సీని పిలిచి ఎక్కి కూర్చున్నాడు.

"రివర్స్ చెయ్యి. డాక్టర్ రమాపతి డిస్పెన్సరీకి

పోనివ్వు" అన్నాడు ప్రకాశం.

టాక్సీ రివ్వున ఆశీలుమెట్ట రోడ్డులో పరుగెత్తుతోంది. వెనకసీటులో వాలి కూర్చున్నాడు ప్రకాశం. వుండటం టాక్సీలో వున్నాడు కానీ అతడి మనసు అప్పుడే డిస్పెన్సరీలో ప్రవేశించి జ్యోతి పడుకున్న బెడ్ చుట్టూ గిరికీలు కొడుతోంది. ప్రకాశం భార్య జ్యోతి వారం క్రితం జబ్బు పడింది.

జ్యోతికి వారంరోజులలో నయమైపోతుందని చెప్పాడు డా॥ రామాపతి. అతని హస్తవాసి మంచిదని నగరంలో పేరుంది. రమాపతి బంధువెవరో జెయిలుపాలయిన సందర్భంలో ప్రకాశానికి డా॥ రమాపతి పరిచయమయాడు.

డైరీఫారం యివతల రమాపతి డిస్పెన్సరీ ముందు టాక్సీ ఆగింది. ప్రకాశం బాడుగ చెల్లించి డిస్పెన్సరీ భవనంలోకి నడిచాడు. నడవాలోంచి గదిలోకి ప్రవేశించబోతూ ఆగాడు.

జ్యోతి గదిలోంచి మాటలు వినిపిస్తోన్నాయి.

"ఎలావుంది జ్యోతీ?" మగగొంతు అడుగుతోంది.

జ్యోతి నవ్వినట్టుంది. "మీ చెయ్యిపడ్డాక రోగం పారిపోతుంది అంటారు ఆ మాట నిజమయింది!" అంది జ్యోతి.

డా॥ రమాపతి పకపక నవ్వాడు.

"ఎంతకాలం వుంటావు జ్యోతీ?"

"మీ యిష్టం. వైద్యం మీది! రోగం నాది!"

ప్రకాశం నుదురు చిట్లించాడు. వాళ్ళ సంభాషణలో కొంత చనువుంది. డాక్టర్‌కీ, రోగికీ వుండవలసినంత సహజంగా లేదు. లేక తనది కేవలం భ్రమేనా?

డా॥ రమాపతి హుషారుగా గుమ్మంలోకి వచ్చాడు.

ప్రకాశాన్ని చూచి క్షణంపాటు తొట్రుపడి మరుక్షణంలోనే తేరుకున్నాడు.

"మీరా, రండి! ఇక్కడే నిలబడిపోయారు!" అన్నాడు రమాపతి.

ప్రకాశం లోపలికి నడిచాడు. అంతసేపూ ఆనందంగా వున్న జ్యోతి మొహం క్షణంసేపు మార్పు పొందింది. తిరిగి భర్తను పలకరింపుగా చూచింది. డాక్టర్ యిద్దరి వైపూ అదోరకంగా చూచి నడవాలోకి వెళ్ళిపోయాడు.

"రండి; కూర్చోండి!" అంది జ్యోతి.

ప్రకాశం ఆమె మొహంలోకి సూటిగా చూశాడు. ఆమె మొహం నిర్మలంగా వుంది. తాను పొరబడ్డాడేమో! ఈ పదిహేను రోజుల సాహచర్యంలో జ్యోతి కాస్త చనువు తీసుకుందేమో!

స్టూలు లాక్కుని కూర్చున్నాడు ప్రకాశం.

"బాబు ఏం చేస్తున్నాడు?" అడిగింది జ్యోతి.

"బాగానే వున్నాడు!"

"స్కూలుకు వెళ్ళాడా?"

"వూఁ!"

ఆమె అడిగిన ప్రశ్నలకు సమాధానం యిస్తున్నాడేకాని ప్రకాశం మనసు రకరకాల ఆలోచనలతో మునిగి తేలు తోంది.

"ఏమిటలా వున్నారు?" అంది జ్యోతి చేయిచాపి అందు కుంటూ.

"ఏం? ఎలా వున్నాను?"

"ఏదో ఆలోచనల్లో ...."

"అబ్బే ...."

నర్స్ భోజనం తీసుకువచ్చింది. జ్యోతి బెడ్ దిగి

చేతులు కడుక్కుని వచ్చింది. "మీకుకూడా ఒక మీల్స్ చెప్పనా?" అంది.

"వద్దు. వంటమనిషి యింట్లో చేస్తుంది కదా!"

జ్యోతి తినడం మొదలుపెట్టింది. ప్రకాశం మధ్యలో వెళ్ళిపోయాడు. అతడు యిటు వెళ్ళగానే అటు డా॥ రమాపతి వచ్చాడు.

"ఏమంటాడు మీ ఆయన?" అన్నాడు రమాపతి.

"నాకు భయంగా వున్నదండి! మా ఆయన అనుమానంగా చూశారు. ఏదో ఆలోచించుకుంటూ మాట్లాడారు!"

"నీకేం భయంలేదు. కంగారుపడక!"

"నేను తప్పుచేస్తున్నానేమో ననిపిస్తోంది!"

డా॥ రమాపతి ఆమె చెక్కిళ్ళు నిమిరాడు. నుదుటిమీద ముద్దుపెట్టుకున్నాడు. బలంగా కౌగలించుకున్నాడు. ఆమె ఎడంచేతిని అతడిచుట్టూ వేసింది.

గాజుఅద్దాల కిటికీలోంచి రెండు కళ్ళు వాళ్ళను పరిశీలిస్తోన్నట్టు వాళ్ళిద్దరికీ తెలియదు.

2

డా॥ రమాపతి స్ప్రింగ్‌డోర్సు తెరచుకుని తన గదిలోకి నడిచాడు. బల్లకివతల ప్రక్క కూర్చున్న ఆకారాన్ని చూచి వులిక్కిపడ్డాడు.

"మీరా? ఎంతసేపయింది వచ్చి?" అన్నాడు.

ప్రకాశం మందహాసం చేసి, "ఇప్పుడే!" అన్నాడు.

"జ్యోతిగారికి నీరసం తగ్గిపోయింది. రోగం తగ్గిపోయాక మందులు పనిచేసిన తీరుమీద శరీరంలో నిస్సత్తువ వస్తుంది ఇప్పుడు అదికూడా తగ్గిపోయింది. నౌ షియీజ్ ఆల్‌రైట్!"

"థాంక్స్ డాక్టర్‌గారూ! జ్యోతిని కొత్తమనిషి చేశారు

మీరు."

"దానిదేముంది? రోగికూడా సహకరించాలి కదా!"

ప్రకాశం తలూపి, జేబులోంచి కరెన్సీ నోట్లు తీసి అందించాడు. డాక్టర్ నవ్వి అందుకున్నాడు.

"మీరిక్కడే వుండండి! నేను యిద్దరు పేషెంట్లను చూచి వచ్చి మీకు డిస్చార్జి వుత్తరం యిస్తాను!" అంటూ రమాపతి బయటకు వెళ్ళాడు. పావుగంట తర్వాత తన గదికి వచ్చాడు. డిస్చార్జి వుత్తరం రాసియిచ్చాడు.

ప్రకాశం భార్య వుండేగదికి వెళ్ళాడు. ఆమె తయారయి సిద్ధంగావుంది. ఫ్లాస్కూ, సీసాలూ, గ్లాసూ, గ్లూకోజ్ పాకెట్లూ, చీరలూ, టవలూ ప్లాస్టిక్ బుట్టలో సర్దుకుంది. భుజానికి హాండ్‌బాగ్ తగిలించుకుంది.

"వెళ్దామా?" అన్నాడు ప్రకాశం.

వార్డ్ బోయ్ బుట్టను టాక్సీలో పెట్టాడు. జ్యోతీ, ప్రకాశం టాక్సీలో కూర్చున్న తర్వాత టాక్సీ కదిలింది. రమాపతి డిస్పెన్సరీ వాకిట్లోకివచ్చి చేతులూపాడు.

ప్రకాశం ముక్తసరిగా చెయ్యి వూపి లోపలకు లాక్కున్నాడు. జ్యోతి తలదించుకు కూర్చుంది. టాక్సీ యింటికి చేరుకునేవరకూ భార్యాభర్తలలో ఎవరూ మాట్లాడుకోలేదు.

ఇంట్లోకి వెళ్ళగానే జ్యోతి హేండ్‌బాగ్‌ను చిలక్కొయ్యకి తగిలించి బాత్‌రూంలోకి వెళ్ళింది. ఆమె స్నానం చేస్తోందని నిర్ధారించుకున్నాక ప్రకాశం హాండ్ బాగ్ తెరిచాడు.

చిన్న అరలో కరెన్సీనోట్లు వున్నాయి. జేబులోంచి కాగితం తీసి కరెన్సీనోట్ల నెంబర్లు పోల్చి చూసుకున్నాడు.

అతడి మొహం కోపంతో ఆవేశంతో ఎర్రబడింది. నోట్లో మామూలుగా సర్ది ఏమీ తెలియనట్టు కుర్చీలో కూలబడ్డాడు.

3

డా. రమాపతి చిరాకుగా వరండాలో పచార్లు చేస్తున్నాడు. తన శరీరంలోంచి ఒక భాగం పోగొట్టుకున్నవాడి లాగానో, తాను సంపాదించుకున్న అపురూపమైన వస్తువు ఎవరిపాలనో పడుతోన్నట్టుగానో అతడికి వెలితిగా వుంది. జీవితంలో ఏర్పడిన యీ వెలితి ఎప్పటికయినా నిండుతుందా.

డా. రమాపతి తల విదిలించాడు. ఆలోచనలు మెదడును కందిరీగల్లాగా చుట్టుముట్టి చీకాకు పెడుతున్నాయి.

"సార్! పోస్ట్ వచ్చింది!" అన్నాడు వార్డ్ బోయ్

డా. రమాపతి నిర్లక్ష్యంగా చూశాడు. "గదిలో వుంచు!" అన్నాడు. అంటూనే అతడి చేతిలోని టపావైపు చూశాడు. టపాలో గులాబీరంగు కవర్ అతడిని ఆకర్షించింది. కవర్ యివతలకు లాగాడు. కవర్ మీద ముత్యాల కోవలాంటి చేతిరాత వుంది. కవర్ కి ఎడంవైపు చిన్న సంతకం వుంది.

"... జ్యోతి ...."

డాక్టర్ రమాపతి గుండె క్షణంపాటు తుళ్ళి తిరిగి అసలు స్థానానికి వచ్చింది. కవర్ తీసుకుని, వార్డ్ బోయ్ ని పంపేశాడు. కవర్ తెరిచాడు. లేత నీలిరంగు కాగితం బయటపడింది. ముత్యాల కోవలాంటి అక్షరాలు చదవసాగాడు.

"ప్రియమైన డాక్టర్ గారూ!

నమస్కారం. మిమ్మల్ని చూశాక నాకు జీవితంలో ఏం పోగొట్టుకున్నానో తెలిసి వచ్చింది. ఎప్పుడూ పోలీసు

లతో, నేరస్థులతో చవకబారు మనుషులతో తిరగవలసిన నా భర్తతో, దర్జాగా తెల్లబట్టలతో ఖరీదైన రోగులతో తిరుగుతూ, కృతజ్ఞతాపూర్వక నమస్కారాలందుకుంటూన్న మీకూ వున్న తేడా ఏమిటో తెలిపి వచ్చింది.

మీ పరిచయ భాగ్యానికి మురిసిపోతూ....

—మీ. జ్యోతి."

డా. రమాపతి ఆనందంతో వుక్కిరి బిక్కిరయ్యాడు. వుత్తరం మరల మరల చదివాడు. ముద్దు పెట్టుకున్నాడు. ఆస్పత్రి సిబ్బందికి అవసరమైన సూచనలిచ్చి కారులో బయల్దేరాడు. లోకల్ డెలివరిలో తగిన సమయానికే అందింది వుత్తరం.

రమాపతి హుషారుగా సెంట్రల్ జెయిలుకి యివతల కారాపాడు మెల్లగా నడుచుకుంటూ క్వార్టర్స్‌వైపు వెళ్ళాడు. ప్రకాశం పేరుచూచి ఆగాడు. అతడి క్వార్టర్ తనకు తెలిసిందే! అయినా సంశయించి గుమ్మంవద్ద ఆగాడు. ప్రకాశం యింట్లో వున్నాడేమో! వుంటే ఏం? రోగిని చూడటానికి వచ్చినట్టు చెప్పుకోవచ్చు కదా?

గేటు తెరచి డా. రమాపతి వాకిట్లోకి నడిచాడు. వాకిట్లో నైట్‌క్వీన్ పొదలున్నాయి వాటికి అవతల జ్యోతి నిలబడి వుంది. తలంటుకున్నదేమో ఆమె జుత్తు ఆరబెట్టుకుంటోంది.

"జ్యోతీ!" అన్నాడు డా. రమాపతి.

జ్యోతి వులిక్కిపడి చూచింది. మరుక్షణంలో ఆమె మొహంలో వింత ఆనందం, వుద్వేగం, ఉత్తేజం చోటు చేసుకున్నాయి జ్యోతి చకచకా ముందుకు వచ్చింది. చేతులు చాపింది.

తాను పరాయి వ్యక్తిని ఆకర్షించుకు పోతూన్నట్టుగానీ,

ఈ సంబంధం చట్టం గానీ సమాజంగానీ ఆమోదించదనీ, తనకు మూడోతరగతి చదివే బాబు వున్నాడని గానీ — వాడిని రేపు సమాజం 'కులట కొడుక'ని చిన్నచూపు చూస్తుందని కానీ ఆమెలో సంకోచం కలగలేదు.

డా॥ రమాపతి ఆమె చేతులు అందిపుచ్చుకున్నాడు.

ఇద్దరూ యింట్లోకి నడిచారు.

4

డా॥ రమాపతి రోడ్డుమీదకు వచ్చాడు. హుషారుగా కారువైపు నడవసాగాడు జ్యోతితో అనుభవం సరికొత్తగా వుంది. సరోజతో యింతకాలం నుండీ సంసారం చేస్తున్నాడే కాని యిలాంటి వింత అనుభూతి కలిగినట్టు దాఖలా లేదు

కారు తలుపుతెరచి కూర్చున్నాడు డా॥ రమాపతి. రివర్స్‌చేసి కారును తోలసాగాడు. వెంకోజీపాలెం మలుపులో కారుకు ఆయిల్ టాంకర్ ఎదురయింది. డా॥ రమాపతి కారు వేగం తగ్గించబోయాడు. వేగం తగ్గలేదు. కారు ప్రక్కకు తిప్పబోయాడు. ప్రక్కకు తిరిగింది. బ్రేకు వేయబోయాడు. ఆశ్చర్యం! బ్రేకులు పనిచేయడంలేదు.

డా॥ రమాపతికి ముచ్చెమటలు పోశాయి. ఆయిల్ టాంకర్ తనమానాన తాను వస్తోంది. వుండేకొద్ది కారుకూ టాంకర్‌కూ మధ్యవుండే దూరం తగ్గుతోంది. టాంకర్ నడిపే డ్రయివర్ కనిపెట్టినట్టున్నాడు. టాంకర్‌ను ప్రక్కకు నడిపి బ్రేకువేశాడు.

డా॥ రమాపతి కారు సర్రున టాంకర్ ప్రక్కనుండి దూసుకుపోయింది. మలుపులో కొండ పొడుచుకు వచ్చి వుంటుంది అక్కడ. సరిగ్గా దాన్నే ఢీకొంది కారు. కారు మొత్తం కుదిపినట్టయింది. రోడ్డుకు అడ్డంతిరిగి చక్రాల

మీద యీడ్చుకుంటూ పోయింది. డ్రయివింగ్ సీట్లోంచి యివతల సీటుకు త్రుళ్ళిపోయాడు డా॥ రమాపతి.

కారు మరో గిరికీకొట్టి ఆగిపోయింది.

ఆయిల్‌టాంకర్ డ్రయివర్ అతినిర్లక్ష్యంగా కారువైపు చూపు విసిరి టాంకర్‌ను స్టార్ట్‌చేశాడు. జనం చోద్యంగా కారుచుట్టూ గుమిగూడసాగారు. డా॥ రమాపతికి చచ్చేటంత అవమానమయింది. ఆ ప్రాంతమంతటా అతడిని తెలియనివారు లేరు. ఇంతో అంతో ప్రతి ఒక్కరూ అతడి డిస్పెన్సరీతో పనిపడిన వాళ్ళే! వాళ్ళందరూ డాక్టర్‌గారిని సానుభూతిగా ప్రశ్నిస్తున్నారు.

వాళ్ళకు సమాధానాలిస్తున్నాడేకాని అతడి మనసంతా ప్రశ్నలతో నిండిపోయి వుంది.

కారుకు బ్రేకులు ఎలా ఫెయిలయ్యాయి? సెంట్రల్ జెయిలుకి యివతల కారు ఆపినపుడు బ్రేకులు బాగానే పని చేశాయి. కారు తిరిగి బయల్దేరినప్పుడే యీ తేడా వచ్చింది. ఎందుకిలా జరిగింది? బ్రేకులు ఎవరైనా పని చేయకుండా చేశారా? ఆ అవసరం ఎవరికి వుంది?

ప్రకాశం! ప్రకాశం తనమీద కసి పెంచుకున్నాడా? తన సంగతీ జ్యోతి సంగతీ అతడు గుర్తించివుంటాడు. అలాగే గంట క్రితం అతడి క్వార్టర్స్‌కి వెళ్ళడం కూడా గుర్తించి వుంటాడా? అయితే....అదే నిజమైతే....డా. రమాపతి యిక ఆలస్యం చేయదల్చుకోలేదు కారును రోడ్డుకి ప్రక్కగా నెట్టించి, దారిన పోయే ఖాళీ ఆటోలో సెంట్రల్ జెయిలుకి చేరుకున్నాడు. చకచక పరుగెత్తుతూ ప్రకాశం క్వార్టర్స్‌లో ప్రవేశించాడు. పెరట్లోంచి కదులుతూ యింటిని చుట్టి వచ్చాడు. పడక గదిలోంచి మాటలు వినిపిస్తోన్నాయి.

"నాకే పాపమూ తెలియదండి! నన్ను నమ్మండి!" అంటోంది జ్యోతి.

ప్రకాశం వికటంగా నవ్వాడు. "డాక్టర్ నీ కోసమే కారులో వచ్చాడు. మామూలు డాక్టర్‌గా కాదు. ప్రియుడిగా!" అంటున్నాడు.

"తప్పండీ! ఆయనను అలా అనుమానించకండి!"

"హుఁ! కేవలం డాక్టర్‌గా మాత్రమే వచ్చివుంటే నన్ను కూడా కలిసేవాడు. అతడు ఎప్పుడు వచ్చాడో తెలియదు. కారును చూశాను....హ్హ....హ్హ....నన్ను కలిసివుంటే అతడి కారుకు బ్రేకులు పనిచేయవని హెచ్చరించేవాడిని! అతడికా అదృష్టం కలగలేదు!"

"బ్రేకులు పనిచేయవా? ఏమయింది?"

"ఈపాటికి ఎక్కడో కారు పిప్పి అయివుంటుంది. అతడిని కనీసం గుర్తు పట్టలేని పద్ధతిలో ముద్ద అయి వుంటాడు."

జ్యోతి బావురుమంది. అరచేతులలో మొహం కప్పుకుంది. బోరున ఏడ్వడం మొదలుపెట్టింది.

"ఎందుకు ఏడుస్తావ్? మొగుడు చచ్చినదానిలాగా!"

"మీరు అన్యాయంగా ఒకరి ప్రాణం పొట్టన పెట్టుకున్నారు. మీకు ఆయనేం అపకారంజేశారు; అతడికీ భార్యా బిడ్డలుంటారు కదా!"

"నాకు లేడా కొడుకు! అతడు నా కాపురంలో చిచ్చు రేపడం దేనికి? అందుకే అనుభవించాడు. నేను అన్ని విషయాలూ నిర్ధారణ చేసుకున్న తర్వాతనే కారుకు బ్రేకులు పాడు చేశాను! పాపం మానవుడు, కారును రివర్స్ చేసుకుని వెళ్ళిపోయాడు. అతడి బతుకే రివర్స్ అయిపోయి వుంటుందని అతడు వూహించలేక పోయాడు."

జ్యోతి యింకా ఏడుస్తోంది.

ప్రకాశం ఆమెను చాచి లెంపకాయ కొట్టి బెడ్ మీదకు తోసేశాడు. తరువాత బయటికి నడిచాడు. డ్యూటీలోకి వెళ్ళిపోయాడు.

డా. రమాపతి చుట్టూ చూసుకుంటూ పడక గదిలోకి ప్రవేశించాడు. జ్యోతి తెల్లబోయింది. మాట రానట్టుగా నిర్ఘాంతపోయింది.

"మీరా? కలా? నిజమా!" అంది.

డా. రమాపతి ఆమెను సమీపించాడు.

5

"నాన్నగారూ! నాన్నగారూ!" రమేష్ లేపాడు.

ప్రకాశం బెడ్ మీద ఒత్తిగిలాడు. ఒళ్ళంతా నొప్పులుగా వుంది. నాలుక పిడచకట్టుకుపోతోంది. గుండెల్లోంచి ఆరాటం తోసుకువస్తోంది.

కళ్ళు తెరచి కొడుకును చూశాడు.

"నాకు షూ పాలిష్ చేసిపెట్టండి నాన్నగారూ!" అన్నాడు వాడు.

ప్రకాశం అప్పుడు వాచీ చూసుకున్నాడు. ఎనిమిదయింది. ఉలిక్కిపడ్డాడు. తాను యింతసేపు ఎలా నిద్రపోయాడు? ఉదయాన్నే సెంట్రల్ జెయిలుకి వెళ్ళవలసిన పనివుంది. అందుకే వాచీని చేతికే వుంచుకున్నాడు. రాత్రి త్వరగానే పడుకున్నాడు. అయినా యింతసేపటివరకూ ఎందుకు మెలకువరాలేదు. తన కేమయింది?

అతి కష్టంమీద లేచి బెడ్ మీద కూర్చున్నాడు. కొడుకు అతడి చెయ్యి పుచ్చుకున్నాడు. చప్పున చేతిని వెనక్కులాక్కున్నాడు. ప్రకాశం ఒళ్ళు కాలుతోంది. కొడుకు భయపడిపోయాడు.

"అమ్మా, అమ్మా! నాన్నగారికి వొంట్లో బాగా లేదమ్మా!" అన్నాడు.

జ్యోతి పరుగెత్తుకు వచ్చింది. భర్త నుదుటిమీద చెయ్యివేసి చూచింది. గదిలోకి పరుగెత్తుకు వెళ్ళిపోయి బార్లీ నీటితో తిరిగివచ్చింది. కొడుకును కాన్వెంటుకు పంపించాక భర్తదగ్గరనే కూర్చుండిపోయింది. దగ్గరలో వున్న డాక్టర్‌కు కబురుపెట్టింది. డాక్టర్ రాసియిచ్చిన మందులు తెప్పించి వాడుతోంది. బార్లీ యిస్తోంది.

సాయంకాలానికి ప్రకాశం పరిస్థితి క్షీణించిపోయింది. అతడిని జనరల్ ఆస్పత్రికి తరలించారు.

డా. రమాపతి అతడిని ఆ రాత్రి ఆసుపత్రిలో చూడ వచ్చాడు.

"ఏమిటిది? ఏమయింది? నాకు కబురు చెప్పలేదేం?" అన్నాడతడు.

ప్రకాశం అతడిని చుర చుర చూచి, తల తిప్పు కున్నాడు.

జ్యోతి ఇద్దరినీ మార్చి మార్చి చూస్తోంది.

"బార్లీ క్రమం తప్పకుండా యిస్తున్నాను! అయినా తేరుకోలేదు. మందులు కూడా క్రమంగా వాడుతున్నాను" అంది జ్యోతి.

డా. రమాపతి బయటికి వెళ్ళిపోయాడు.

ప్రకాశం నిద్రకు పడినట్టు జ్యోతి నిర్ధారించుకుంది. బయటికి నడిచింది.

ప్రకాశం మెల్లగా కళ్ళు తెరిచాడు. పాంటు జేబు లోంచి తెల్లకాగితం తీశాడు. కాగితంమీద ఏ సమయంలో ఏ మందు వాడాలో రాసివుంది. అది డాక్టర్ రమాపతి రాత. సందేహంలేదు. అతడు రాసినవన్నీ విషాలే! ప్రతి

గంటకు ఆ మాత్రలను బార్లీలో కలిపియివ్వమని రాశాడు. ఆ కాగితం తనకు ఆలస్యంగా దొరికింది. లేకపోతే బార్లీని అంత క్రమం తప్పకుండా తాగేవాడు కాదు.

రాత్రి నిద్రపోయే ముందు నిమ్మమజ్జిగ యిచ్చింది జ్యోతి. నిమ్మమజ్జిగలో బాగా వెగటుగా వున్న విషం కలిపి యిచ్చివుంటుంది. తెల్లవారేసరికి అది తన శరీరం మీద తీవ్రమైన ప్రభావం చూపించింది.

జ్యోతి, రమాపతి కలసి పన్నిన కుట్ర తనకు తెలిసింది కాబట్టే తాను జనరల్ ఆస్పత్రికి తరలించుకోవడానికి వీలు కల్పించుకున్నాడు. కాని సమయం మించిపోయింది. తన వొంట్లో మూత్రపిండాలూ, కాలేయమూ, మెదడులో హెచ్చు భాగమూ చెడిపోయివున్నట్టు చీఫ్ సర్జన్ చెప్పాడు.

ప్రకాశం నిట్టూర్చాడు. తన వొంట్లో వున్న మొత్తం శక్తిని కూడగట్టుకున్నాడు. గదిలో ఎవరూ లేరు. మెల్లగా మెట్లు దిగాడు. రమాపతీ, జ్యోతీ నడవాలో మాట్లాడు కుంటున్నారు.

"కొత్తకారు తీసుకు వచ్చాను. కొద్దిసేపు అలా తిరిగి వద్దాం! నీకూ మనసు బాగుంటుంది!" అంటున్నాడు డా॥ రమాపతి.

"నా భర్తవద్ద ఎవరూ లేరు!"

"హుం! ఏమైపోతాడు! అతడి వొంట్లో అన్ని ప్రధాన మైన భాగాలూ కొద్దిసేపట్లోనే చచ్చుబడిపోతాయి!"

"నిజంగా!" ఆమె గొంతులో సంతోషం!

"రేపు వుదయానికి పీడాపోయె!"

"ఎంత మంచివార్త! ఒక్కసారి పైకివెళ్ళి చూసి వస్తాను!"

"అలాగే!"

జ్యోతి వెనక్కి తిరిగింది. ప్రకాశం యింకా అక్కడే వుండివుంటే ఆమెకళ్ళ పడిపోయివుండేవాడే! అక్కడ లేడు.

జ్యోతి పది నిమిషాల్లో తిరిగి వచ్చింది.

"నా భర్త లేడు!" అంది.

"లేడా! యిక లేనే లేడా?"

"బెడ్ మీద లేడు!"

"కమాన్ కారులో వెళ్దాం!"

జ్యోతి అతడిచేతిలో చెయ్యివేసి నడవసాగింది.

ఇద్దరూ కొత్తకారులో ప్రక్క ప్రక్కనే కూర్చు న్నారు. డా. రమాపతి కారు డ్రయివ్ చేయసాగాడు. కారు బీచ్ రోడ్డుకి మళ్ళింది.

"క్వాలిటీలో ఐస్ క్రీం తిందాం!" అంది జ్యోతి.

డా. రమాపతి కారు ఆపబోయాడు. కారు ఆగలేదు. బ్రేకులు పనిచేయడంలేదు. వదులుగా తిరుగుతున్నాయి.

"ఏమిటిది? ఏమయింది?" అరచింది జ్యోతి.

"ఏం కాలేదు?"

ఇద్దరూ వులిక్కిపడ్డారు. వెనకసీటులో ఆకారం కది లింది. కారు వేగంగా పరుగెత్తుతోంది. దారికి అడ్డంగా ఆపి వుంది క్వారీలారీ.

ఆకారం చెయ్యిచాపి రమాపతి జుత్తుపట్టుకుని వెనక్కి వంచాడు. జ్యోతి కెవ్వుమంది. కారు లారీని ఢీ కొట్టింది. లారీలోంచి కొన్ని రాళ్ళు తుళ్ళి రోడ్డుమీదకు పరుగెత్తాయి.

కారు ఇంజన్ అంటుకుని మండుతోంది.

ప్రకాశం పిచ్చిగా వెనకసీటులో పగలబడి నవ్వుకుంటు న్నాడు. □

ఓ హత్యాకథ

ప్రతాప రవిశంకర్

"మీరెప్పుడైనా హత్యచేశారా?"

"జోక్ చేస్తున్నారా?" నవ్వుతూ అడిగాను.

"కాదు. నిజంగానే అడుగుతున్నాను. ఇప్పుడు చెప్పండి. ఎప్పుడైనా మీరు ఎవర్నయినా హత్యచేశారా??"

మళ్ళీ అడిగాడు భగవాన్‌దాసు.

"లేదు. ఎందుకిలా అడిగారు? పోనీ మీరెవర్నయినా హత్యచేశారా?" ఈసారికూడా అదే నవ్వుతో అడిగాను.

"అవును"

"తప్పకుండా ఇది జోక్" టేబిల్‌మీద నల్లని గుర్రం బొమ్మ వున్న గాజుగ్లాసును ఎత్తి అందులో వున్న ఎర్రని మందును తాగాను—తాగుతూ అతడికేసి చూస్తే అతడి కళ్ళు ఎరగా వున్నాయి.

"ఐతే ఒక హత్యచెయ్యటం జోక్ అంటారా" బాటిల్లో బ్రాందీని మరల నా గ్లాసులో వంచుతూ అడిగాడు.

అతడి చెయ్యి వొణుకుతోంది.

"కాదు. హత్యచెయ్యటం సీరియస్ మేటర్....కాని మీరు హత్యచేశారని చెప్పటం నిజంగా జోక్."

సిగరెట్టు వెలిగిస్తుంటే అతను నా చెయ్యి పట్టుకుని "ఐతే మీరు నమ్మనంటారా?" అన్నాడు నా కళ్ళల్లోకి సూటిగా చూసి.

ఇద్దరు మనుషులు బార్‌లో కూర్చుని తాగుతున్నప్పుడు ఏ సంభాషణ అయినా చివరికి కొంత ఇబ్బంది వాతావరణానికి దారితెస్తుంది—ముఖ్యంగా దొంగతనాలు — మానభంగాలు—హత్యల గురించిన సంభాషణ మరింతగా.

అతను తిరిగి ఏదో మాట్లాబోయేంతలో "ష్....ఈ విషయం నిజంగా జరిగినదే ఐతే ఇక్కడ మాట్లాడటం బావుండదు. మనకు ప్రయివసీ ముఖ్యం. సెపరేట్‌గా ఒక కేబిన్‌లో కూర్చుని మాట్లాడుకుందాం. ఏమంటారు?" అన్నాను.

"యు ఆర్ రైట్. గోడలకే చెవులుంటాయి. మనుషులకు తప్పకుండా" అంటూ ఒక్కసారి అటూ ఇటూ

చూశాడు.

కొంచెం దగ్గరగానే వున్న మరో టేబిల్ ముందు కూర్చున్న ముగ్గురి మనుషుల్లో ఇద్దరు మమ్మల్ని కొంచెం క్యూరియస్‌గా చూస్తున్నారు.

బేరర్‌ని పిల్చాను.

ఖాళీగా వున్న కేబిన్‌లోకి అక్కడున్న సామ(గిని సర్దమని చెప్పాను.

ఒక్కసారి అతను హాల్లోనించి బయటకువెళ్ళి వరుసగా వున్న కేబిన్లన్నీ చూసొచ్చి "రండి" అన్నాడు.

మూడు నిమిషాల్లో భగవాన్‌దాసు—నేను మసగ్గా దీపం కాంతి నిండిన కేబిన్‌లోకి వెళ్ళిపోయాము.

"బాటిల్ ఖాళీ అయ్యింది" భగవాన్‌దాసు సీసాను బోర్లించి నవ్వుతూ అన్నాడు.

అతడి పళ్ళు కత్తెర వేసినట్టుగా-తెగినట్టుగా వున్నాయి. కిందిపళ్ళలో ఒకటి మిగిలిన వాటికంటే పొడవుగా వుంది.

"ఇలా మనం బ్రాందీని కన్‌స్యూమ్ చేస్తూ వుంటే మన పర్సుకూడా ఖాళీ అవుతుంది" అన్నాను సిగరెట్‌ను యాష్ ట్రేలో నొక్కి.

"గుడ్ జోక్" పెద్దగా నవ్వాడు భగవాన్‌దాసు.

"జోక్ అంటే ఇదికాదు. ఇంతకు ముందు మీరు చెప్పారు గుర్తుందా? మీరు హత్యచేశారని అది జోక్"

అతను బిగుసుకుపోయాడు.

కనుబొమలు ముడిచి కళ్ళు చించుకుని చూస్తూ "ఏమిటి—మీరు నిజంగానే ఆ విషయాన్ని జోక్‌గా తీసుకుంటున్నారా?" అన్నాడు.

ఇంతలోనే వచ్చాడు బేరర్.

"హాఫ్ బాటిల్ బ్రాందీ ... మటన్ ఫ్రయ్....ఎగ్

సమోసా ఒక ప్యాకెట్ కేప్‌స్టన్ సిగరెట్లు" అన్నాడు అతను.

నవ్వి "మరో రెండు గంటలవరకూ మనం ఈ బార్‌ను వదిలివెళ్ళే అవకాశం లేదు" అన్నాను.

"ముందీ విషయం చెప్పండి. మొదటిసారిగా నేను చేసిన హత్యగురించి మీతో చెప్పాను. కాని మీరు నమ్మడం లేదు. ఎందుకు? నేనలాంటి మనిషిగా కనిపించటం లేదా?"

"ఎగ్జాక్ట్‌లీ....మీరు—నేను మనుషుల్ని హత్యచేసేవాళ్ళ మంటే ఎవ్వరూ నమ్మరు. ఒకవేళ మీరు చెప్పే హత్య జంతువుల గురించినదైతే నేను తప్పక నమ్ముతాను."

ఇంకోసారి నవ్వేడు భగవాన్‌దాసు.

నా ముందు వున్న పనామా సిగరెట్టు పెట్టెలో చివరి సిగరెట్టును వెలిగించుకుని "బ్రాందీ రాని వ్వండి....అసలు కథేమిటో మీకే తెలుస్తుంది" అన్నాడు.

భగవాన్‌దాసు సన్నగా ఎండిపోయినట్టుగా వుంటాడు. అతను జుట్టును పూర్తిగా వెనక్కి దువ్వుకుంటాడు అతడి జుట్టు వొత్తుగా వుండదు. పైన తిరుగుతున్న బాదల్ ఫ్యాను గాలికి ఆ జుట్టు వుండుండి కదులుతోంది.

బేరర్ అన్నీ మోసుకొచ్చాడు.

మటన్ ఫ్రయ్ సువాసనలు వెదజల్లుతోంది.

ఆరునెలలుగా మేము తరచు అదే బార్‌కు వస్తున్న కారణంగా బేరర్‌కూడా మాపట్ల ప్రత్యేకమైన ఇంట్రెస్టు తీసుకుంటున్నాడని తెలుసు. రెగ్యులర్ కస్టమర్ల విషయంలో బేరర్‌లు జాగ్రత్తగానే వుంటారు. భగవాన్‌దాసు గురించి ఆ బార్‌లో పనిచేసే బేరర్లందరికీ తెలుసు. ఒకసారి ఎగ్ సూప్ బాగాలేదని మేనేజర్ని పిలిచి గొప్ప గొడవచేశాడు.

ఈసారి బేరర్ బాటిల్ తెరిచిన తర్వాత నల్లగుర్రాల

బొమ్మలున్న గ్లాసుల్లోకి బ్రాందీ వొంచాను.

ముందుగా మటన్ ఫ్రయ్ మీదకు ఎగబడ్డాడు అతను. ఎగ్‌సమోసాను తీసుకున్నాను.

ఒక్కసారి అన్నాడు భగవాన్‌దాసు—"నా పర్సనాలిటీ ఇంత వీక్‌గా వున్నదా? కాని నాలో ఇద్దరు మనుషుల బలం వుంది. అంతకు మించిన గుండెధైర్యం వుంది."

"నిజంగానా?"

"అవును. ఒక నేరం చెయ్యటానికి గుండెధైర్యం చాలా కావాలి. హత్య చెయ్యటానికి అది తప్పకుండా అవసరం." గ్లాసెత్తి కొంచెంగా గొంతులో ఒంచుకుని "బావుంది ఈ బార్‌వాళ్ళు మనల్ని మోసగించటంలేదు. ఇది కల్తీమందు కాదు" అన్నాడు.

విసుగ్గా వుంది నాకు. భగవాన్‌దాసు అసలు కథ మొదలు పెట్టటంలేదు. సస్పెన్సులో వుంచుతున్నాడు.

"ఇప్పుడు చెబుతాను. ఐతే ఒక్క షరతు. అంతా విని నువ్వు దీన్ని కథ అనకూడదు. ఎందుకంటే ఇది నూటికి నూరుపాళ్ళు నిజం బ్రాందీ తాగిన వాడెవడూ అబద్ధం చెప్పడు. ఈ నల్లగుర్రం మీద ఒట్టు."

మళ్ళీ ఇలా చెప్పాడు—

"ఏడాది క్రితం స్వరూప అనే అమ్మాయితో నాకు పరిచయమయ్యింది. ఆ అమ్మాయి యూనివర్‌సిటీలో బియ్యే చదువుతోంది. అసలు ఎలా పరిచయమయిందో చెప్పమంటావా?"

నవ్వాను.

"మీ యిష్టం.... వినటానికి నాకు అభ్యంతరం లేదు."

"ఆల్‌రైట్. అదికూడా చెబుతాను. ఒకసారి యూనివర్‌సిటీకి వెళ్ళే బస్సులో ఎక్కాను. ఒక స్టాపులో

స్వరూప ఎక్కింది. అప్పుడామె అందం విరిసిన గులాబిలా వుంది. ఎక్కడా ఖాళీలేక నిల్చొంది. సింగిల్ సీట్లో కూర్చున్న నేను నిల్చొని ఆమెను కూర్చోమన్నాను— కూర్చుంటూ థాంక్స్ చెప్పింది.

"ఆశ్చర్యం....ఇంకో నాలుగురోజుల తర్వాత సరిగ్గా మళ్ళీ అటువంటి సంఘటనే జరిగింది. అప్పుడు స్వరూపకు నేను గుర్తుండిపోయాను. ఇంకోసారి బస్టాపుదగ్గర ఆమె ఒంటరిగా నిల్చున్నప్పుడు పలకరించాను. నవ్వుతూ మాట్లాడింది. కాఫీకి రమ్మని ఇన్వయిట్ చేశాను. మొహమాట పడుతూనే వచ్చింది హోటల్లోకి—అట్లా ఇద్దరికీ బాగా స్నేహమయ్యింది."

ఆగాడు భగవాన్‌దాసు.

సిగరెట్టు ముట్టించి పొగవదలి ఒక్కసారి నన్ను చూశాడు మౌనంగా.

"ఇంట్రస్టింగ్‌గావుంది" అన్నాను నవ్వుతూ.

అతను నవ్వలేదు. ఏదో పూనకంలో వున్నట్టుగా అగుపించాడు.

"ఒక సాయంత్రం స్వరూప నాకు బీచ్‌లో కలిసింది. ఒంటరిగానే వచ్చింది. నా అదృష్టం. ఇసుకలో కొంచెం దగ్గరగానే కూర్చున్నాము. ఆమె అందం నన్ను కలవర పెట్టింది. ఆ అందాన్నంతా ఒక్కసారిగా తాగెయ్యాలనుకున్నాను. కాని ఎలా? తొందరపడకూడదు. ఆడది మంచు ముద్దలాంటది. జాగ్రత్తగా పట్టుకోవాలి. లేకపోతే జారిపోతుంది—ఆమె నా గురించి అడిగింది. తర్వాత మాటల్ని పెళ్ళివైపు తీసుకువెళ్ళింది. అందుకు నేను ఇష్టపడినట్టుగా మాట్లాడాను. అలా మాట్లాడకపోతే ఇక నా వైపు కూడా చూడదు. ఆ సాయంత్రం హుషారుగా గడిచిపోయింది.

స్వరూప నా మాటల్ని నమ్మింది. ఇంకోసారి అలా కలుసుకుంటే నా గదికి రావటానికి తప్పక రెడీ అవుతుందనుకున్నాను.”

మళ్ళీ ఆపాడు అతను—

ఎందుకంటే గ్లాసులో మందు అయిపోయింది. అతనే వంచుకున్నాడు.

రోజూ తాగేవాడికి కొంచెం ఎక్కువఅయినా దాని ప్రభావం అంత ఎక్కువగా వుండదు.

“ఇంకోరోజు కూడా ఇద్దరం బీచ్‌లోనే ఎగిరిపడే కెరటాల దగ్గర కలుసుకున్నాం. ఐతే అప్పుడే మా ఇద్దర్నీ చూశాడు రమాకాంత్.”

“అతనెవరు?” వెంటనే అడిగాను.

“ఒక ఇడియట్....ఆడదాన్ని అనుభవించటం తెలియని రోగ్....నీతి నియమాలమీద నమ్మకంవున్న ఒక ఓల్డ్ ఫేషన్డ్ ఫెలో....పూర్ మేన్....”

“తిట్టకండి. చెప్పండి” నవ్వుతూ అన్నాను—సిగరెట్టు పెట్టెను అందుకుంటూ.

“రమాకాంత్ నా స్నేహితుడు. నా గురించి పూర్తిగా తెలిసినవాడు. నా చరిత్ర వాడిదగ్గరవుంది. ఎంతమంది అందమైన అమ్మాయిలను నేను ప్రేమించినట్టు చెప్పి మోసగించానో వాడికి తెలుసు. అలా చెయ్యవద్దనీ, ఎవర్నయినా పెళ్ళిచేసుకొని సుఖంగా వుండమని ఎప్పుడూ నాకు చెప్పేవాడు. వాడు బీచ్‌లో మమ్మల్ని చూడగానే కంగారుపడ్డాను. కాని వాడు మా దగ్గరకు రాలేదు. చూడనట్టుగా వెళ్లిపోయాడు. అలా వెళ్ళిపోయి నన్ను ఘోరంగా మోసం చేశాడు రోగ్”

చేతిలోవున్న గ్లాసును టేబిల్‌మీదవుంచి పిడికిళ్ళు బిగిం

బాడు భగవాన్‌దాసు. రమాకాంత్ మీదవున్న ద్వేషాన్ని ఆ పిడికిళ్ళు తెలియజేశాయి.

"ఎలా మోసగించాడు?"

"ఆ దెవిల్‌కు స్వరూప ఎప్పుడో తెలుసు. నాకు ఆ విషయం తెలీదు. ఆ సాయంత్రం బీచ్‌లో స్వరూపచేతిని పట్టుకుని నిమిరాను. ముద్దుపెట్టుకున్నాను ఎవ్వరూ చూడకుండా చటుక్కున. నేను తనని పెళ్లిచేసుకుంటాననే మైకంలో ఆమెను వుంచేశాను. ఒక్కసారి నా గదిని చూపి వెళ్ళమని కోరాను. ఆ తర్వాత రోజు సాయంత్రం నా గదికి రావటానికి ఒప్పుకుంది స్వరూప."

"మీ గదికి వచ్చిందా?"

"నో....రాలేదు ఆ ఇడియట్ రమాకాంత్ ఆమెను నా గదికి రానివ్వలేదు. ఆమె అందాన్ని నన్ను పొందనివ్వలేదు. ఆ సాయంత్రం స్వరూప ఇంటికివెళ్ళింది అక్కడ రమాకాంత్ ఆమెను కలుసుకున్నాడు. నా గురించి నిజం చెప్పేశాడు. స్వరూప నమ్మలేదు. అప్పుడు నా వల్ల మోసపోయిన ఇద్దరు అమ్మాయిలతో నిజాన్ని ఆమెకు చెప్పించాడు. అప్పుడు స్వరూప నన్ను ద్వేషించింది. స్వరూప కోసం ఆ సాయంత్రం నేను గదిలో ఎదురుచూస్తున్నప్పుడు రమాకాంత్ వచ్చాడు. నవ్వి—జరిగిందేమిటో చెప్పాడు. అప్పుడే వాడిని చంపాలనుకున్నాను ఎలాగైనా"

"మైగాడ్....నిజమా?"

"చెప్పానుకదా. ఇదంతా నూటికి నూరుపాళ్ళు నిజం.... వాడు నాకు అంతులేని ద్రోహంచేశాడు. స్వరూప అందాన్ని కొల్లగొట్టకుండా అడ్డుపడ్డాడు. వాడు బతికివుంటే నా సుఖానికి, ఆనందానికి అడ్డు వస్తూవుంటాడు అందుకే వాడిని ఈ లోకంనించి తప్పించాలనుకున్నాను"

తిరిగి ఇలా అన్నాడు.

"ఒక నేరం చెయ్యాలనుకున్నప్పుడు గుండెల్లో అగ్ని పర్వతాలు బద్దలవుతున్నా ఆవేశపడకూడదు—కూల్‌గానే ఆలోచించాలి. నేనలాగే ఆలోచించాను. రమాకాంత్ గదిలో ఒక్కడే వుంటున్నాడు అది చాలా పాతగది. ఆ గదిలో కరెంటుతీగలు, స్విచ్ సరిగాలేవు. దాన్ని నేను ఉపయోగించుకున్నాను. రమాకాంత్ చావుకు వాటినే హత్యాయుధాలుగా వాడుకున్నాను."

"ఎలా?"

"ఆ సంఘటన జరిగిన నాలుగురోజులకు రమాకాంత్ వూరికివెళ్లాడు. ఆ రాత్రికి తిరిగివస్తాడని నాకు తెలుసు. ఆ రోజు సాయంత్రం వాడి గదతాళాన్ని తెరిచి లోపలకువెళ్ళి కరెంటు తీగలను స్విచ్‌లోనించి బయటకు లాగి వచ్చాను-వస్తూ ఎక్కడ నా వేలిముద్రలు పడివుంటాయో వాటన్నింటినీ తుడిచాను. తాళంవేసి అక్కడినించి వచ్చేశాను.

అంతా అనుకున్నట్టుగానే జరిగింది. రాత్రికి రమాకాంత్ గది తలుపులు తెరిచి లోపలకువచ్చి లైటు వెలిగించటానికి స్విచ్‌మీద చెయ్యవేశాడు. అంతే. బయటకొచ్చిన తీగల్లో కరెంటు వాడి ప్రాణాలను హాయిగా లాగేసుకుంది. క్షణాల్లో వాడు ఈ లోకంనించి వెళ్ళిపోయాడు"

పెద్దగా నవ్వాడు భగవాన్‌దాసు.

"నమ్మలేకుండా వున్నాను. ఇలా జరిగిందా!" ఆశ్చర్యంగా అడిగాను ఇంకో సిగరెట్టు ముట్టించి.

"ఇంకానమ్మకపోతే నేనేం చెయ్యలేను."

"ఐతే ఎవరూ మిమ్మల్ని అనుమానించలేదా?"

"అనుమానమా? ఎందుకు? క్లియర్‌గా అది ప్రమాదవశాత్తూ జరిగిందని ఆ ఇంట్లో ఎలక్ట్రిఫికేషన్ చూపిన

తర్వాత పోలీసులు గాఢంగా నమ్మేశారు. కేసు మూశారు."

బాటిల్లో మందు అయిపోయింది. భగవాన్‌దాసు హత్య కథ పూర్తయ్యింది. అతడికళ్ళు ఎర్రని ఎరుపును పులుము కున్నాయి. అతడిమొహం నూనె పూసుకున్నట్టుగా వుంది.

"ఇప్పుడయినా నమ్ముతావా?" నవ్వుతూ అడిగాడు.

"నమ్మక తప్పటంలేదు" అన్నాను గ్లాసును చేత్తో కదిలిస్తూ.

* * *

ఉదయం తొమ్మిదిగంటలు. నేను వెళ్ళేసరికి భగవాన్ దాసు గదిలో ఫిలింమేగజైన్ చూస్తున్నాడు. నా పక్కనే పోలీసు ఇన్‌స్పెక్టర్ని మరికొంతమంది పోలీసులను చూసి షాక్ తిన్నాడు.

అతడి దగ్గరగా వెళ్ళి నవ్వుతూ "దీన్ని నువ్వు నమ్మక ద్రోహమనే అనొచ్చు....నిజమేనేమో... కాని నా పని పూర్తిచేసుకోటానికి ఓ ఆర్నెల్లు నీ స్నేహితుడిగా నటించక తప్పలేదు" అన్నాను.

"ఏమిటిదంతా?!" అన్నాడతను తేరుకుని.

"రమాకాంత్‌ను హత్యచేసినందుకు నిన్ను అరెస్టు చెయ్యటానికి వచ్చాం"

"ఆ కేసు మూసేశారు. రమాకాంత్ ప్రమాదవశాత్తూ చనిపోయాడు. అతణ్ని నేను చంపాననటానికి సాక్ష్యం ఏముంది?" అన్నాడు మొండిగా—

నవ్వి "నువ్వు తెలివిగలవాడివని ఒప్పుకుంటాను. కాని క్రయింబ్రాంచ్ మనుషులు నీకంటే తెలివైనవాళ్ళు. రాత్రి నేరం నువ్వే చేసినట్టు చెప్పావు అందుకు సాక్ష్యం ఇదిగో." అంటూ చిన్న టేప్‌రికార్డర్ ప్యాంటు జేబులో నించి తీసి చూపాను.

అప్పుడు భగవాన్‌దాసు నిజంగా భయపడ్డాడు.

"నీకు తెలియని కథ ఇంకొంత వుంది. నేను పి. ఐ డి. ఇన్‌స్పెక్టర్‌ను. మొదట్లో రమాకాంత్ ప్రమాదవశాత్తూ చని పోయాడని పోలీసులనమ్మారు కాని స్వరూపనిన్ను అనుమా నించింది. పోలీసులకు ఆమె అనుమానం గురించి చెప్పింది. నీ గురించి ఎంక్వాయిరీచేశాను నువ్వు మోసగాడివని తెలిపింది. నీతో స్నేహంచేశాను. కొంతమంది మనుషులు కొన్ని నిజాలను మనసులో దాచుకోలేరు. తను నమ్మిన స్నేహితుడికి చెప్పాలనుకుంటారు. నువ్వు కూడా తాగిన మైకంలో నీ గొప్పతనం గురించి నాతో చెప్పేశావు. ఏమైనా—నేరం చెయ్యటానికేకాదు శిక్ష అనుభవించటాని క్కూడా గుండె ధైర్యం అవసరం. అది నీ దగ్గర బాగా వుందనుకుంటాను. అవునా?" అన్నాను నవ్వుతూ.

భగవాన్‌దాసు నవ్వలేదు. తల దించుకున్నాడు. □

పక్కింటి ఏజెంట్?



ఖైదీ కళ్ళు

— శివరామ్



'చెళ్', 'ఫెళ్'

అంటూ ఒక్కసారిగా బెల్ట్ శబ్దం వినిపించింది.

దానితోపాటే,

"అమ్మోః" అనే ఆక్రందన కూడా,

స్కూటర్ స్టాండ్ వేసి, ఒక్క అడుగులో స్టేషన్‌లో పడ్డాను.

రెడ్డి, బెల్ట్‌ను ఓ వ్యక్తి గొంతుచుట్టూ బిగించి, "కమాన్! చెప్పు? నీ వెనక ఎందరున్నారు? ఎక్కడుంటున్నారు? టెల్‌మీ" అంటూ ఆవేశంతో అరుస్తున్నాడు.

ప్రక్కనే ఓ ఇద్దరు కానిస్టేబుల్స్ నిలబడి వున్నారు.

నా అడుగుల శబ్దం విని, వెనక్కి తిరిగి రెడ్డి, "హలో కూర్చో! వస్తున్నాను" అంటూ విసురుగా తోసాడు ఆ ఖైదీని.

'దబ్'మంటూ వెళ్ళి సెల్‌గోడ కొట్టుకొని పడిపోయా డతను.

"ఏమిటి విశేషాలు?"

నుదిటిమీద చెమట తుడుచుకుంటూ అడిగాడు రెడ్డి.

అతనిలో ఇంతకుముసుపు ఆవేశం, ఖైదీతో ప్రవర్తిం చిన తీరు మచ్చుకైనా లేవు.

"నథింగ్! ఊర్కే వచ్చాను. కాని వచ్చిన తరువాత...."

రెడ్డి నావైపు విచిత్రంగా చూసాడు.

"ఏమైంది? వచ్చిన తరువాత?"

గొంతులో అలసట.

"చూడు రెడ్డి! నీ ఆవేశం కొద్దిగా అదుపులో వుంచుకో వయ్యా! కొంపదీసి వాడు ఛస్తే...."

ఆత్మీయతగా అన్నాను.

"నీకు తెలియదు శాతకర్ణి! ఈ రాస్కెల్ ఏం చేసాడో తెలుసా? నగర శివార్లో మొన్న జరిగిన దోపిడీ కేసులో వీడో ముద్దాయి

"నువ్వు రాలేదు కానీ....ఓహ్! ఆ ఇంటి ఓనర్ని, కూతుర్ని దారుణంగా హత్య చేసారీ రాక్షసులు! మిగి

లిన ఫ్యామిలీ మెంబర్లు ఇంట్లో లేరు. మరీ చనిపోయిన ఆ అమ్మాయి వయస్సు 8 ఏండ్లే!

"గొడ్డళ్ళతో నరికారు బ్రదర్! ఈ రాస్కెల్స్‌ని ఏం చేయాలో తెలుసా? ఓ ఆఫీసరుగా కాకుంటే వీణ్ణి మర్డర్ చేయాలనిపిస్తున్నది! బాస్టర్డ్స్!" ఆవేశంగా అన్నాడు రెడ్డి.

అతని భుజంమీద చేయివేశాను ఓదార్పుగా.

రెడ్డికి ఆవేశం ఎక్కువ. డిపార్ట్‌మెంట్‌లో వ్యక్తుల తప్పుల్ని అందరిలా క్షమించలేడతను. ఆ డిస్‌క్వాలిఫికేషన్ అతన్ని ఎదగనీదు.

"కాలంతోపాటు కొన్ని సర్దుకోవాలి!"—అని నేను.

"నా డ్యూటీలో దేవుణ్ణికూడా లెక్కచేయను"

—అని అతను.

ఇవి మాకు మామూలే. ఏమైనా రెడ్డి—అన్యాయాన్ని సహించడు. తను అన్యాయంగా ప్రవర్తించడు. అందుకే ఎక్కడ, ఏది జరిగినా రెడ్డినే 'ప్రిఫర్' చేస్తారు ఆఫీసర్లు.

ఆలోచనలో నుంచి తేరుకొంటూ,

"ఊఁ! అయితే ఒకడు దొరికాడన్న మాట ఆ గ్యాంగ్‌లో" అన్నాను టాపిక్ మారుస్తూ.

"అవును బ్రదర్! వీడిద్వార ఏమైనా మిగతావాళ్ళ ఆచూకీ తెప్పిస్తాను. ఆ ముఠా ఎక్కడున్నా పట్టుకొంటాను." దృఢంగా అన్నాడు రెడ్డి.

"ఆల్ ది బెస్ట్! వస్తాను."

అంటూ లేచి నిలబడ్డాను.

"అదేమిటి? ఎందుకొచ్చావో చెప్పనేలేదు."

ఆతృతగా అడిగాడు రెడ్డి.

"చెప్పానుగా! నథింగ్! బుక్స్ కొనుక్కొని వెళుతూ

నిన్ను పలకరిద్దామని ఆగాను."

అంటూ వెస్పాదగ్గరికి నడిచాను.

"ఏమైనా రెడ్డి జాగ్రత్తగా వుండాలి. ఆవేశంలో ఏం జరిగినా జరగొచ్చు."

అంటూ ఆఫీసువైపు తిప్పాను నా రథాన్ని.

2

గంటసేపు గడిచిందో, లేదో శబ్దం చేసుకొంటూ ఫోన్ రింగైంది.

రిసీవర్ అందుకొన్నాను.

"హలో! శాతకర్ణి"

రెడ్డి గొంతులో ఆత్రుత.

"వ్వాట్ బ్రదర్! ఏమిటి న్యూస్!"

హుషారుగా అడిగాను. కేసులేమి లేవుగనుక.

"అర్జెంట్! ఇందాకటి ఆ ఖైదీ చనిపోయాడు."

బాంబ్ పేలినట్టయింది.

"మైగాడ్! రియల్లీ!"

ఆశ్చర్యంగా అన్నాను.

"యస్! ఇట్స్ ఫాక్ట్! హరియప్!"

రెడ్డి గొంతులో ఆతృతేకాని భయం ధ్వనించటం లేదు.

నిమిషాల్లో పోలీస్ స్టేషన్ చేరాను.

అక్కడి వాతావరణం నా కెందుకో అనుమానాన్ని ధ్వనింపచేసింది.

ఎస్.పి. కారు ఆగివుంది.

లోనికి నడిచాను.

రెడ్డి సీట్లో ఎస్.పి. కూర్చునివున్నాడు.

ఎదురుగా రెడ్డి నిలబడి వున్నాడు.

నన్ను చూడగానే ఎస్.పి. "హలో! డిటెక్టివ్! బహు

కాలి దర్శనం! రండి" అంటూ ఆహ్వానించాడు.

నేను రెడ్డి దగ్గరికి నడిచాను

"ఏమైంది?" ఆత్రంగా అడిగాను.

"నేను చెపుతాను" కూల్‌గా అన్నాడు ఎస్.పి.

"మీ స్నేహితుడు ఆపుకోలేని ఆవేశంలో ఈ ఖైదీని హత్యచేసాడు."

"నో" బిగ్గరగా అర్చాను.

"ఇంపాజిబుల్! ఐనో! రెడ్డీస్ మెంటాలిటి క్లియర్లీ" ఆవేశంగా చూసాను ఎస్.పి. వైపు.

"యూసీ శాతకర్ణి! రెడ్డి నీ స్నేహితుడే కావచ్చు. మా డిపార్ట్‌మెంట్ వ్యక్తి కూడా"

ఎస్.పి. గొంతులో సానుభూతి.

"కానీ, రెడ్డి! ఈ పని చేయడు."

నా గొంతు గాద్గదికంగా అంది.

"కావాలని చేసాడని అనటంలేదు మై ఫ్రెండ్! ఆవేశం లోనే. అందుకు ప్రత్యక్ష సాక్ష్యం వుంది - జోగారావ్!" అని పిలిచాడు ఎస్.పి.

ప్రక్కనే నిలబడి వున్న కానిస్టేబుల్ కదిలాడు.

గుర్తుపట్టాను. రెడ్డి ఖైదీచేత 'నిజం' చెప్పించేటప్పుడు వున్న కానిస్టేబుల్.

చిన్నగా గొంతు సవరించుకొన్నాడతను.

"యస్ సార్! ఇన్‌స్పెక్టర్‌గారే ఇతడ్ని చంపేశారు. బందోబస్తు డ్యూటి ఉండటం వలన స్టాఫ్ ఎవ్వరూ లేరు సార్! నేను, 420 మాత్రమే ఉన్నాము. ఇన్‌స్పెక్టర్‌గారు బెల్ట్ బిగించి హత్యచేసారు."

"మరి, రెండో కానిస్టేబుల్ ఏడి?" చప్పున అడిగాను.

"ఖైదీ చనిపోయే టైములో అతను లేడండి! ఇన్‌స్పె

క్టర్‌గారు 'ఎక్కడికో' పంపారు."

రెడ్డి సీరియస్‌గా వింటున్నాడు.

"ఖైదీ రెండుకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి సార్‌! దీనంగా అడిగినా, ఇన్‌స్పెక్టర్‌గారు పట్టించుకోలేదు."

ఆ కాన్‌స్టేబుల్ వంక తీవ్రంగా చూసాను.

మా మాటల్ని ఎస్.పి. శ్రద్ధగా వింటున్నాడు.

నాకు నమ్మకం లేదు కానీ, ప్రత్యక్ష సాక్ష్యం వుంది.

"ఇప్పుడేం చేయమంటారు? దీన్ని ఎలా మేనేజ్ చేయమంటారు?" అడిగాడు ఎస్.పి.

అర్థమైంది. ఎస్.పి. తను చేయబోయే పనిని 'నైస్'గా హెచ్చరిస్తున్నాడు

జవాబు చెప్పబోయేంతలో చప్పుడైంది.

తలుపు తోసుకొని వస్తున్న అతన్ని చూడగానే నా మొహం పాలిపోయింది.

"న్యూస్ టుడే" విలేఖరతను.

"ఈ న్యూస్ పేపరుకు ఎక్కితే...."

ఒక్కక్షణం గుండె ఆగినట్టయింది.

"హలో!" అన్నాడతను పలకరింపుగా.

"మా కందిన న్యూస్ నిజమేనా?"

సంశయంగా అన్నాడతను.

నిజమే! రెడ్డి ఎటువంటివాడో విలేఖర్లకు బాగా తెలుసు.

అతనివంక చూపి, "ఎక్స్‌క్యూజిమీ! ఈ వార్తని ఎప్పుడు పబ్లిష్ చేస్తారు?" అడిగాను.

"ఎందుకూ?" ఆశ్చర్యంగా అన్నాడతను.

"ఓ 24 గంటలు ఈ వార్తని పూర్తి వివరాలతో ప్రకటించకండి. ఈలోగా హంతకుడ్ని నేను పట్టుకొంటాను."

అర్థింపుగా అడిగాను.

సంశయంగా చూసాడతను.

"ప్లీజ్!" నా గొంతులో సన్నని జీర.

"ఓ.కే. పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి మరణం—శాతకర్ణి పరిశోధన అని మాత్రంవేస్తాం. కాని ఆ మరుసటిరోజు...." అంటూ రెడ్డివంక చూశాడతను.

నా ఆలోచనలు రేసుగు రాల్లా పరిగెడుతున్నాయి.

అన్నట్టు! ఈ 'విషయం' విలేఖరికికి ఎలా తెలిసిందో?

ఒకవేళ 'ఈ విషయం' ఎలాగోలా తెలిసినా, పోలీస్ అధికార్లు దీన్ని ఎందుకు 'మేకప్' చేయలేదు?

అన్నీ సందేహాలే! తల గట్టిగా విదిలించాను.

"ఓ.కే. శాతకర్ణి! శవాన్ని పోస్టుమార్టమ్ పంపిస్తాను. నీ మాట ప్రకారమే ఓ 24 గంటలు నేనూ ఆగుతాను. ఆ తర్వాత మటుకు...."

అర్థోక్తిగా ఆగాడు ఎస్.పి.మౌనంగా వుండిపోయాను.

చూస్తుండగానే శవాన్ని పంపేయడం ఫోటోలు తీయించడం జరిగిపోయింది.

రెడ్డిని తీసుకొని ఆఫీసువైపు బయల్దేరాను.

3

ఆఫీస్ చేరాక—

"ఇప్పుడు చెప్పు రెడ్డి? ఎలా జరగిందో ఏమిటో?" అన్నాను సిగరెట్ వెలిగిస్తూ.

దీర్ఘంగా నిట్టూర్చి "ఏముంది బ్రదర్! నువ్వెళ్ళిన ఓ పది నిమిషాలతర్వాత కానిస్టేబుల్ని 'కోర్టు డ్యూటీ'కి పంపాను. జోగారావ్‌ని చూస్తూండమని నేను ఇంటివైపు వెళ్ళాను. తిరిగొచ్చేసరికి ఈ 'ఘోరం' జరిగిపోయింది. జోగారావ్ నా మీద చెప్పేసరికి—తట్టుకోలేకపోయాను. వెంటనే నీకు ఫోన్‌చేశాను."

చకచక చెప్పుతున్న రెడ్డిని చూస్తే జాలేసింది.

"సో! జోగారావే ఈ 'హత్య' చేసుండొచ్చు, దాన్ని నీమీదకు నెట్టుండచ్చన్నమాట."

"మేబీ" అంటూ కుర్చీలో వెనక్కివాలాడు రెడ్డి.

"మొన్నొకసారి బాగా తాగి డ్యూటీకి వస్తే గట్టిగా హెచ్చరించాను. మళ్ళీ అలా తాగివస్తే సస్పెండ్ చేయిస్తానని చెప్పాను."

కక్ష తీర్చుకొనే అవకాశం రాగానే జోగారావ్ 'పగ' తీర్చుకున్నాడు.

కానీ నిరూపించడం ఎలా?

"బెల్ట్‌మీద వేలిముద్రలు చూస్తే...."

"ఊహూ! జోగారావ్ సామాన్యుడు కాడు. పోలీస్ వాడు కనుక వేలిముద్రలు దొరకవు"

నా ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి.

పోస్టుమార్టమ్ రిపోర్ట్ కోసం వెయిట్ చేయసాగాము. రెండుగంటల కంతా రిపోర్ట్ వచ్చింది.

ఆత్రంగా అందుకొన్నాను.

"గొంతు చుట్టూ బెల్టు బిగియడం వలన ఊపిరి అందలేదు. బెల్టుమీద వేలిముద్రలు లేవు"—స్థూలంగా రిపోర్ట్ అది. విసుగ్గా ప్రక్కన పడేసాను.

జోగారావ్‌ని 'హంతకుడని' నిరూపించే ఏ ఆధారం అందులో దొరకలేదు. రెడ్డి నావంక చూపి నిర్లిప్తంగానవ్వాడు.

"వేస్టు బ్రదర్! జోగారావ్ నామీద నేరం ఆరోపించగానే అన్ని కోణాలనుంచి ఆలోచించాను. 'ప్చ్' లాభంలేదు. చాలా పకడ్బందీగా ఇరికించాడు."

ఎక్కడో దగ్గర 'మెలిక' వుండకపోదని నా సిక్స్‌త్ సెన్స్ హెచ్చరిస్తున్నది.

"పద రెడ్డి! డాక్టర్ సంజీవిని కలుద్దాం. అతడేగా పోస్టుమార్టమ్ చేసింది." అంటూ లేచినిలబడ్డాను.

ఇద్దరం గవర్నమెంట్ హాస్పిటల్‌వైపు నడిచాము.

4

హాస్పిటల్ చేరేసరికి, డాక్టర్ సంజీవి మాకెదురొచ్చాడు.

"హలో! డాక్టర్!" అంటూ విష్‌చేసాను.

పలకరింపుగా నవ్వాడతను.

"జస్ట్! ఇప్పుడే మీ రిపోర్ట్ చదివాను."

అన్నాను నెమ్మదిగా విషయంలోకి వస్తూ రెడ్డి వంక చూసి నవ్వాడతను.

"అంటే.... సంజీవికి విషయం తెల్సన్నమాట."

ఎలా తెలిసింది?

నా ఆలోచన నాకే విసుగన్పించింది.

రెడ్డిమీద నేరం ఆరోపించగానే ప్రతి విషయాన్ని భూతద్దంతో చూడ్డంవలన వచ్చిన చిక్కు అది.

"యూ సీ! రెడ్డి! నీ ఆవేశం తగ్గించుకోవయ్యా బాబు! గోళ్ళలో కూడా బ్లడ్ కన్పించింది. హతుడిదికాదు. కానీ, కావాలనే దాన్ని 'రిపోర్ట్'లో 'ఎలిమినేట్' చేసాను. ఎందుకో? తెలుసా?"

అతని వంక కృతజ్ఞతగా చూసాను.

"ఆ రక్తం గ్రూప్...." ఆదుర్దాగా అడిగాడు రెడ్డి.

"'O' గ్రూప్."

ఆ మాటతో రెడ్డి మొఖం వెలవెల పోయింది.

"నా గ్రూప్‌కూడా అదే...." చిన్నగా అన్నాడు.

"కానీ, నా శరీరంమీద కనీసం ఓ గాయం కూడా లేదే?" అన్నాడు మళ్ళీ.

రెడ్డి భుజంమీద చేయి వేశాడు సంజీవి.

"డోంట్ బీ అఫ్రయిడ్! ఈ కేసు ఫైలు చేసేది మీ వాళ్ళేగా?"

రెడ్డి తల గట్టిగా విదిలించాడు.

"నో! డాక్టర్! అదిగాదు ప్రాబ్లమ్! చెయ్యని నేరాన్ని నేనెందుకు అంగీకరించాలి. నా'పరపతి' ఉపయోగించుకొని కేసు 'మాఫీ' చేయించుకొన్నాననే 'నింద' యెందుకు పడాలి?" తీవ్రంగా వున్నాయి రెడ్డి మాటలు.

"నీతో వచ్చిన చిక్కు ఇదేగా? ఆ ఖైదీ కళ్ళకుండే ఓ గాజు కన్నులో నుంచి రక్తం చిందింది, అంత తీవ్రంగా బిగించారు తెలుసా?"

సంజీవి మాటలు నిష్ఠూరంగా వున్నాయి.

నా ఆలోచన కందిరీగలు కదిలాయి.

"హరియప్ రెడ్డి! కేసు తేలిపోయింది. హత్యచేసింది జోగారావే అని నిర్ధారణ అయింది—"

అంటూ స్టేషన్‌వైపు బయల్దేరాము డాక్టర్ సంజీవిని తీసుకొని.

5

స్టేషన్ చేరగానే టెలిఫోన్ అందుకొని యస్.పి.కి ఫోన్ చేసాను. జోగారావ్ డ్యూటీలోనే వున్నాడు.

ఓ పదినిమిషాల్లో యస్.పి. రాగానే గొంతు విప్పాను.

"జోగారావ్! రెడ్డి గొంతు చుట్టూ బెల్టు బిగించాడు కదూ!"

అవునన్నట్టు తల ఆడించాడతను.

"ఐసీ! ఖైదీ కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి కదూ!" కూల్‌గా అడగసాగాను. అందరూ మా వంక చూడ సాగారు.

"అవును సార్! బతిమిలాడినా ఇన్‌స్పెక్టర్‌గారు విన

లేదు."

అతని గొంతులో సన్నగా భయం.

"డాక్టర్‌గారూ!" అంటూ సంజీవిని పిల్చాను.

అతను చిన్నగా గొంతు సవరించుకున్నాడు.

"పోస్టుమార్టమ్ రిపోర్ట్‌లో అవసరంలేదు కనుక రాయలేదు. ఖైదీకి వున్న ఓ కన్ను ఆర్టిఫిషియల్‌ది. అందులో నుంచి కన్నీళ్ళు రావు" అని వివరించాడు డాక్టర్.

జోగారావ్ మొహం పాలిపోయింది.

"అంతేకాదు! ఖైదీగోళ్ళు హంతకుడి చేతిని గట్టిగా పట్టుకోవడం వలన శరీరంపై గాట్లు కూడా పడి వుండొచ్చు."

జోగారావ్ చేతిమీద గాట్లున్నాయి.

రెడ్డి నా వంక కృతజ్ఞతగా చూసాడు.

ఇమ్మీడియట్‌గా జోగారావ్‌ని అరెస్టు చేసారు.

స్టేషన్ వెలుపల యస్.పి. అడిగాడు.

"సంజీవిగారు! మరి రిపోర్ట్‌లో గోళ్ళలో రక్తం సంగతి రాయలేదను కొంటాను"— అన్నాడు సందేహంగా.

"అవును సార్! ఎందుకంటే...."

అంటూ రెడ్డివైపు చూసి నవ్వాడతను.

"కమిట్‌మెంట్ అయితే రెడ్డికి అపకారం జరుగుతుందని...."

యస్.పి. చిన్నగా నవ్వి వెళ్ళిపోయాడు.

"రిపోర్ట్ యధాతధంగా వచ్చి వుంటే ఇంత కధ నడిచేది కాదు."

అనుకొంటూ వెస్పాని ఆఫీసువైపు తిప్పాను. □

గ్లూకోజ్ దొంగలు

చంద్రశేఖర అజాద్

మా మేనేజర్‌గారికి బి.పి. వుందనే విషయంలో మా కెవరికీ ఏలాంటి అభ్యంతరంలేదు. ఎందుకంటే ఆయనకొచ్చే బి.పి తాలూకు కోపాన్ని, గందరగోళాన్ని, హడావుడిని మేమంతా అనుభవిస్తుంటాం కాబట్టి. మాకు ఆఫీస్‌లో ఏం పని లేనప్పుడు మేం డిస్కస్ చేసే విషయాల్లో ఆయనది లో బి.పి.నా, హై బి పి.నా అనేది తప్పకుండా వుంటుంది.

ఓ కొలీగ్ అయితే "అవర్ మేనేజర్ విత్ బ్లడ్ ప్రెషర్" అనే రూపకాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటాడు—నూతనంగా. అయితే యిప్పటి సమస్య ఆయన బి పి.తో మాత్రం కానేకాదు.

ఇది మే నెల. నిన్న తారీఖు ఇరవై రెండు. నిన్న ఎండ ఎన్ని డిగ్రీలన్నది కాదు ప్రశ్న. పైన సీలింగ్ ఫ్యాన్ తిరుగుతున్నా మా మేనేజర్‌గారికి శరీరమంతా చెమటలు పుట్టుకొచ్చాయి. ఆయనకు యిబ్బంది + నీరసం మొదలయ్యాయి. వెంటనే ఆయన ఛాంబర్ వదిలి హాల్లోకి వచ్చి మా అందరి నడుమ కూర్చున్నాడు.

"నీరసంగా వుంటోందయ్యా" అన్నాడు.

ఆ అవకాశం నేను వుపయోగించుకున్నాను.

"సార్ మనకు చెమటలు ఎక్కువపడితే అందులో నుండి ఎక్కువ లవణాలు పోతాయి. మన శరీరంలో వుండాల్సినన్ని లవణాలు లేకపోతే నీరసమొచ్చి సొమ్మసిల్లి

పోతాం సార్" అన్నాను.

"ఐసీ" అన్నాడు గుడ్లు పెద్దవిచేస్తూ.

"మీకెలా తెలిసింది" అనడిగేడు వెంటనే.

"మా అబ్బాయికి నేనే పాఠాలు చెబుతుంటాను సర్. అందులో సైన్సు పాఠంలో వుంది."

"ఓహో! తెలుగు మీడియమా!" అని తలూపి అలానే కూర్చుండిపోయాడు.

పిన్‌డ్రాప్ సైలెన్స్.

"మరయితే యేంచెయ్యాలి!" అకస్మాత్తుగా అడిగాడు.

"డాక్టర్ దగ్గర కెళ్ళండి" అని నే ననలేదు—వెంటనే "అలాగే. ఛార్జిమెమో తీసుకో" అనేసేగల్డు.

"మనం సినిమా ట్రెయిలర్స్‌లో చూస్తున్నాంగా సార్. గ్లూకోజ్-డి. గ్లూకోజ్-డి తీసుకుంటే తిరిగి శక్తి...."

"ఆహా!" అని మళ్ళీ ఆశ్చర్యంగా గుడ్లెగరేశాడు. గుడ్లంటే, కనుగుడ్డే సుమా!

ఆయనకు సంతోషం వచ్చినా, దుఃఖం వచ్చినా (మా ముందు యింతవరకూ రాలేదనుకోండి) కనుగుడ్లు పెద్దవిగా చేస్తాడు. అదాయన బలహీనత!

నా సలహా వెంటనే పనిచేసింది. అటెండర్ని పిలిచి అర్జెంటుగా గ్లూకోజ్-డి పాకెట్ తెప్పించుకొని, గ్లాసుతో నీళ్ళు తెప్పించి, అందులో రెండు టీస్పూన్ల గ్లూకోజ్ కలిపి త్రాగేడాయన.

త్రాగి నావంక చూడటం మొదలుపెట్టాడు.

నా కయితే బెరుగ్గా వుంది. సినిమాల్లో ట్రెయిలర్ చూడటం తప్పించి అదెలా పనిచేస్తుందో నాకు తెలియదు. అలాంటి అవసరం నా కెప్పుడూ కలగలేదు కూడా.

అయినా నోట్లో పడగానే ఏ మందయినా పని చేయదు

కదా. ముందు కడుపులోకి వెళ్ళాలి. ధమనులు, సిరలు వేటిపని అవి చెయ్యాలి.

మరాయన సిరలు, ధమనులు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో తెలియదు. అసలే బి పి. మనిషి. అంత యిదిగా చూస్తుంటే క్లర్కుగాడి కెలా వుంటుంది చెప్పండి. నా కొలీగ్స్ మాత్రం చాటుగా నవ్వుకుంటున్నారు.

మేనేజర్‌గారు నా వంక తదేకంగా రెండు నిముషాలు చూసేక చిరునవ్వు నవ్వేరు.

అప్పుడు నేను కూడా ఓ వెధవ నవ్వు నవ్వేను.

ఆయన్ని నమ్మటానికి వీల్లేదు. ఆయనకు బి.పి.తో పాటు పైల్స్ కూడా వున్నాయి. అయితే ఈ విషయంలో మాత్రం మా అందరికీ ఏకాభిప్రాయం లేదు. పైల్స్ వున్న వారికి విపరీతంగా కోపం వస్తుందని మా టైపిస్టు కథనం. ఆయనకు తరచుగా కోపం వస్తుంటుంది కనుక డెఫనెట్‌గా పైల్సున్నాయని మా అభిప్రాయం.

ఆయన నవ్వేడు కదాని నవ్వితే వాయించేస్తాడు. నవ్వక పోయినా వాయిస్తాడు. రాజుగారి అబ్బాయితో ఆడుకున్నా, ఆడుకోకపోయినా తంటా అంటారే. అలాంటి పరిస్థితి.

"బాగుందోయ్. ఇప్పుడు చాలా సంతోషంగానూ, వుత్సాహంగానూ కూడా వుంది. గుడ్ సజెషన్. ఈ వేసవి కాలమంతా ఇలానే గ్లూకోజ్‌డి త్రాగుతాను. మొన్నో ఫైల్ పంపాను. అది చూశావా?"

"అబ్బే లేదు సార్" నసిగాను.

"వెంటనే చూసి పంపు" విసురుగా లేచి తన ఛాంబర్ లోకి వెళ్ళిపోయాడు.

మా కొలీగ్సంతా నా వంక కసిగానూ, సంతోషంగానూ చూస్తున్నారు. "నేరకపోయి చెప్పానే" అనుకొన్నాను.

ఆయనకలా నీరసంగా వుంటేనే ఆఫీస్ ప్రశాంతంగా వుంటుంది. నాకు ఆయన వదిలేసి వెళ్ళిన గ్లూకోజ్‌ప్యాకెట్ కనపడింది. అది చూడగానే నాలో ఒక్కసారిగా నీరసం ఆవరించుకుంది. చెమటలు పట్టకుండా లవణాలు పోకుండా నీరసమెందు కొస్తుందో మా వాడి పుస్తకంలో లేదు.

ఆయన చెప్పిన ఫైలు తీయించి అరగంటదాక చూస్తూండిపోయాను. ఆ తర్వాత లంచ్‌కు లేచాను. మూడున్నరకు ఫైల్‌తీసుకెళ్ళి ఆయనముందు నిలబడ్డాను.

ఆయన ఆ సమయంలో సీరియస్‌గా గ్లూకోజ్ ప్యాకెట్టు లోకి చూస్తున్నాడు. నా గుండె లదిరిపోయాయి. నాకు తెలియకుండానే నా చేతిలో ఫైల్ జారి క్రింద పడింది. ఆ చప్పుడుకు ఆయన తలెత్తాడు.

"ఏమిటోయ్?" అన్నాడు.

"ఫైల్ సార్!"

"ఫైల్ సరే. ఇంత తగ్గిపోయిం దేవిటోయ్."

"ఏవిటి సార్?"

"గ్లూకోజ్-డి."

"ఏమోనండి."

"దీనికి కరిగిపోయే లక్షణముంది కదా!"

"అవును సార్."

"ఏమిటవును. ఛార్జి మెమో యిస్తాను. అండర్‌స్టాండ్."

"ఎస్ సర్."

"ఎవరన్నా త్రాగారా?"

"అంతే అయ్యుంటుంది సార్."

"హూ ఈజ్ దట్ ఫెలో....హూఁ" అని గంభీరంగా అనేశాడాయన.

అన్నాక సీట్లోనుండి బయటకొచ్చి నడుంమీద చేతులు

వేసుకొని అటూ, యిటూ తిరుగుతుంటే, నాకు తిరిగి ధైర్యం వచ్చింది.

నా దగ్గర వుండే ఆయుధాల్లో రెడీమేడ్ చిరునవ్వూ ఆవదం త్రాగిన మొఖం, వుచిత సలహాలు ముఖ్యమైనవి.

"ఆ పాకెట్ లోపల దాచి, కావాలనుకున్నప్పుడు అటెండర్ని పిలిస్తే బాగుంటుంది సర్" అన్నాను.

అంతే. ఒక్కసారి ఆగిపోయాడాయన

ఆయన కళ్ళు తీక్షణంగా చూసాయ్.

"వాట్ నాన్సెన్స్ యు ఆర్ టాకింగ్.... వెధవది గ్లూకోజ్ పాకెట్‌కి రక్షణ లేకపోతే ఈ ఆఫీసులో దేనికి రక్షణ వుంటుంది. నీకు ఫైల్సున్నాయి"

"నాకు లేవు సార్" అని అరవాలనుకున్నాను గాని మెమో గుర్తొచ్చి నోరు పెగల్లేదు.

"బీరువాలున్నాయి. నా ముందు రెండు కలాలున్నాయి. పేపర్ వెయిట్ వుంది. వీల్‌చైర్ వుంది. సీలింగ్ ఫ్యాన్ వుంది. ఇవికూడా దాచెయ్యమంటావా? ఐ విల్ కాచ్ దట్ ఫెలో అండ్ నథింగ్ బట్ వాడి సర్వీస్ రిజిష్టర్లో నాలుగే ముక్కలు రాస్తా నో ప్రమోషన్స్...., నో మోర్ యింక్రిమెంట్స్. మైండిట్ ....నవ్ యు కెన్ గో!"

నేను వెనక్కి తిరిగాను.

"స్టాప్" అరిచాడు ఆగిపోయాను.

"ఎందుకొచ్చావయ్యా నువ్వు! ఆ ఫైలు యిలా తగలెయ్యి" అన్నాడు.

"ఎస్ సర్!" అంటూ టేబుల్‌మీద పెట్టాను.

అప్పటికి కొంచెం శాంతించాడు.

"అది కాదయ్యా, మన స్టాఫ్‌ది మరీ పిల్లతరహా వ్యవ

హారం కాకుంటే యిలా చేయటం ఏమిటయ్యా" ఆయ నంత సౌమ్యంగా మాట్లాడేసరికి మరిసిపోయాను.

"మాట్లాడకురా" అని మనసెంత హెచ్చరిస్తున్నా, ఊరుకోలేక, మెల్లగా కూర్చుంటూ "తప్పేసార్" అన్నాను.

"గెటప్" అరిచాడు. ధన్ మంటూ నిలబడ్డాను.

"అదే చెప్పండి. ఈ గ్లూకోజ్ ప్యాకెట్ ఇక్కడకాదు. బహిరంగంగా బల్లమీద పెడతాను. ఆ దొంగను యెలాపట్టు కుంటానో చూడండి. ఇదే నా సవాల్" ప్రతిజ్ఞ చేశాడు.

'బ్రతుకు జీవుడా' అనుకుంటూ బయటకొచ్చాను.

2

నిన్న జరిగిందంతా కళ్ళముందు కదలాడుతూ వుంది.

వాడెవడికో మూడింది. మా మేనేజర్‌గారు డిటెక్టివ్ కథలు బాగా చదువుతాడని మా అటెండర్ చెప్పాడు. ఇంగ్లీషువారివి యెక్కువ చదువుతాట్ట. అసలాయన మొఖమే సస్పెన్స్. దానికి తోడు ఆయనకు కోపం ఎక్కువ. ఎందుకు వస్తుందో సస్పెన్స్....నవ్వేలా, ఎందుకు వస్తుందో సస్పెన్స్... ఆయనకు సస్పెన్స్ పోషించాలనే ఆరాటంతో పాటు కొన్ని వెధవ లక్షణాలున్నాయి.

అయిదు గంటలు దాటేక పని చేయించుకోవటం, కుర్చీకి అదేదో కంపెనీవారి బంక రాసుకొన్నట్లు అతుక్కు పోవటం, అందర్నీ అతుక్కుపొమ్మని బెదిరింపు....తన నెవడు తిడుతున్నాడో నని అనుమానం, అటెండర్ల దగ్గర క్లర్కుల గురించి క్లర్కుల దగ్గర హెడ్‌క్లార్కు గురించి, ఆయనదగ్గర అందరి గురించి ఎలా ఆరాతీస్తాడో సస్పెన్స్.

ఆయనకో అభిమాన అటెండరున్నాడు. అతని ద్వారానే ఆయనకు కావలసిన కుంకుళ్ళు (షాంపూ ద్వేషట) పంచ దార, చింతపండు వగైరాలు పార్టీలు చేరేస్తుంటారు. ఆ

అటెండరుగాడికి కూడా కడుపుమండి లాబర్ ఆఫీసర్‌ను పిలిపించాడు. ఆయనెళ్ళాక యీయన విశ్వరూపం చూడాలి.

మా అందరినీ వరుసగా నిలబెట్టి క్రాస్ ఎగ్జామ్ చేశాడు. ఎన్నెన్ని ప్రశ్నలు అడిగాడో మహానుభావుడు. అందరి మొఖాల్లోకి చూస్తూ....మొత్తంమీద మేమెవరం కాదని పసిగట్టేశాడు.

కాగా ఆ గ్లూకోజ్-డి ఎవరు త్రాగుతున్నారో కాని వాళ్ళను పట్టేయగలడని నాకు నమ్మకం వుంది.

అనుకున్న విధంగానే మా ముందు దర్శనమిచ్చింది 'గ్లూకోజ్-డి'.

నాకయితే దాన్ని చూడాలంటేనే భయంగా వుంది. ఏకంగా మేనేజర్‌తో ఈసారి ఎవరు తలపడుతున్నారో, ఆ సాహసి ఎవరో మాకర్థంకావటం లేదు.

మా అటెండరయితే తెగ కంగారుపడిపోతున్నాడు, నువ్వే త్రాగావంటాడేమో అంటూ. చాలా టెన్షన్‌తో సాయంకాలందాకా గడిచిపోయింది. అంతకుముందు ఓసారి ఆ ప్యాకెట్ లోనికి వెళ్ళి వచ్చి ఠీవిగా నిలబడింది. అందులో కొంత భాగం ఆయన కడుపులోకరిగిపోయిందట.

అందరం లంచ్‌కి వెళ్ళొస్తూ కూడా భయం భయంగా దానివంక చూశామే గాని, అదెంతవుందో మరెంత తగ్గిందో చూడటానికి మాలో ఎవరికీ ధైర్యం చాలలేదు.

మధ్యలో ఓసారి వచ్చి అందరి మొఖాల్లో భయాన్ని గర్వంగా చూపి లోనికెళ్ళాడు.

అయిదు గంటలకు లోపలకు వెళ్ళాను.

అప్పుడాయన పెద్ద భూతద్దంలో ప్యాకెట్ నలు మూలలా శోధిస్తున్నాడు. దాంతోనే నావంక చూశాడు.

ఆయనకు నేనెలా కనపడ్డానో నాకయితే తెలియదు

కానీ ఆయన కన్ను మాత్రం బ్రహ్మరాక్షసుడి ఒంటి కన్నులా కనపడింది. చెప్పొద్దు నాకు నిజంగానే భయం వేసింది. "రావయ్యా" అన్నాడు.

వినయంగా వణుక్కుంటూ వెళ్ళాను.

ఆయనకు వినయంగా వణికేవారంటే మహా అభిమానం. ఆయన శరీరంలో మాంసంకంటే ఎముకలు ఎక్కువ. బయటనుండి ఎవరైనా వచ్చి గట్టిగా అరిస్తే బి.పి. రైజ్ అయి....

"నాకు పర్సనాలిటీ లేదు. ఉంటే ఏం చేసేవాడినో తెల్సా?" అంటుంటాడు.

అందుకే మా కెవరికీ పర్సనాలిటీ వున్నా ఆయన భరించలేడు. ఈయన కోసం మెడదాకా గుండీలు పెట్టుకోలేక, వంగి నడవలేక ఛస్తున్నాను.

"కూర్చోవయ్యా" అన్నాడు.

మొఖంలో నిరాశ కనపడుతోంది.

"వాడెవడో కాని మహా తెలివిగలవాడయ్యా!" అన్నాడు.

"అవును సార్" అందామనుకొన్నా గాని మీదపడి పీకెయ్యగలడనిపించి ఊరకుండిపోయాను.

"మన ఆఫీస్‌లో ఎవరైనా గ్లవుస్ తొడుక్కురావటం నువ్వు చూశావా?" మెల్లగా అడిగాడాయన.

ఎవరయినా గ్లవుసెందుకు తొడుక్కువస్తారో నా కర్థం కాలేదు.

"ఈరోజు కూడా తగ్గిందయ్యా, దీని దుంపతెగ ఇరవై ఎనిమిది పెట్టి ఈ భూతద్దం కొన్నాను. వాడెవడో తెలివిగలవాడిలాగున్నాడు. వేలిముద్రలుపడకుండా జాగ్రత్తపడ్డాడు."

అప్పుడు వెలిగింది నాకు.

వెంటనే సీరియస్‌గా మారిపోయాడు.

"అయినా ఫర్వాలేదు. ఐ విల్ కాచ్ దట్ ఫెలో" అన్నాడు గంభీరంగా.

"అయినా దరిద్రం కాకపోతే మీ గ్లూకోజ్ త్రాగటం ఏమిటండి" అన్నాను నా సహజమైన శైలిలో. అదే అంత ప్రాణాంతకమవుతుందని నేను ఊహించలేదు.

"షటప్! ఏం కూశావయ్యా నువ్వు. ఆఫీసులో నా ముందు వినయంగా వణుకుతుంటావ్. నా మొఖం మీదే జోకులా? ఏదో మన కులంవాడివని నిన్ను క్షమించేస్తుంటే నీకు ఎగతాళిగా వుంది. నా గ్లూకోజ్ తాగితే దరిద్రమంటావయ్యా. ఈ వెధవ సజెషన్ యిచ్చింది నువ్వు కదూ...." అంటూ ఆవేశంతో ఎగిరెగిరి పడుతుంటే....

"అయ్యా, నా వుద్దేశ్యం అది కాదండి. కొనుక్కొని త్రాగొచ్చుకదా. ఇదెందుకనిమాత్రమే" అంటూవాపోయాను.

ఇంకేమైనా అనేవాడేమో గాని యింతలో బాగా నీరసం వచ్చి కుర్చీలో వాలిపోయాడు.

ఆయన ముందు ఎప్పుడూ గ్లాసులో నీళ్ళూ, దానిమీద మూతా వుంటాయి. వెంటనే గ్లాసులో గ్లూకోజ్ వేసి గ్లాసు గిరగిర త్రిప్పి ఆయన కిచ్చాను. మాట్లాడకుండా ఆయన త్రాగేశాడు. రెండు నిముషాలు నా వంక సీరియస్‌గా చూశాక చిరునవ్వు నవ్వేడు.

"నీది వెధవ డ్రాప్టింగోయ్. మాటలాడినా అంతే. నీ పెళ్ళయిందని రాయవయ్యా అంటే, నా పెళ్ళయిందని రాస్తావు. ప్రమోషన్ మాత్రం కావాలి" అన్నాడు.

మామూలుగానే వెర్రినవ్వు నవ్వాను.

"నువ్వు కూడా గమనించవోయ్ ... ఆ దొంగను పట్టుకుంటే నీకు " ఆగిపోయాడు.

"తప్పకుండా సార్" అన్నాను.

నాలుగురోజులు గడిచాయి.

గ్లూకోజ్ తగ్గిపోతూనేవుంది. దొంగ మాత్రం దొరక లేదు. రోజూ గ్లూకోజ్‌ప్యాకెట్లు కవుతున్న బిల్ తలుచుకుంటే ఆయనకు తిరిగి బి.పి. వస్తోంది. ఆయన్ను మించినవాడెవడో మాఆఫీస్‌లో ఉన్నాడనేది మాత్రం ఋజువయింది.

మధ్యాహ్నంనుండి ఎందుకో నాకు మోషన్స్ ప్రారంభమయ్యాయి. ఇంటికి వెళ్ళాలనిపించి మేనేజర్‌గారి దగ్గర కెళ్ళాను. "నాకు హాఫ్‌డే లీవ్‌కావాలి సార్."

"దేనికయ్యా" అడిగాడు.

"మోషన్స్ అవుతున్నాయి సార్"

"మోషన్సా?" గాండ్రించాడు.

ఆ అరుపుకు నేను ఉలిక్కిపడి, బెరుగ్గా "అవునుసార్" అన్నాను. ఆయన ముఖంలో రంగులు మారిపోతున్నాయి. బి.పి. కాదుగదా!

"జస్ట్ వెయిట్" అంటూ లేచి టాయ్‌లెట్‌కు వెళ్ళాడు. నన్నాక్షణం రక్షించిందదేనని ఆ తర్వాత తెలిసింది. నాతోపాటు అదే ప్రాబ్లమ్‌తో మరో ముగ్గురు వచ్చి శెలవడిగారు.

"ఏమిటయ్యా అందరికీ మోషన్స్" అన్నాడు.

"సర్లె నువ్వెళ్ళు" అని నాకు పర్మిషన్ ఇచ్చాడు.

విచిత్రం ఏమిటంటే మా మేనేజర్‌తోపాటు అందరికీ ఆ కంప్లయింటే. అందుకు కారణం మా ఊరినీళ్ళు. మా ఊరినీళ్ళు త్రాగుతుంటే అప్పుడప్పుడు విచిత్రమైన రోగాలొస్తుంటాయి. ఆ రోజు గనుక నా ఒక్కడికే ఆ ప్రాబ్లమ్ ఎదురయితే, నాకు మెమో, ఛార్జిషీటు, నా సర్వీస్‌బుక్‌లో నాలుగు ముక్కలు రాయటం వెంట వెంటనే జరిగిపోయేవి.

గ్లూకోజ్‌డిలో మా మేనేజర్ మందు కలిపాడట!

ఆ సంగతి ఆ తర్వాత నాకు చెప్పేడు-మా అటెండర్.

ఆ రోజుల్లా ఆయన గ్లూకోజ్‌-డి త్రాగలేదు. అందుకే నేను బ్రతికిపోయాను.

దొంగను పట్టుకోలేకపోయినందుకు ఆయన చాలా విచారించాడు. దిగులుపడిపోయాడు. ఆలాకాదని తన పద్ధతిని మార్చుకున్నాడు. తన ఛాంబర్‌నుండి బయటకొచ్చి ఉదయంనుండి సాయంకాలందాకా మాతోపాటే కూర్చొని ఆ ప్యాకెట్‌వంకే చూడటం మొదలెట్టేడు. మేమందరం లంచ్‌కువెళ్ళినా ఆయనలానే కూర్చున్నాడు. సాయంకాలం అయ్యేటప్పటికి మామూలుగానే గ్లూకోజ్ తగ్గింది.

ఆయన మొఖంనిండా చెమటలుపట్టాయి. తొలిసారిగా అనుమానం వేసింది. "ఎవరైనా చేతబడి చేయించారా?"

ఆ అనుమానం రాగానే ఆయన కృంగిపోవటం ప్రారంభించాడు. ఆయనకు వాటిలో చాలా నమ్మకాలున్నాయి.

నా కిదంతా అయోమయంగా వుంది. ఆయనకు గనుక కోపంవస్తే మొత్తంఅందరికీ బాడ్‌రిమార్క్ రాసేయగలడు. ఇంక్రిమెంట్లు ఆపేయగల్డు అందుకని వెంటనే ఓ సమావేశం ఏర్పాటు చేశాను. అందులో మొదట నేనే మాట్లాడేను.

"డియర్ కొలీగ్స్, గత పదిరోజులుగా మన ఆఫీసులో జరుగుతున్న "గ్లూకోజ్" గందరగోళం గురించి మీ కందరికీ తెలుసు. మనలో ఎవరైనా సరదాకుగాని, మరో కారణంతోగాని దాన్ని మాయంచేస్తూంటే కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు రాసే సమయం వచ్చింది. ఈ విషయం మనసులో పెట్టుకొని మనందరి గురించి చెడుగా రాయటం చేస్తాడేమోనని నా అభిప్రాయం." అని కూర్చున్నాను.

వెంటనే మాప్యూన్ లేచి నిలబడ్డాడు. మాలో కొంత ధైర్యం ఉంది ఆయనకే.

"అందరి కళ్ళముందు గ్లూకోజ్ మాయమవటం అనేది

కేవలం ఇల్యూజన్ అదాయన భ్రమ. అంతేగాని ఆయన గ్లూకోజ్ త్రాగే దరిద్రుడెవడూ మనలో లేడు. అందరి కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు ఎందుకు చెడగొడతాడో నా కర్థంకావటంలేదు. మీ కింత భయంగావుంటే, మీరే త్రాగానని ఒప్పుకొని మమ్మల్నందర్నీ రక్షించండి" అన్నాడు.

"అబ్బే....నా ఉద్దేశ్యం అది కాదు" అన్నాను.

"అవునండి. తలనొప్పి వచ్చినవాడికి వైద్యం చెయ్యొచ్చు. అది క్యాన్సరని రోగి డాక్టర్‌ను దబాయిస్తే ఆయనేం చేస్తాడు. ఆయన ఈ నడుమ సస్పెన్స్‌సాహిత్యం చదివి తానో డిటెక్టివ్ అనుకొన్నాడు. మనందరి రిపోర్టులు ఖరాబుచేస్తే కాష్మోరా లేస్తుంది" అన్నాడు.

"ఆమె ఎవరు?" అడిగాను.

"అదాయనకు బాగా తెలుసులే" అన్నాడు.

అలా ఆ సమావేశం అర్థంతరంగా ముగిసింది. మా సమావేశాన్ని ఆయన రహస్యంగా గమనిస్తూనే వున్నాడు.

గ్లూకోజ్ మాయం అవుతూనే ఉంది.

గ్లూకోజ్-డి మాయం కావటం భ్రాంతా? నిజమా? నిజమయితే ఎవరు చేస్తున్నారు? భ్రాంతయితే మా మేనేజర్‌కు ఎందుకు కలుగుతోంది? ఆయనకు చేతబడి జరిగిందా? ఆయన్ను ఎవరైనా హిప్నటైజ్ చేశారా? అన్నీ ప్రశ్నలే! ఇదిలా ఉండగా....అకస్మాత్తుగా మా మేనేజర్ శెలవు పెట్టాడు. నెలరోజులు తిరిగేసరికల్లా....

ఆయనకు ట్రాన్స్‌ఫరయింది. కాదు—భయంతో తనే చేయించుకున్నాడు. మా కొలీగ్సంతా అంత అమూల్యమైన సలహా ఇచ్చి ందుకు నన్ను అభినందించేరు.

'గ్లూకోజ్ దొంగలు' ఎవరో ఇప్పుడు మీకు వేరే చెప్పనక్కరలేదనుకుంటా.

□

సీరియల్



ఏ.వి.మోహన్రావ్

(గత సంచిక తరువాయి)

48

"మనం యిక్కడ్నుంచి బయటపడే మార్గం వుందా?" అడిగాడు కాలా.

"మనం నేలమాళిగలు కట్టిన గదుల్లో వుంటున్నాం.

సాయుధులైన మనుషులు చాలామంది కాపలా వున్నారు. గంజాయి నుంచి హెరాయిన్ తయారుచేసి ఇతర దేశాల కమ్ముకునే ముఠా నాయకుడిలాగున్నాడు అతను. మనం ఎందుకొచ్చింది చెపితే అసలు బ్రతకనివ్వరు. ఆ నిధిని తనే కాజెయ్యాలిని చూస్తాడు" అన్నాడు మేఘనాద్.

"అయితే మనం ఏంచెయ్యాలి?"

"అదే ఆలోచిస్తున్నాను. దాదా! మీ కేమన్నా మార్గం కనుపించిందా?" అడిగాడు మేఘనాథ్.

లేదన్నట్లు తలూపాడు దాదా.

"మనం పి.బి.ఐ లో పని చేస్తున్నామని, అతను కోరి స్తే, ఏజంట్లుగా వుంటామని చెప్పి, నమ్మించి వెళ్ళిపోతే....?" అడిగాడు కృష్ణమూర్తి.

"ఈ ఆలోచన బాగుంది" అన్నాడు కిశోర్.

"ఏదో ఒకటి చెయ్యండి. ఈ జైల్లో ఇంక ఉండలేం" అంది అపర్ణ.

"ప్రయోజనంలేదు. మన ఐడెంటిఫికేషన్ కార్డులు చూపించమంటాడు. మనదగ్గర అటువంటివేమీ లేవు గాబట్టి అతను నమ్మడు."

"అయితే నిజం చెప్పుదామా?"

"వద్దు! ప్రమాదం కొని తెచ్చుకున్నట్టవుతుంది" అన్నాడు దాదా భయంగా.

"మనం ఈ నిధికోసం బయలుదేరిన నక్షత్రం సక్రమంగా లేనట్లుంది. అందుకే యిన్ని కష్టాలు పడుతున్నాం" అంది అపర్ణ.

కాలా ఏమీ మాట్లాడకుండా కూర్చున్నాడు. అందరూ అతన్ని గమనించసాగారు.

"కాలా! నువ్వేమంటావ్?" అడిగాడు దాదా.

"వనల్ని బంధించి వుంచడంవల్ల అతనికి ప్రమాద మన్న విషయం అర్థం కావాలి. అప్పుడుగాని అతను ఏదో ఒకటి చెయ్యడు. దానికి మార్గమేమిటాని ఆలోచిస్తు న్నాను" అన్నాడు కాలా.

"పోనీ అసలు విషయంచెప్పి. నిధిలో ఎంతో కొంత వాటా యిస్తామని చెప్తామా?" అన్నాడు కృష్ణమూర్తి.

"స్మగిలింగ్ వ్యాపారం చేసేవాడు నువ్విచ్చే వాటాలు తీసుకోడు. వాళ్ళకు డబ్బే లోకం. ఏ కష్టం లేకుండా అంత నిధి దొరుకుతుందంటే అతను వదిలిపెట్టే మనిషి కాదు. ఆ ఆలోచన మానుకోండి" అన్నాడు మేఘనాథ్.

కాలా లేచివెళ్ళి తలుపు దగ్గరకు వెళ్ళాడు. వెలుపల కాపలావున్న వ్యక్తిని పిలిచి "మీ నాయకుడితో కొద్దిగా మాట్లాడాలి! రమ్మంటావా?" అడిగాడు.

"ఏం మాట్లాడాలి?" అడిగాడతను.

"నీకు చెప్పేదిలేదు. వెంటనే మాట్లాడకుంటే, ఈ రాజ్యం, ఈ భోగం మొత్తం తలమట్టమవుతాయని చెప్పు. తన్ను తను రక్షించుకోవాలంటే వెంటనే రమ్మను" అన్నాడు కాలా.

ఆ కాపలామనిషి మారుమాట చెప్పకుండా వెళ్ళిపో యేడు రెండు నిమిషాల్లో తిరిగొచ్చి, కాలాను వెలుపలకు రమ్మని ఆ తలుపులు తీశాడు.

"నీ పేరు?"

"కాలా?"

"ఏం చెప్పాలనుకున్నావ్?"

"ఈ ప్రాంతంలో గంజాయి చెట్లు పెంచుతూ, హెరా యిన్ తయారుచేసి, యితర దేశాలకు దొంగతనంగా అమ్ముతున్నారని ప్రభుత్వానికి తెలుసు. నిన్ను ప్రాణాలతో

పట్టి అప్పగిస్తే, మాకు పదిలక్షల రూపాయలు యిస్తామని చెప్పారు. దానికోసం మేమొక ముఠాగా ఏర్పడి వచ్చాం. మా వెనుక భారత సైన్యం వుంది. మేము ఈ రాత్రంతా వాళ్ళకు తిరిగి కనుపించకుంటే, ఈ ప్రాంతాన్ని బాంబులు వేసి సర్వనాశనం చేస్తారు. నీ యింటిని నేలమట్టం చేస్తారు. మా ప్రాణాలు ఎటూ పోతాయి. అందుకు మాకు బాధలేదు. వాటికి తెగించే వచ్చాం. కానీ నువ్వు నిర్మించు కున్న ఈ రాజ్యం కుప్పగూలిపోతుంది." అన్నాడు కాలా.

"నువ్వు చెప్పింది నిజమా?"

"నీకు కాదనే అనిపిస్తుంది. అది రుజువు చేసుకొన్న నాటికి నువ్వు వుండవు. నీ రాజ్యం వుండదు."

"అయితే ఏం చెయ్యమంటావ్?"

"మమ్మల్ని వదలిపెట్టు....వాళ్ళిస్తామన్న డబ్బు నువ్వు యివ్వు. మేము తిరిగి వెళ్ళిపోతాం. మాకు మీ స్థావరం కనుపించలేదనో, నువ్వు లేవనో, ఏదో చెప్తాం. ఈలోగా నువ్వు మకాం మార్చుకో." అన్నాడు కాలా, అతని ముఖ కవళికలు గుర్తిస్తూ.

"నాపైకి రావడంకానీ, వచ్చి నన్ను జయించడంగానీ అంత సులభంగాదు" అన్నా డతను.

"ఏం, నువ్వు చైనాకన్నా, పాకిస్తానుకన్నా, పెద్ద వాడివా?"

"కాదు!"

"కానప్పుడు నోరుమూసుకుని నేను చెప్పినట్లు చెయ్యి. బ్రతికి బయటపడతావ్. అలా కాకుంటే, మేమూ నువ్వూ అందరం మట్టిపాలవుతాం" అన్నాడు కాలా.

"నన్ను ఆలోచించుకోనివ్వు" అంటూ కాపలా మని షితో తీసుకెళ్ళిపొమ్మని చెప్పి సంజ్ఞచేశాడు. కాలాను

వెంటబెట్టుకొని వెళ్ళిపోయాడతను. గదికి చేరాక కాలా అక్కడ జరిగింది క్లుప్తంగా చెప్పాడు.

"ఈ పథకం పారుతుందా?" అడిగాడు కృష్ణమూర్తి.

"అతనంత సులభంగా నమ్మడు. తమ మనుషుల్ని పంపుతాడు. యెక్కడైనా సైన్యం కనిపిస్తే నమ్మవచ్చు. అది అసాధ్యం. ఈ ప్రాంతంలో ఎక్కడా భారతసైన్యం లేదు" అన్నాడు దాదా.

అందరికీ నిరుత్సాహం కలిగింది. కాలా మాత్రం ధైర్యంగా కూర్చున్నాడు.

"ఈ మందు పనిచేస్తే మంచిదే! చెయ్యకుంటే మనం ఎలా బైటపడాలో ఆలోచించండి!" అన్నాడు మేఘనాధ్.

"బైట కాపలా వున్న మనుషుల్ని ఎలా మభ్యపెట్టి, తప్పించుకున్నా, ఈ కోటలాంటి యింటి చుట్టూ వున్న గట్టి కాపలాను తప్పించుకొని ప్రాణాలతో బైటకుపోలేం" అన్నాడు దాదా.

"దాదా! మన దగ్గరున్న అన్ని వస్తువులు వాళ్ళు స్వాధీనం చేసుకున్నారు. మీ దగ్గర ఆ తాళంచెవి వుందా?" అడిగాడు మేఘనాధ్.

దాదా బొడ్డు భాగం తడుముకొని, "అది నా దగ్గర సురక్షితంగా వుంది" అన్నాడు.

అందరూ ఆ మాట విని ఊపిరి పీల్చారు.

ఆ రాత్రంతా ఏ విధమైన సంఘటనలు జరగకుండానే గడచిపోయింది. తెల్లారింది. అంతా కాలకృత్యాలు తీర్చుకొని, కాపలామనుషులు యిచ్చిన రొట్టెలు తిని టీతాగారు.

అంతలో టకటకమంటూ బూట్ల చప్పుడు దూరంగా వినవచ్చింది. కొన్ని నిమిషాల తర్వాత, స్మగ్లింగ్ ముఠా నాయకుడు అతని వెంట కొంతమంది మనుషుల్ని వెంట

బెట్టుకొని వచ్చాడు తలుపులు తెరచుకున్నాయి.

కాలాను చూసి "నువ్వు చెప్పింది నిజం. ఇక్కడికి ఇరవై కిలోమీటర్ల దూరంలో కొంత సైన్యం విడిదిచేసి వుంది. మిమ్మల్ని వదలివేస్తున్నాను. కానీ ఒక షరతు" అన్నాడు.

"ఏమిటది?" అడిగాడు కాలా.

"నా మనుషులు కొందరు మీరు ఆ సైన్యం దగ్గరకు చేరేదాకా వెంట వస్తారు. ఆ తర్వాతనే వాళ్ళు వెళ్ళిపోతారు. మీరు వాళ్ళను నాపైన రాకుండా చూడాలి. మధ్యలో యేదైనా పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే, కాల్చి చంపమని ఆదేశాలిచ్చాను. ఒక వేళ మీరు వాళ్ళకు చెప్పి. నామీదకు దాడిచెయ్యమని పంపినా, ఇక్కడ యేమీ దొరకదు. యెవ్వరూ వుండరు. ఈ విషయం గుర్తుంచుకోండి!" అన్నాడతను. అందరిలోనూ ఆనందం తొంగిచూపింది.

49

దాదా ముఠా మొత్తం, రాకా మనుషులతో కలిసి పద కొండుమంది వున్నారు. వాళ్ళ వెంట ఆ ముఠా నాయకుడి మనుషులు తుపాకులు పట్టుకొని దాదాపు పదిహేనుమంది వెంట నడిచారు.

అంతా నడవడం మొదలెట్టారు. మధ్యాహ్నానికి సగం దూరం నడిచారు. అందరికీ ఆకలి పుట్టుకొచ్చింది. ఒక చిన్న నీటిగుంట దగ్గర మకాంవేసి, వంటచేసుకోవడం మొదలెట్టారు. దాదా వెంట వచ్చిన కాపలా మనుషులు కూడా తుపాకులు ప్రక్కన పెట్టుకొని విశ్రాంతి తీసు కునేందుకు ఒక చెట్టుక్రింద పడుకున్నారు.

"కాలా! మనమేదన్నాచేసి వీళ్ళను హతమార్చి, ఆయుధాలు చేజిక్కించుకొని వెళ్ళిపోవాలి. ఆ సైన్యం

దగ్గరకుచేరితే లేనిపోని ప్రమాదాలు వస్తాయి. అసలు వాళ్ళు ప్రాంతం యెందుకొచ్చారో అర్థం కావడంలేదు" అన్నాడు మేఘనాథ్.

"నాకు అదే మంచిదనిపిస్తూంది" అన్నాడు కాలా.

ఇద్దరూ దాదాని సంప్రదించారు. కిశోర్, అపర్ణ, కృష్ణమూర్తి వంట పూర్తిచేశారు.

పళ్ళెంపైన గరిటతో శబ్దంచేస్తూ, భోజనాలకు రమ్మని సంజ్ఞచేశారు. అందరం వెళ్ళి చేతులు కడుక్కొని వచ్చాం.

"ముందు వాళ్ళకు పెట్టండి తర్వాత మనం తిందాం" అన్నాడు దాదా కాపలా మనుషుల్ని చూపిస్తూ.

కాలా తెందుకొచ్చిన వెడల్పాటి చెట్ల ఆకుల్ని అందరికీ పంచాడు. కాపలా మనుషులు దోసిలిపట్టి, ఆకును అందులో పెట్టుకొని ఆహారం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు.

కిశోర్ మాంసం వున్న గిన్నెను పట్టుకొచ్చాడు. అపర్ణ గరిటతో అన్నం వడ్డించసాగింది. దాదా, కాలా, మేఘనాథ్, కృష్ణమూర్తి, రాకా ఒక్కసారిగా వచ్చి చకచక తుపాకులు తీసేసుకున్నారు. ఊహించని ఆ సంఘటన ఆహారంచేతుల్లో వుంచుకొన్న కాపలా మనుషుల్ని నిమిషంపాటు ప్రమాన్పడ జేసింది. జరిగింది అర్థంచేసుకొని, ఆహారం క్రిందపడేసి పైకిలేచేసరికి, తుపాకులు అవతలివాళ్ళ చేతుల్లోవున్నాయి.

"మీరు గుట్టుగా వెనక్కు వెళ్ళిపోండి! మా వెంట రావద్దు! అలా రావాలని ప్రయత్నిస్తే పిట్టల్ని కాల్చినట్లు కాల్చి పారేస్తాను!" అన్నాడు కాలా గంభీరంగా.

కాపలా మనుషులు నిరుత్తరులైపోయారు.

మేఘనాథ్ తుపాకీతో ఇద్దర్ని గురిచూసి కాల్చాడు. వాళ్ళు విలవిల తన్నుకొని చచ్చారు. దాంతో మిగిలిన వాళ్ళు బెంబేలెత్తి, పరుగెత్తడం మొదలెట్టారు. మేఘనాథ్

తుపాకీ పైకెత్తాడు కాల్చేందుకు. దాదా వద్దని వారించాడు.

"పీడ వదిలింది!" అంది అపర్ణ

"ఇంక ఒక్క క్షణంకూడా మనం ఆలస్యంచెయ్యవద్దు. వడివడిగా వెళ్ళి మన దారిని పట్టుకోవాలి" అన్నాడు దాదా.

గబగబ తిండితిన్నారంతా. ఆయుధాలు తీసుకొని వేగంగా నడవడం మొదలెట్టారు. సాయంత్రం కాబో తుండగా, అంతకుముందు దారి తప్పిన ప్రదేశం చేరు కున్నారు. అక్కడికి రాగానే 'రాకా' పదినిమిషాలు ఏవేవో గుర్తు చేసుకుంటూ, నాలుగు ప్రక్కలా తిరిగాడు. తన దగ్గరున్న మ్యాప్‌ను క్రిందపరచి, గుర్తుల్ని గమనించారు. ఎడమవేపుగా దారి వుండాలి కానీ అది కనిపించడంలేదు.

రాకా చెట్లల్లోకి వెళ్ళాడు. చిన్నచిన్న తుప్పల్ని దాటు కుంటూ కొంతదూరం వెళ్ళాడు. అక్కడ అతనికి లోయ లోకి వెళ్ళే కాలిబాట కనుపించింది. సంతోషంతో ఈల వేసుకుంటూ దాదా దగ్గరకు వచ్చాడు. తను చూపింది చెప్పాడు. అంతకుముందు వచ్చినప్పటికీ, ఇప్పటికీ, జరిగిన కాలంలో పెరిగిన పొదలు, ఆ మార్గాన్ని కొంతదూరం కప్పి వెయ్యడంవల్ల జరిగిన పొరపాటు అందరికీ అర్థమైంది.

అందాక రాకా పైనున్న అనుమానాలన్నీ సమసి పోయాయి. అంతా ఆనందంగా ఆ తోవ వెంట నడవడం మొదలెట్టారు.

కాలాను, అతని సమయస్ఫూర్తిని అందరూ మెచ్చు కోవడం మొదలెట్టారు. మేఘనాధ్ గర్వంగా మెరుస్తున్న కళ్ళతో కాలాకేసి చూశాడు. కాలాకూడా నవ్వాడు. అలా నడుస్తూనే వున్నారు. ఆకాశంలోంచి చందమామ తొంగి చూశాడు. కాంచన జంగ పర్వతం, చల్లటి తెల్లటి, నున్నని వెలుగులో, బంగారు కొండలా మెరిసిపోతూ,

మనోహరంగా కనుపించింది.

"ఇంక ప్రయాణం ఆపుదాం. ఎక్కడైనా విశ్రాంతి తీసుకుందాం. తెల్లారాక వెళ్ళొచ్చు" అన్నాడు దాదా.

అందరూ తలలూపారు.

ఇంకొంత ముందుకు వెళ్ళి చదునైన ప్రదేశం చూసి, మకాం వేసుకున్నారు. తుపాకులు తలల క్రిందపెట్టుకొని, చందమామను చూస్తూ పడుకున్నారు. నడచి నడచి అలసి పోయి వుండటంవల్ల, అంతా గాఢనిద్రలోకి జారి పోయారు. ప్రకృతి ప్రశాంతంగా వుంది.

ఆ ప్రశాంతతను భగ్నంచేస్తూ, గుండెలు పిండిచేస్తూ, కొండలు ఢీకొన్నట్లు, ఆటంబాంబు ప్రేలినట్లు భయంకర మైన శబ్దం వినిపించింది. ఎక్కడ పడుకున్న వాళ్ళక్క డ్నించే ఎక్కడికో పాతాళలోకంలోకి దిగబడిపోతున్నట్లుగా వుంది. అరుపులు కేకలతో అంతా గందరగోళంగా వుంది.

50

కాలాకు స్పృహ వచ్చి కళ్ళు తెరచాడు. కాళ్ళపైన, చేతులపైన రెండు పెద్ద బండలు పడివున్నాయి. ఎండలో మెరిసిపోతున్న ఆకాశం తప్ప మరేమీ కనిపించలేదు.

శరీరంలో వున్న బలాన్నంతా కూడగట్టుకొని, కాళ్ళ పైన బండల్ని మెల్లగా ప్రక్కకు దొర్లించగలిగాడు. తర్వాత చేతులపైనున్న వాట్నికూడా తోసివేశాడు. లేచి కూచునేందుకు ప్రయత్నించాడు కానీ, నడుము భాగంలో నొప్పి పుట్టుకొచ్చింది. కాళ్ళూ, చేతులూ వడివడిగా కదిపి, శరీరంలోకి కొంత చలనం తెచ్చుకొని, ఊపిరి బిగబట్టి, ఒక్క వుదుటున లేచి కూర్చున్నాడు.

కొంచెం దూరంలో యెవరో బోర్లాపడివుండటం

కనుపించింది. మెల్లగా లేచి వెళ్ళి చూచాడు. వీపు భాగం పైన పెద్ద మట్టి పెళ్ళ పడి వుంది. దాన్ని తప్పించాడు. అక్కడున్నది జ్వాలా దాదా. అతన్ని సాయంపట్టి లేవ దీశాడు. లేచి కళ్ళు నులిమకొని చూచి, "నువ్వా! కాలా?" అడిగారు.

"అవును."

"మనవాళ్ళంతా ఏరీ?"

"ఏమో! మీరు కనుపించారు. భూకంపం వచ్చి అందరం తలోకవైపు విసిరేయబడ్డాం. పదండి వెతుకుదాం!" అన్నాడు కాలా.

ఇద్దరూ కలిపి కాళ్ళీడ్చుకుంటూ చుట్టుప్రక్కల ప్రదేశ మంతా గాలించారు. అందరూ దాదాపు అపస్మారక స్థితిలోనే కనిపించారు. కానీ అపర్ణ, కిశోర్ మాత్రం, కనుపించలేదు. మేఘనాధ్ వెతకడానికి వెళ్ళి తిరిగివచ్చి, "ఇద్దరూ ఒక పెద్ద గొయ్యిలో పడివున్నారు. ప్రాణాలు పోయినాయి" అన్నాడు విచారంగా.

అందరూ నిర్వెరపోయారు. తమ జట్టులో అందంగా, అల్లరిగా, వుంటూ, అన్నపానాదులు సమకూర్చడంలో యెంతో సహాయపడ్డ ఆ ఇద్దరూ చనిపోవడం, వాళ్ళ గుండెల్ని కలచివేసింది. అందరూ వెళ్ళి, ఆ గొయ్యి ప్రాంతం చేరుకుని, అందులోకి చూశారు. ఇద్దరూ ఒకరి కౌగిలిలో మరొకరు నిద్రపోతున్నట్టుగా పడివున్నారు.

దాదా కళ్ళు మూసుకుని భగవంతుణ్ణి ఆ జంట ఆత్మలకు శాంతి చేకూర్చమని ప్రార్థించాడు.

"వెలుపలకు తీసి దహన సంస్కారాలు చేసివెళ్దామా?" అన్నాడు మేఘనాధ్.

"ఎటూ వాళ్ళు గొయ్యిలోనే వున్నారు. ఈ చుట్టు

ప్రక్కన వున్న మట్టి తెచ్చి దీన్ని పూడ్చివేద్దాం. ఆ శవాల్ని, నక్కలు తినకుండా వుంటాయి" అన్నాడు కాలా.

అందరూ అందుకు తలూపారు. ఒక గంటసేపు కష్టపడ్డాక గొయ్యి పూడిపోయింది.

తినడానికి వాళ్ళదగ్గరేమీలేదు. దగ్గర్లో కనుపించిన చిన్న నీటికుండిలో అందరూ కడుపునిండా నీళ్లు త్రాగారు. ఆ తర్వాత కాంచన శిఖరంవైపు ప్రయాణం మొదలెట్టారు.

కాలా, రాకా, దాదా, మేఘనాథ్, కృష్ణమూర్తి మరో ఇద్దరు అడవిమనుషులు మాత్రం మిగిలారు. అందరి హృదయాలు బరువుగా వున్నాయి. మెల్లిగా నడవసాగారు.

ఒక మైలు వెళ్ళాక. రకరకాల పండ్ల చెట్లు కనుపించాయి. రాకా వాటికేసి చూసి, "మనం తిరిగి వచ్చేందుకు రెండు మూడు రోజులు పడుతుందేమో! కొన్ని పళ్ళు కోసుకుని వెళ్తే మనకు తిండికి ఇబ్బందుండదు" అన్నాడు.

"అవేం పళ్ళో! అడవుల్లో అన్ని చెట్లను నమ్మడానికి లేదు. కొన్ని తినగానే, విషం ఎక్కి చనిపోయే ప్రమాదంకూడా వుంది" అన్నాడు మేఘనాథ్.

"నాకు తెలుసు! ఇవి మామూలుగా అడవి మనుషులు తినేవే!"

"అయితే కోసుకుందాం?" అన్నాడు దాదా.

మోయగలిగినన్ని పండ్లు కోసుకున్నారు. కడుపునిండా తిన్నారు. అందరి దగ్గరా బరువుంది.

ఆ రోజు రాత్రికి అందరూ కాంచన శిఖరం అడుగు భాగానికి చేరుకున్నారు.

51

పర్వతప్రాంతమంతా దట్టమైన మంచుతో నిండిపోయింది. పైగా గడ్డకట్టివుంది. గాలి బాగా చల్లబడి

పోయింది. వాళ్ళ శరీరాల్లోని రక్తమంతా ఆ చలికి గడ్డ కట్టుకుపోయేట్లుగా తోచింది.

ఎండుకొమ్మలు, ఆకులు కొన్ని తెచ్చి మంటచేశారు. అందరూ పండ్లు తింటూ మంటచుట్టూ కూర్చున్నారు. చలి ఎక్కువగా ఉండటంతో, దాహం లేకుండాపోయింది.

నిద్రపోదామని ప్రయత్నించారు. కానీ. చలి తీవ్రత, శరీరంలోని ప్రతి భాగాన్ని సూదుల్తో గ్రుచ్చినట్లు బాధించ డంతో ఎవ్వరికీ కళ్ళుమూత పడలేదు.

అతి కష్టంగా, మెల్లగా తెల్లారింది. సూర్యుడు కను పించాడు. ఆ రశ్మికి గాలి కొంత వేడెక్కడంతో చలి తగ్గింది. "కాంచన పర్వతంలోనికి బయలుదేరుదామా?" అడిగాడు దాదా అందర్నీ ఉద్దేశించి.

"ఆఁ!" అంటూ తలూపారు అందరూ.

కాలా సంచీలోంచి లావుపాటి తాడు వెలుపలకు తీశాడు.

కాంచన శిఖరం అడుగు భాగంనుంచి పైకి వెళ్ళేందుకు సరయిన దారేమీలేదు. అందరికన్నా ముందు రాకా వున్నాడు. సన్నటి అంచు భాగాన్ని ఆధారంగా చేసుకుని, పట్టు తప్పిపోకుండా, జారి క్రిందపడకుండా, సర్కసు ఫీటు చేస్తూ, అడుగుతీసి అడుగు వెయ్యసాగారు. అరగంట నడచినా ఆరు గజాలు పైకి ఎక్కడం కష్టంగా తోచింది.

దాదా తలెత్తి చూశాడు. కాస్త సమతలంగావున్న ప్రదేశం చేరుకునేందుకు దాదాపు మూడొందల అడుగులు పైకెక్కాలి. ఆ తర్వాత అక్కడి బాధలు అర్థమవుతాయి.

"మనం ఇంత తన్నుకలాడుతున్నాం. అప్పట్లో ఆ నిధిని ఎలాతీసుకొని వెళ్ళివుంటారు" అడిగాడు మేఘనాథ్.

"ఇలాగే ఎక్కి వెళ్ళివుంటారు. అయితే అది రాజుల

శ్రీ వేంకటేశ్వరరావారి నవలా కుసుమాలు

ఆగస్టు విడుదల!

1) మాయదారి లోకం (అపన సీరియల్)	శ్యాంబాబు	
2) పొగమంచు (అపన సీరియల్)	ముద్దా సురేష్	

విడుదలైన నవలలు

1) లిటిల్ మాష్టర్	శ్యాంబాబు	16-00
2) అంగారక (అపన సీరియల్)	శ్యాంబాబు	18-00
3) లవ్‌మ్యాజిక్	శ్యాంబాబు	16-00
4) టెర్రర్! టెర్రర్!	శ్యాంబాబు	18-00
5) అంతరిక్షయాత్ర (అపవ సీరియల్)	రమణశ్రీ	18-00
6) ఇది ఎలా జరిగింది?	N.S. నాగిరెడ్డి	16-00
7) రుద్రనేత్రం	N.S. నాగిరెడ్డి	15-00
8) వలలో చిక్కిన వనిత	కొమ్మూరి సాంబశివరావు	16-00
9) ఎవరికోసం ఈ త్యాగం	కొమ్మూరి సాంబశివరావు	15-00
10) ప్రేమవాహిని	N. భారతీదేవి	15-00
11) మరో ప్రేమబంధం	N. భారతీదేవి	14-00
12) అర్పణ	N. భారతీదేవి	14-00

వివరములకు:—

శ్రీ వేంకటేశ్వర పబ్లికేషన్స్

మాజేటివారి వీధి, విజయవాడ-3.

కాలం గాబట్టి ఎంతమంది వచ్చినా, లెఖ్ఖ పెట్టేవాళ్ళు కాదు. పైగా అప్పటి మనుషులు బాగా బలిష్ఠులు. కాయ కష్టం చేసేందుకు అలవాటు పడ్డవాళ్ళయి వుంటారు. మనం చేసిన శ్రమకు, వాళ్ళయితే, ఇంకొంత ఎత్తు చేర గలిగి వుండేవాళ్లు" అన్నాడు దాదా.

అలాగే అడుగులుతీసి అడుగులు పెడుతూ సగం దూరం చేరారు అంతా. అప్పటికి చీకటి పడింది.

"ఇక్కడో గుహ వుంది. వెళ్ళి చూద్దాం రండి!" అన్నాడు కాలా. అంతా కాలావెంట లోనికి నడిచారు.

లోపలంతా చీకటిగా వుంది కాని చాలా విశాలంగా వుంది. అగ్గిపెట్టెతీసి పుల్ల వెలిగించి చూశాడు దాదా. కాలా కొవ్వొత్తితీసి, దాంతో వెలిగించాడు. గుహ లోపలి భాగమంతా చూశారు. అందులోంచి ఏదో మెట్లు కనుపించాయి. నేల భాగమంతా చెత్త చెదారంతో నిండివుంది.

కాళ్ళతో చెత్తనంతా ఒక మూలకు నెట్టాడు రాకా. క్రొవ్వొత్తి వెలుగులో వాళ్ళదగ్గరున్న పండ్లు తిని, ఆకలి తీర్చుకున్నారు.

సంచీలోంచి పటంతీసి పరచాడు దాదా. కాలా కొవ్వొత్తిని దగ్గరగా జరిపాడు. అందరూ ఇంకాస్త ముందుకు జరిగి దానిచుట్టూ చేరారు.

"మనంవున్న ప్రదేశం, అసలు మనం వెళ్ళవలసిన దారిలో వుందో లేదో చూడు దాదా?" అడిగాడు కాలా.

"వుండేవుంటుంది ఈ గుహ, ఆ మెట్లూ, చూస్తూంటే, మనం నిధికి చాలా దగ్గరగా వచ్చినట్లు తోస్తుంది" అన్నాడు మేఘనాధ్.

మిగిలినవాళ్ళు దాదావంక ఆతృతగా చూడసాగారు.

"మేఘనాధ్ చెప్పిందే నిజం! మనం అనుకోకుండా

అపరాధ పరిశోధన పోటీ-206

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్ల కాగితంపై వ్రాసి, దానితో రూ. 1-00 విలువగల పోస్టలు స్టాంపులు జతపరచి పంపండి. ఆల్ కరక్టుగా పంపిన వారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ రు. 1-00 పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికి అతికించకూడదు. ప్రతి కూపను వెనుక మీ పూర్తి చిరునామా, హోం. డె. సభ్యులైతే వారి నెంబరు కూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ జవాబులు 5-9-'85 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు నవంబరు '85 నెల సంచికలో ప్రచురిస్తాము.

1. ఇప్పటిది వివాదంలో చిక్కుకొంది—?
(తెలుగు గంగ, తెలుగు విజ్ఞానపీఠం)
2. ఈ గ్రామంలో ఇటీవల హరిజనులపై అత్యాచారం జరిగింది—? (కారంచేడు, రాస్వాల్)
3. జంతువులను వేటాడేవారు—?
(వేటగాడు, మృగరాజు)
4. ఇన్నేళ్ళ స్వాతంత్ర్యం తరువాతకూడా దేశంలో ఇది తగ్గలేదు—? (దారిద్ర్యం, నిరుద్యోగం)
5. నగరాలలో ఇవి పెరిగిపోతున్నాయి—?
(మురికివాడలు, ఆకాశహర్మ్యాలు)

సరయిన చోటుకేవచ్చాం. ఆ మెట్లపైనుండివెళ్తే ఆలయం వస్తుంది. అక్కడే దేవివిగ్రహంవుండాలి" అన్నాడు దాదా.

అంతదాకా పడ్డ కష్టాలన్నీ మరచిపోయారు వాళ్ళు. అందరిలోనూ ఉత్సాహం, ఆనందం, ఉరకలు వేసింది.

"అమ్మో!" అన్న కేక భయంకరంగా వినిపించింది.

ఎక్కడి వాళ్ళక్కడే ఎగిరిపడి ప్రక్కకు తప్పుకున్నారు. క్రొవ్వొత్తి ఆరిపోయింది.

ఇద్దరు మనుషులు భయంకరంగా పెనగులాడుతున్న శబ్దమైంది. చీకట్లో ఎవరు ఎవరో కనుపించలేదు.

మేఘనాథ్ అగ్గిపుల్ల వెలిగించి చూశాడు. రాకా తల కనుపించింది. అతని శరీరమంతా పాము ఆకారంలో చుట్ట చుట్టుకుపోయింది. సన్నగావున్నా, తెల్లగా చాలా పొడవుగా నున్నట్లనిపించింది.

రాకా పోరాడుతున్నాడు దాని పట్టునుంచి విడిపించుకోవడానికి. కానీ అతనివల్ల కాలేదు. దాదా తుపాకీతీసి గురిపెట్టి పాము పడగ ఎగిరిపోయేట్లుగా వరుసగా మూడుసార్లు కాల్చాడు. పోరాటం ఆగిపోయింది.

క్రొవ్వొత్తి వెలిగించారు. అందరూ మధ్యకువెళ్ళి చూశారు. రాకా నోటిగుండా తెల్లటి నురుగు రాసాగింది. పాము తల ఎగిరి దూరంగాపడి గిలగిల కొట్టుకోసాగింది.

దాదా వంగి కూర్చుని "రాకా! ఎలావుంది? ఏమైంది?" అన్నాడు ఆతృతతో.

ఆ ప్రశ్నకు జవాబుగా, రాకా తల వాల్చేశాడు.

అందరి కళ్ళలోనూ అప్రయత్నంగా విచారం కన్నీటిగా రూపం దిద్దుకొని, కనుపాపల్ని కడిగివేసింది.

"రాకా నిజంగా దురదృష్టవంతుడు. ఇంతదూరం వచ్చాక, నిధి దొరకబోయే సమయంలో, ఇలా అర్థాంత

అపరాధ పరిశోధన పోటీ-204

[ఫలితాలు]

జూలై '85 నెల "అపరాధ పరిశోధన పోటీ - 204" సరియైన సమాధానాలు:

1. ట్రాన్సిస్టర్ బాంబులు.
2. అంతర్జాతీయ చలనచిత్రోత్సవం.
3. సింహళీయులు.
4. కేంద్ర ప్రభుత్వం.
5. రక్తం.

పై జవాబుల ప్రకారం ఐదుగురు పాఠకులు మాత్రమే ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి అక్టోబరు '85 నెలనుండి ఒక ఏడాది పాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక లేదా సప్లిమెంట్ (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు సప్లిమెంట్) బహుమతిగా పంపబడుతుంది.

(1) శ్రీమతి ఇల్లూరు శైలజ,
D/G ఈజర్ల సుబ్రహ్మణ్యం,
(ఆంధ్రప్రభ ఏజెంట్)
పామిడి—515 775,
అనంతపురం జిల్లా.

(2) శ్రీ బి.ఎన్. చారి,
జూనియర్ ఇంజనీర్,
సుబ్రహ్మణ్యం రోడ్,
పెరంబూర్,
మద్రాసు—600011.

రంగా ప్రాణాలు పోవడం విధిలిఖితం!" అన్నాడు దాదా.

ఆరాత్రంతా జాగరణ చేశారు అందరూ. మరే దుస్సంఘటనా జరుగలేదు. రాత్రి మెల్లగా, గడచి వెలుగు వచ్చింది.

అందరూ ఒక మూలగా కనుపిస్తున్న మెట్లెక్కి పైకి పోవడానికి తయారయ్యారు.

52

మెట్లు సన్నగా వున్నాయి. పైభాగం ఎత్తు తక్కువగా ఉంది. మనిషి నిటారుగా నిలబడి నడచివెళ్ళడం అసాధ్యం. సగానికిపైగా వంగి నడిస్తేనే ముందుకు పోగలరు. గాలి చాలా కొద్దిగా వుండి అందరి ఉచ్ఛ్వాసనిశ్వాసలు వేగం పుంజుకున్నాయి.

ఆ గుహలోంచి ఆ మెట్లు ఎవరు ఏర్పరిచారో కాని, వాట్ని తయారుచేసేందుకు ఎంతో శ్రమపడి వుండాలనిపించింది మేఘనాధ్‌కు. కాలా మెట్లు లెక్కపెట్టుకుంటూ ఎక్కసాగాడు.

రెండు గంటలు శ్రమపడ్డాక సుమారు రెండువందల మెట్లు ఎక్కారు. అక్కడ వెలుతురు బొత్తిగాలేదు. చీకటి గొయ్యారంలాగుంది ప్రదేశం.

మరో రెండు గంటలు నడచారు. మొత్తం ఐదువందల మెట్లు ఎక్కారు. ఆ మెట్లచివర విశాలమైన గుహ కనుపించింది. దాన్నిండా సాలెగూళ్ళు పట్టివున్నాయి. వాటన్నింటిని, తుపాకీ తిరగత్రిప్పి, తెగగొట్టాడు మేఘనాధ్.

మెట్ల కెదురుగావున్న గోడలో అమ్మవారి విగ్రహం కనుపించింది. "అదే విగ్రహం!" ఆనందంతో పెద్దగా అరిచాడు దాదా.

"మనం సరయిన ప్రదేశం చేరుకొన్నాం!" అన్నాడు కాలా.

శ్రీమహాలక్ష్మి వారి వెరైటీ నవలలు

విడుదలైనవి!

1. ధర్మయుద్ధం (ఆంధ్రభూమి సీరియల్) — మల్లాది వెంకట కృష్ణమూర్తి 25.00
2. నాతిచరామి (ద్వితీయ ముద్రణ) — ,, 16.00
3. ఈ తరం స్త్రీ (స్వాతి వీక్లీ సీరియల్) — రమణిమణి 25-00
4. ఆత్రేయ నాటకాలు — పూర్వాపరాలు 15-00

మార్చిలో విడుదలైనవి!

1. రెండు రెళ్ళు ఆరు — మల్లాది వెంకటకృష్ణమూర్తి 20-00 (ఆంధ్రజ్యోతి సీరియల్)
2. గుడ్‌బై భూదేవీ గుడ్‌బై — N.R. నంది 20.00 (ఆంధ్రజ్యోతి సీరియల్)
3. మల్లెలు - మందారాలు — వసుంధర 17-00 (అపన సీరియల్ - రక్తపుజేర్లు)
4. అనురాగ తరంగాలు — జి. భవానీ కృష్ణమూర్తి 12.00
5. శిక్ష — మాదిరెడ్డి సులోచన 22.00
6. మల్లిక్ కార్టూన్లు — మల్లిక్ 15.00

అడ్వాన్సుతోపాటు నేడే మీ ఆర్డరు పంపండి.

ఫోన్ నెం: 63322

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్

గవర్నరు పేట :: విజయవాడ - 2.

"ఎక్కువ ఆలస్యం చెయ్యవద్దు. మన దగ్గర ఆహార పదార్థాలు ఎక్కువలేవు. త్వరగా నిధి తీసుకుని వెళ్ళిపోవాలి." అన్నాడు మేఘనాథ్.

దాదా మొలలోనుంచి తాళంతీశాడు. దేవికి నమస్కారం పెట్టాడు. అందరూ అతన్ని అనుసరించారు.

మెల్లగా విగ్రహం దగ్గరకువెళ్ళి, తాళం పెట్టవలసిన ప్రదేశంకోసం వెతకసాగాడు. ఎంత వెతికినా, ఎక్కడా తాళంపట్టే రంధ్రం కనుపించలేదు.

విగ్రహం ప్రక్కనున్న గోడ భాగమంతా పరిశీలించ సాగాడు. అతనితోపాటు మిగిలినవాళ్ళు కూడా గుహ మొత్తం చూడసాగారు. ఎవ్వరికీ అవసరమైన ఆ ప్రదేశం అగమ్యగోచరమైపోయింది.

దాదా తన దగ్గరున్న పటం తీసి చూశాడు. దానికేసి తదేకంగా పరిశీలించాడు. అందులో ఏవిధమైన ఆచూకీ అర్థంగాలేదు. కాలా కూడా పరిశీలించి చూశాడు. అతనికి అంతుబట్టలేదు.

నేల భాగంలోనే ఎక్కడో వుండివుండవచ్చునన్న ఆశతో అందరూ, చకచక వెతికడం మొదలెట్టారు. కొంత భాగం చేతులతో మట్టిని నెట్టికూడా చూశారు.

దేవీ విగ్రహం ఎదురుగా, మూడు అడుగుల దూరంలో ఒక అడుగుదాకా మట్టితోడిచూశారు. అక్కడ ఏదో ఖంగు మని శబ్దమైంది. అందరూ తక్కున అక్కడకు చేరారు.

ఏవిధమైన పరికరాలు వాళ్ళదగ్గర లేకపోవడంతో చేతులోనే ఆ ప్రాంతమంతా త్రవ్వి శుభ్రం చేశారు. అర గంట శ్రమచేసిన తర్వాత నిధివున్న పెట్టె కనుపించింది.

దాదా తాళం అందులో పెట్టాడు సరిగ్గా ఇమిడింది త్రిప్పటానికి ప్రయత్నించాడు తిరగలేదు. ఎన్నోవందల

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

ఈ నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలను పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు (1. అట్టమీది బొమ్మ, 2. అట్ట చివరి బొమ్మ) సంబంధం వుండేట్లుగా చక్కని వ్యాఖ్యలను ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చును. మీ వ్యాఖ్యలు పోస్టు కార్డుపైన మాత్రమే వ్రాయాలి. సప్లిమెంట్‌కు వ్యాఖ్యలను పంపేవారు విడిగా వేరొక కార్డుపై వ్రాసి పంపాలి. 'హోమ్ డెలివరీ' సభ్యులు అయితే తమ నెంబరును విధిగా వ్రాయాలి.

అత్యుత్తమమైన వ్యాఖ్యలు పంపిన ఇద్దరు పాఠకులకు ఏడాదిపాటు పత్రికను (లేదా 6 నెలల పాటు పత్రిక మరియు సప్లిమెంట్‌ను) బహుమతిగా పంపుతాము. మీ వ్యాఖ్యలు 5-9-'85 తేదీ లోపల మాకు చేరాలి. ఫలితాలు నవంబరు '85 నెల సంచికలో ప్రకటిస్తాము.

జులై '85 పోటీ ఫలితాలు:

(1) జులై '85 నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య:

పరదా వెనుక పడతి ఒళ్ళు!
పరికిస్తున్నవి పదహారు కళ్ళు!!

పంపినవారు: శ్రీ చావలి చంద్రశేఖరశాస్త్రి, కెమిస్ట్, అనలిటికల్ లాబొరేటరీ, బెల్లంపల్లి—504 251.

(2) "సప్లిమెంట్"కు బహుమతి పొందిన వ్యాఖ్య:

గుడిసెకు పెట్టారు నిప్పు!
గుట్టు ఏమిటో విప్పు!!

పంపినవారు: శ్రీ వి. కృష్ణమూర్తి, 1-1-267/3, చిక్కడపల్లి హైద్రాబాదు—500 020.

సంవత్సరాలనాడు వేసిన తాళం కావడంతో తుప్పుపట్టి వుండవచ్చునని, అటూ ఇటూ త్రిప్పసాగాడు.

అంతలో గుహ దద్దరిల్లిపోయేట్లుగా శబ్దం వచ్చింది.

అందరూ ఆదిరిపడి వెనుదిరిగి చూశారు వాళ్ళ కళ్ళకు ఒక ఆజానుబాహువైన విగ్రహం కనుపించింది.

దాని కళ్ళు పెద్ద పెద్దగా వున్నాయి. శరీరం తెల్లగా వుంది. అంత పెద్ద ఆకారం, ఆ మెట్లపైనుంచి ఎలా పైకి రాగలిగిందో అర్థంగాలేదు వాళ్ళకు.

ఆ ఆకారం దాదాను చేత్తో ఎత్తినేలకేసి బాదింది.

ఒక్కదెబ్బకే దాదా రక్తం కక్కుకుని చనిపోయాడు. వెంటనే ఆ ఆకారం కృష్ణమూర్తిపై పడింది. అతన్ని చావగొట్టి అడవి మనుషు లిద్దరినీ చేజిక్కించుకుంది.

కాలా, మేఘనాధ్ తేరుకుని వెంటనే తుపాకులు ఎక్కుపెట్టారు. మరుక్షణం గుండ్లవర్షం కురిపించింది. ఆ వింత జంతువు శరీరమంతా తూట్లుపడ్డాయి. అది భీకరంగా అరుస్తూ చేజిక్కిన ఇద్దరినీ నేలకేసికొట్టి,అదీ నేలకూలింది.

కాలా, మేఘనాధ్‌లకు దుఃఖం ఆగలేదు. హృదయ భారంతోనే నిధిని దాచిన పెట్టికున్న తాళం కప్పును తొలగించారు. మూతను తెరచారు.

కళ్ళు జిగేలుమన్నాయి. బంగారు విగ్రహాలు, వజ్రాలు, కెంపులు, రకరకాల దండలు, బంగారు నాణేలు వున్నాయి.

"మనవాళ్ళంతా బ్రతికివుంటే, అందరూ తలాకాస్త మోసేవారు. అందరికీ భాగాలు వచ్చేవి కానీ మనం ఇద్దరమే మిగిలాం. ఏం చేద్దాం?" అడిగాడు కాలా.

"చెప్తాను. ముందు దీన్ని తీసుకెళ్ళాలంటే, మెట్లకు అడ్డంగా పడ్డ ఆ వింతజంతువు శవాన్ని లోనికి లాగాలి" అన్నాడు మేఘనాధ్. ఇద్దరూ అతి కష్టంమీద ఆ శవాన్ని

''హెూమ్ డెలివరీ''

1. 'హోమ్ డెలివరీ' లో పాఠకులు ఎవరైనను చేరవచ్చును. దీనికి మీరు చేయవలసిందల్లా సభ్యత్వ రుసుము రు. 10/-లు పంపటమే. సొమ్ము చేరగానే మీకు సభ్యత్వము ఇవ్వబడుతుంది.

2. సభ్యులకు 'అపరాధ పరిశోధన' పత్రికలు వాటి అసలు ధరకే లభిస్తాయి. అంతేకాదు వారికి పత్రికలన్నీ 'రిజిష్టరు పోస్టు' లో అందజేస్తాము. ప్రతి 6 నెలలకు ఒకసారి అంటే-జనవరి మరియు జూలై నెలల పత్రికలు మాత్రం వి.పి ద్వారా పంపబడతాయి. వి.పి. వచ్చినప్పుడు మీరు పోస్టుమాన్‌కు అర్థ సంవత్సర చందా చెల్లించవలసి వుంటుంది. పోస్టు ఖర్చులన్నీ (ఏడాదికి రు. 44/-లు) మేమే భరిస్తాము. పత్రికల ఖరీదుకు మించి మీరు పైసా చెల్లించనవసరం లేదు.

3. 'అపరాధ పరిశోధన' మాసపత్రిక మరియు సప్లిమెంట్‌కు కలిపి అర్థ సంవత్సర చందా రు. 78/-లు మాత్రమే (సభ్యులు కానివారికి అర్థ సంవత్సర చందా స్వీకరించబడదు.) మధ్యలో సభ్యులుగా చేరినవారికి మాత్రం తర్వాత నెలలకు లెక్కవేసి మొదటి వి.పి. పంపబడుతుంది.

4. ఏ కారణం చేతనైనా మీకు పంపిన వి.పి. తిరిగొస్తే, ఆ వి.పి. పైకము మీరు వెంటనే M. O. చేయాలి. లేనిచో, మీ సభ్యత్వము అంతటితో రద్దవుతుంది. మీ చిరునామా మారినప్పుడు వెంటనే మాకు తెలియ జేయాలి. ఆ సమయంలో మీ సభ్యత్వము నెంబరు మారే అవకాశం వుంది. కావున మీకు ప్రతి నెలా వచ్చే ప్యాకెట్ పై-మీ పేరుకు ముందు వుండే నెంబరును మాత్రమే ఉత్తర ప్రత్యుత్తరాలలో వ్రాయగోర్తాము.

5. సభ్యులకు ప్రతి నెలా వి.పి. ద్వారా పత్రికలు తెప్పించుకునే సౌకర్యంకూడా వుంది. అయితే వి.పి. ఖర్చులుకూడా వారే భరించవలసి వుంటుంది. ఈ పద్ధతిలో పత్రికలను ఏ నెల కానెల రు. 16-60 లు చెల్లించి పొందవచ్చును. యీ సౌకర్యం కావలసిన వారు మాకు ప్రత్యేకంగా తెలియజేయాలి.

'హెూమ్ డెలివరీ'—పత్రికలకు గ్యారంటీ'

లోనికి లాగారు. ఆ తర్వాత పెట్టెను ఒకవైపు పట్టుకుని లాక్కుంటూ మెట్లమీద దొర్లించుకుని వెళ్ళారు.

ఆరురోజులకు వాళ్ళు ఆ పెట్టెతో ఢిల్లీ చేరారు. భారత ఆర్థికమంత్రితో వాళ్ళకు ఇంటర్వ్యూ దొరికింది. ఆ నిధిని ఆయనముందు తెరిచిపెట్టి, జరిగిందంతా చెప్పారు. ఆయన అంతా విని విస్తుపోయారు.

ఇలాంటి నిధులు మన దేశంలో నిజానికి ఎన్నో భూ స్థాపితమై ఉన్నాయి. అవన్నీ దొరికితే, దొరికినవి నీతితో, నిజాయితీలతో, ప్రభుత్వానికి అప్పగిస్తే, మనం ఇతర దేశాలదగ్గర చేతులుచాచి, అప్పులు తెచ్చుకొనవలసిన అవ సరం ఉండదు. చట్టప్రకారం ఇందులో పదోవంతు మీకు చెందుతుంది. మీరుపడ్డ కష్టానికి, మీ మిత్రులుచేసిన త్యాగానికి ప్రతిఫలంగా, ఇందులో షరవైశాత్రం మీరు తీసుకోవచ్చు!" అన్నాడు ఆర్థికమంత్రి.

ఆ తర్వాత కాలా తన మగరూపం విసర్జించి మంగ ళగా మేఘనాథ్‌ను వివాహం చేసుకుంది. ఢిల్లీలోనే చిన్న యింట్లో, ఇద్దరూ కాపురం పెట్టారు. పదోవంతు డబ్బుతో ఒక స్కూలు, ఆసుపత్రి పెట్టారు. దాదా, కిశోర్, అపర్ణ, కృష్ణమూర్తి, రాకాల పేర్లపై. వాటిని నడపడమే తమ ధ్యేయంగా భావించారు.

మేఘనాథ్ ఇంటికి వెళ్ళే ముందుగదిలో గోడకు తగి లించిఉన్న కాంచనశిఖరం ఫొటో, దానిక్రింద నిలబడి వున్న దాదా అతని మిత్రులు మనకు ఇప్పుడూ కనుపిస్తారు.

—: సమాప్తం :—

Edited and Published by S. DAMODAR RED[...]
3-4-554 Narayanaguda, Hyderabad-500[...]
and Printed at Kranti Press, Madras-6[...]

Blank Page


Regd.no: H/HD-48